బలగం TV
BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ ఆదివారం-4, అక్టోబర్ - 2026 | balagamtv100@gmail.com | పేజీలు-8

హుజూర్‌నగర్ నుంచే పోటీ చేస్తా

- తుంగతుర్తి నియోజకవర్గానికి మారను
- మారుతున్నాననే వదంతులు నమ్మొద్దు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ

మిగతా 3లో..

ఆస్పత్రుల నిర్మాణాల్లో వేగం పెంచండి

- ఆస్పత్రులలో సిబ్బంది కొరత లేకుండా చూడాలి
- సీజనల్ వ్యాధులపై అందరూ అప్రమత్తంగా ఉండాలి
- అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండాలి
- ప్రతివారం పురోగతిపై సమీక్ష నిర్వహించాలి
- విద్య, వైద్య శాఖలపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి
- సౌకర్యల కల్పనపై అధికారులకు సీఎం దిశానిర్దేశం

హైదరాబాద్,అక్టోబర్03: రాష్ట్రంలో విద్య, వైద్యానికి సంబంధించిన క్షేత్రస్థాయి పరిస్థితులపై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. శనివారం సీఎం వో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రధాన ఆసుపత్రుల నిర్మాణం,పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

వివరాలు 3లో..

రాష్ట్రంలో కాంగ్రెస్ శకం ముగిసింది

- కనీసం రోడ్ల మరమ్మతులు కూడా చేపట్టలేదు
- ప్రజలు కాంగ్రెస్ నేతలను నిలదీస్తున్నారు
- మాజీ మంత్రి హరీశ్ రావు కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, అక్టోబర్ 03 : మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నేతలకు మాజీ మంత్రి హరీశ్ రావు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ శకం ముగిసిందని అన్నారు. సాధారణంగా ప్రతిపక్షం నుంచి అధికార పక్షంలోకి వలసలు ఉంటాయని, కానీ ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉన్నప్పటికీ అధికార కాంగ్రెస్ నుంచి నేతలు ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌లోకి రావడం అసాధారణమని వ్యాఖ్యానించారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో కనీసం రోడ్ల మరమ్మతులు కూడా చేపట్టలేదని, రోడ్లు గుంతలమయంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్నాయని ఆయన విమర్శించారు. అభివృద్ధి పనుల వైఫల్యం కారణంగా ప్రజలు కాంగ్రెస్ నేతలను నిలదీస్తున్నారని, ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్న పార్టీలో ఉండటం కంటే కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడమే మేలని భావించి కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో

వివరాలు 3లో..

ఉపాధి లక్ష్యమే ఉన్నత విద్య పరమార్థం కావాలి

- పతి విశ్వ విద్యాలయంలో ఇంక్యుబేషన్ సెంటర్
- స్టార్టప్‌లు, ఆవిష్కరణల కోసం సెంటర్స్ ఏర్పాటు
- డిగ్రీతో పాటే నైపుణ్యాల సాధన నూతన ప్రమాణం కావాలి
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి
- జేఎన్‌టీయూహెచ్‌లో వేడుకగా 'రీచ్-2026' సదస్సు

హైదరాబాద్, అక్టోబర్ 03 : తరగతి గదికి, పరిశ్రమల అవసరాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని పూర్తిగా తగ్గించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విద్యా సంస్థలకు పిలుపునిచ్చారు. విద్యా వ్యవస్థ యువతలో ఆలోచనా శక్తిని పెంపొందించడమే కాకుండా, వారిలో నైపుణ్యాలను అందించేలా వాస్తవ ప్రపంచ సమస్యలకు పరిష్కారాలు చూపేలా సిద్ధం చేయాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి (టీజీసీహెచ్ఈ) ఆధ్వర్యంలో శనివారం కుకట్‌పల్లిలోని జేఎన్‌టీయూహెచ్‌లో నిర్వహించిన 'రీచ్--2026' (రిసెర్చ్, ఎడ్యుకేషన్ అండ్ అడ్వాన్స్‌మెంట్) సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తరగతి గది నుంచి భవిష్యత్ కెరీర్ వైపు, విద్య నుంచి నైపుణ్యాల వైపు, పరిశోధన నుంచి పారిశ్రామిక రంగానికి నిరంతర అనుసంధానం ఉండాలని మంత్రి పేర్కొన్నారు. మన విద్యా వ్యవస్థ కేవలం డిగ్రీ సర్టిఫికెట్లు అందించే విధానం నుంచి, విద్యార్థులకు ఆచరణాత్మక

కామన్ పాస్‌తో సులభ ప్రయాణం

- ప్రయాణికుల సౌకర్యమే లక్ష్యం..
- మెట్రో--ఆర్టీసీ అనుసంధానానికి శ్రీకారం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి
- మెట్రో, ఆర్టీసీలో ప్రయాణించిన భట్టి, పొన్నం
- బస్సులోనూ ప్రయాణికులతో భట్టి ముచ్చట
- ప్రజా రవాణాను బలోపేతం చేస్తాం: పొన్నం

వివరాలు 3లో..

స్పేస్‌టెక్‌లో తెలంగాణ సత్తా..

మూడు స్టార్టప్‌లకు కేటీఆర్ ప్రశంసలు

హైదరాబాద్, అక్టోబర్ 03 : భారత అంతరిక్ష రంగంలో హైదరాబాద్, తెలంగాణకు చెందిన స్టార్టప్ సంస్థలు సత్తా చాటడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు తెలిపారు. స్పేస్ఎక్స్ ఫాల్కన్-9 రాకెట్ ద్వారా పలు భారతీయ స్పేస్‌టెక్ స్టార్టప్‌లకు చెందిన పేలోడ్లు విజయవంతంగా కక్ష్యలోకి చేరడంపై ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు.ధ్రువ స్పేస్, టేక్‌మీ2 స్పేస్, శాట్‌లియో ల్యాబ్స్, ఈయాన్ స్పేస్ ల్యాబ్స్ సంస్థలకు కేటీఆర్ అభినందనలు తెలిపారు. ఈ నాలుగు సంస్థల్లో మూడు తెలంగాణ స్టార్టప్ ఎకోసిస్టమ్‌లో భాగమవడం గర్వకారణమని పేర్కొన్నారు. టీ-హబ్, టీ-వర్క్స్ వంటి సంస్థల ద్వారా తెలంగాణలోని స్టార్టప్ వ్యవస్థకు లభిస్తున్న ప్రోత్సాహం ఇందుకు దోహదప డుతోందన్నారు. హైదరాబాద్‌కు చెందిన టేక్‌మీ2స్పేస్ సంస్థ ఇటీవల తన ఎంవోఐ-1ఏ (MOI-1A) ఉపగ్రహాన్ని స్పేస్ఎక్స్ ట్రాన్స్‌పోర్టర్-18 మిషన్ ద్వారా కక్ష్యలోకి పంపింది. ఈ ఉపగ్రహం ప్రత్యేకత.. అంతరిక్షంలోనే సేకరించిన డేటాను కృత్రిమ మేధ (AI) సాయంతో విశ్లేషించగలగడం. సాధారణంగా ఉపగ్రహాలు సేకరించిన చిత్రాలు, డేటాను ముందుగా భూమికి పంపిన తర్వాత విశ్లేషిస్తారు. అయితే ఆర్బిటల్ కంప్యూటింగ్ సాంకేతికతతో అవసరమైన డేటాను ఉపగ్రహంలోనే గుర్తించి భూమికి పంపే విధానం అందుబాటులోకి వచ్చింది.దీంతో భారీ మొత్తంలో సేకరించిన డేటాలో అవసరం లేని సమాచారాన్ని పంపకుండా, ఉపయోగకరమైన సమాచారాన్ని మాత్రమే భూమికి పంపవచ్చని సంస్థ తెలిపింది. ఉదాహరణకు ఉపగ్రహం వందల జీబీ డేటాను సేకరించినా.. అందులో అవసరమైన భాగాన్ని ఏఐ గుర్తించి పంపగలదు. తద్వారా డేటా ప్రసారానికి పట్టే సమయం, ఖర్చు తగ్గే అవకాశం ఉంది. వరదలు, అడవులు, పంటలు, గనుల ప్రాంతాలు, సరిహద్దులు, భూభాగాల పర్యవేక్షణ వంటి రంగాల్లో ఈ సాంకేతికతను ఉపయోగించవచ్చని సంస్థ వెల్లడించింది. తెలంగాణకు చెందిన స్పేస్‌టెక్ స్టార్టప్‌లు అంతర్జాతీయ స్థాయిలో తమ సాంకేతిక సామర్థ్యాన్ని చాటుకోవడం రాష్ట్ర స్టార్టప్ ఎకోసిస్టమ్‌కు ప్రాధాన్యాన్ని పెంచుతోంది.

దేశంలో జరిగినవన్నీ అక్రమ ఎన్నికలే

- ఈవీఎంల పార్తిగా దుర్వినియోగం జరిగింది
- లోక్‌సభ, అసెంబ్లీలను తక్షణమే రద్దు చేయాలి
- మోదీ, అమిత్ షా అక్రమంగా పదవుల్లో ఉన్నారు
- కేంద్ర ప్రభుత్వంపై మల్లికార్జున ఖర్గే ఆరోపణలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 03 : కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేస్తూ, తీవ్రమైన డిమాండ్‌ను తెరపైకి తెచ్చారు. దేశంలో జరిగిన ఎన్నికలన్నీ అక్రమమని ఆరోపిస్తూ, లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కర్ణాటకలోని కలబుర్గిలో ఆయన మీడి యాతో మాట్లాడుతూ, దేశంలో ప్రస్తుత పాలన మొత్తం చట్టవిరుద్ధమైన ఎన్నికల పునాదిపైనే నడుస్తోందని ఆరోపించారు. ఈవీఎంల దుర్వినియోగం, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్)లో జరుగుతున్న అవకతవకల కారణంగానే ఈ డిమాండ్

వివరాలు 3లో..

సీపీ సజ్జనార్‌కు హైకోర్టు నోటీసులు

హైదరాబాద్, అక్టోబర్ 03 : హైదరాబాద్

భవానీనగర్ పోలీస్ స్టేషన్లో కస్టడీ వేధింపులపై తగిన విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ ఆగస్టు 13న ఇచ్చిన ఆదేశా లను అమలు చేయకపోవడాన్ని సవాలు చేస్తూ మహ్మద్ షానవాజ్ ఆలం హైకో ర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ టి. మాధవీదేవి విచా రణ చేపట్టారు.పిటిషనర్ తరపు న్యాయ వాది వాదనలు వినిపిస్తూ ఎలాంటి క్రిమి నల్ కేసులు లేకపోయినా పిటిషనర్ను ఆగస్టు 6న పోలీసులు తీసుకెళ్లి చిత్రహింసలకు గురి చేశారన్నారు. దీనిపై కమిషనర్ తో సహా అధికా రులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో ఈ కోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. దీనిపై విచారించిన కోర్టు సీసీటీవీ ఫుటేజీని పరిశీలించి ఒకవేళ ఆరోపణలు వాస్తవమైతే బాధ్యులపై చర్యలు తీసు కోవాలంటూ ఆగస్టు 13న కమిషనర్ ను ఆదేశించినా చర్యలు తీసుకోలేదన్నారు. అందువల్ల కమిషనర్పై కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసు కోవాలని కోరారు. వాదనలను విన్న న్యాయమూర్తి ప్రతివాది అయిన పోలీసు కమిషనర్ వి.సి.సజ్జనారు నోటీసులు జారీ చేస్తూ విచారణను నవంబరు 6కు వాయిదా వేశారు.

22-ఏ సమస్యల పరిష్కారంలో మరో కీలక అడుగు

- నాలా రుసుము చెల్లింపుతో భూముల రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం
- శరవేగంగా హామీల అమలు, ఉత్తర్వులు జారీ
- 22ఎ సమస్యల పరిష్కారంపై మానిటరింగ్ చేయాలి
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన

హైదరాబాద్, అక్టోబర్ 03 : కొన్ని దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సంక్లిష్ట మైన భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మరో కీలక అడుగు వేసిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వివరాలు 3లో..

యూపీలో కాంగ్రెస్‌కు 50 సీట్లు కూడా ఎక్కువే

- సమాజ్‌వాదీ ఎంపీ శివ్‌పాల్ సింగ్ పటేల్
- యూపీలో సీట్ల పంపకాలపై నెలకొన్న రగడ
- ఎస్పీ, కాంగ్రెస్ పార్టీల మధ్య రాజుకున్న వేడి

ఉత్తర్‌ప్రదేశ్, అక్టోబర్ 03 : ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందే సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ), కాంగ్రెస్ మధ్య సీట్ల పంపకంపై మాటల యుద్ధం మొదలైంది. కాంగ్రెస్ కనీసం 150 స్థానాల్లో పోటీ చేయాలని చెబుతుండగా.. 50 సీట్లు కూడా ఎక్కువేనని ఎస్పీ ఎంపీ శివ్‌పాల్ సింగ్ పటేల్ అన్నారు. కాంగ్రెస్ తన బలాన్ని బట్టి సీట్లు కోరాలని సూచించారు. కాంగ్రెస్‌కు 50 సీట్లు ఇస్తేనే పెద్ద విషయమని పటేల్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారని గుర్తు చేశారు. రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తే కాంగ్రెస్‌కు ప్రయోజనం ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ మాత్రం 150 సీట్లకు తగ్గకుండా పోటీ చేయాలని ఇప్పటికే తన వైఖరిని స్పష్టం చేసింది. యూపీ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి రాజేంద్ర పాల్ గౌతమ్

వివరాలు 3లో..

ఏపీలో బాయిలర్ పేలుడు

ఐదుగురు మృతి.. మందికి గాయాలు

అమరావతి, అక్టోబర్ 03 : ఆంధ్రప్రదేశ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ఒక బాయిలర్ పేలుడు జరగడంతో ఐదుగురు మరణించారు. 10 మంది గాయపడ్డారు. ఏపీ, తిరుపతి జిల్లా, సత్యవేడు మండలంలోని శ్రీసిటీలో ఉన్న ఒక ఫార్మా కంపెనీలో శనివారం బాయిలర్ పేలింది. సెజ్ పరిధిలో ఉన్న టిల్ హెల్త్‌కేర్ పరిశ్రమలో బాయిలర్ పేలడంతో ఈ ఘటన జరిగింది. పేలుడు కారణంగా.. నైట్ షిఫ్టులో ఉన్న కార్మికులు మృత్యువాత పడ్డారు. పేలుడు సమయంలో ఇద్దరు అక్కడికక్కడే మరణించగా.. మరో ముగ్గురు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఇంకో 10 మంది గాయపడ్డారు. మృతులను గౌరవ్ రాయ్ (35), చిన్నా మస్తాన్ (36), రమేష్ (40) మోహన్ (20), వాసు (38)గా గుర్తించారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసుల, రెస్క్యూ టీం, ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. క్షతగాత్రుల్ని స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఆ తర్వాత చెన్నైలోని ఆస్పత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. మరోవైపు ఈ ఘటనపై ఏపీ ప్రభుత్వం స్పందించింది.బాధిత

వివరాలు 3లో..

మున్ముందు ఆర్థిక సవాళ్లు తప్పవు

- అంతా బాగుందనుకుంటే ప్రమాదమే
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి
- ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి
- ప్రపంచ దేశాల మధ్య విభేదాలు తప్పవు
- ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

వివరాలు 3లో..

ఆసియా క్రీడల్లో భారత్ జోరు

- 21 స్వర్ణాలు సహా 85 పతకాలు
- 4వ స్థానంలో నిలిచిన భారత్
- చివరిరోజూ భారత్ పథకాల పంట
- హాకీలోనూ 'డబుల్ గోల్డ్' కైవశం
- పురుషుల స్వర్ణం కూడా కైవసం
- ఫైనల్‌లో మలేషియాపై విజయం

వివరాలు 4లో..

అంత్యక్రియలకు వెళ్తుండగా విషాదం..

- అనంతగిరి బస్సు ప్రమాదంలో

ముగ్గురు మృతి, 15 మందికి తీవ్రగాయాలు

హైదరాబాద్,అక్టోబర్ 03: ఊరి అల్లుడి అంత్యక్రియలకు హాజరయ్యేందుకు బంధువులతో కలిసి బయలుదేరిన వారి ప్రయాణం విషాదాంతమైంది. వికారాబాద్ జిల్లా శంకర్‌పల్లి మండలం కేసారం నుంచి ధారూర్ మండలం చింతకుంటకు వెళ్తున్న ప్రైవేట్ బస్సు అనంతగిరి ఘాట్ రోడ్డులో బోల్తా పడింది. బస్సులో దాదాపు 50 మంది ఉండగా.. ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. సుమారు 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.బస్సులోచిక్కుకున్న క్షతగాత్రులను బయటకు తీసివికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అంత్యక్రియల కోసం బయలుదేరిన కుటుంబాల్లో ఈ ఘట న తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రమాదానికి గల కారణాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

అర్హులైన ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలి

మాజీ మంత్రి తలసాని

హైదరాబాద్, అక్టోబర్ 03 : రానున్న గ్రాడ్యుయేట్ఎ మ్మెల్సీ ఎన్నికలకు ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. సనత్ నగర్ నియోజకవర్గంలోని రాంగోపాల్ పేట డివిజన్ నల్లగుట్టలో గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు పత్రాలను పలువురు గ్రాడ్యుయేట్లు ఎమ్మెల్యే తలసాని కి అందజేశారు. బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి గ్రాడ్యుయేట్ లను గుర్తించి ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆర్థిక భరోసా



హైదరాబాద్, అక్టోబర్ 03 : రోడ్డు ప్రమాదంలో మరణించిన బీఆర్ఎస్ కార్యకర్త బజారు ఆంజనేయులు కుటుంబానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ఆ ర్థిక భరోసాను కల్పించారు. బాధిత కుటుంబానికి అందజేసిన ఐదు లక్షల రూపాయల చెక్‌ను దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి శనివారం అందజేశారు.దేవరకద్ర నియోజకవర్గం వనపర్తి జిల్లా కొత్తకోట మండలం రామనాథపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బజారు ఆంజనేయులు రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మరణించారు. అతడి భార్య మనీషా, ఇద్దరు కూతుళ్లకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటారని తెలిపారు.కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయి,ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న భార్య,ఇద్దరు పిల్లలు భవిష్యత్తు కోసం ఐదు లక్షలు అందజేశామన్నారు. భవిష్యత్‌ల ఓ ఇద్దరు కూతుళ్ల చదువులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

రోకలి బండతో భార్యను కొట్టి చంపిన భర్త.. గద్వాలలో దారుణం

గద్వాల, అక్టోబర్ 3: జోగు లాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం ఓబులోనిపల్లి లో దారుణ ఘటన చోటు చేసు కుంది. గ్రామానికి చెందిన జమ్ములమ్మ అనే మహిళను ఆమె భర్త గోపి రోకలి బం డతో కొట్టి హత్య చేసినట్లు సమా చారం. మహిళ మృతిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలిని పరిశీలించారు. హత్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. భార్యాభర్తల మధ్య జరిగిన వివాదమే ఘటనకు కారణమా? ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. జమ్ములమ్మ మృతికి గల పూర్తి కారణాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

రేవంత్ రెడ్డి కుటుంబం వ్యాపారాలు పెరిగినయి..

- తప్పని నిరూపిస్తే మరోసారి ప్రెస్‌మీట్ పెట్ట
- కేటీఆర్ హోటల్ గురించి అఫిడవిట్‌లో పెట్టారు
- బీఆర్ ఎస్ నేత మన్నె క్రిశాంక్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, అక్టోబర్ 03 : మా దగ్గరున్న వివరాలన్నీ మీకు పోస్ట్ ద్వారా మీమీ కార్యాలయాలకు పంపిస్తం.. కేంద్రంలో ఉన్న బీజేపీ నాయకత్వానికి దమ్ముంటే రేవంత్ మెడికోవర్ అంశంపై విచారణ చేపట్టాలని బీఆర్ ఎస్ మన్నెక్రిశాంక్ సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మెడికోవర్ ఆస్పత్రుల మీద, మ్యాక్స్‌పియన్ ఫార్మా మీద కార్పోరేట్ స్కూల్స్ నిర్మాణం చేస్తున్న మైండ్ వాల్డ్ కన్‌స్ట్రక్చన్స్ మీద విచారణ చేపట్టండి.. అంటే రెండున్నరేళ్ళలో రేవంత్ రెడ్డి కుటుంబం వ్యాపారాలు పెరిగినయి. ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రభుత్వం వచ్చాక షోరూంలు, కారు షోరూంలు హెల్త్ ఆస్పత్రులు, స్కూల్స్ తో దండపాళ్యం బ్యాచ్ దోచుకుంటున్నది కాబట్టి... వాస్తవానికి ఇవాళ క్వశ్చన్ చేసేటప్పుడు అందరు అన్నరు.. ఇప్పటికే రెండు సార్లు జైలుకు పంపించిర్రు. మొన్న ఇంటి తలుపులు బద్దలు కొట్టారు. చిన్నపాపను కూడా బెదిరించారు. రేవంత్ రెడ్డి చేయాల్సినవన్నీ చేసేశాడు.. ఇంకేం చేస్తడు.. మా అంటే ఇక భౌతిక దాడో.. ఎన్‌కౌంటరో చేపిస్తడన్నారు. మెడికోవర్ హాస్పిటల్స్, మాక్స్ బీఎన్ ఫార్మా, మైండ్ వాల్ కన్‌స్ట్రక్షన్స్, శోదా కన్‌స్ట్రక్షన్స్, స్వచ్ బయో, టెసెరాక్ట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ స్కాంల మీద రేవంత్ రెడ్డి సోదరులు, కుటుంబసభ్యులు రూ.50 వేల కోట్ల స్కాంలు చేశారు. వీటి అన్ని ఆధారాలను కాపీలతో ఈడీకి, మల్లికార్జున ఖర్గేకు, ప్రధాని కార్యాలయానికి, రాష్ట్రపతి కార్యాలయానికి, ప్రతిపక్ష నాయకులకు అందరికీ పంపిస్తానన్నారు మన్నె క్రిశాంక్. మెడికోవర్ హాస్పిటల్స్, మాక్స్ బీఎన్ ఫార్మా, మైండ్ వాల్ కన్‌స్ట్రక్షన్స్‌లో ఎందుకు దుంప శిరీష డైరెక్టర్‌గా ఉన్నారు..? నేను చెప్పినవి తప్పు అని నిరూపిస్తే మరోసారి ప్రెస్‌మీట్ పెట్టనని.. రేవంత్ రెడ్డి కుటుంబానికి బహిరంగ క్షమాపణలు చెప్తా.. వీటిపై విచారణకు రేవంత్ రెడ్డి సిద్ధమా? అని మన్నె క్రిశాంక్ ప్రశ్నించారు. కేటీఆర్ హోటల్ అని కొందరు కాంగ్రెస్ నేతలు, వాళ్ల పెయిడ్ బ్యాచ్ పంపించి వీడియోలు చేస్తున్నరని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తిప్పి కొడితే అది కిరాయి బంగ్లా.. అందులో హోటల్ నడిపిస్తున్నారు. వీళ్లేదైతే హోటల్ అంటున్నరో 2009లోనే కేటీఆర్ హోటల్ గురించి అఫిడవిట్‌లో పెట్టారు.. కానీ దాన్ని ఒక పెద్ద భూతద్దం పెట్టి హరీశ్ రావు ఎన్నికల అఫిడవిట్‌ను, కేసీఆర్ ఎన్నికల అఫిడవిట్‌ను చూపెట్టి ఇగో చూడండి.. రాష్ట్రమంతా కూడా ఇంత ఆస్తులు.. ఏమున్నది కేసీఆర్ పొలం లేదా కేటీఆర్ ఒక కిరాయి బంగ్లాలో నడిపిస్తున్న హోటల్.. లేదా హరీశ్ రావుకున్న పొలం, ఏమైనా భూములు గంతేనన్నారు. రేవంత్ రెడ్డి మూడేళ్లలో ఒక్క ప్రభుత్వ హాస్పిటల్, ఒక ప్రభుత్వ పాఠశాల కూడా నిర్మించలేదన్నారు మన్నె క్రిశాంక్.. పోనీ విద్యాశాఖ మంత్రిగా నువ్వేమైనా చేసినవా అంటే ప్రభుత్వ పాఠశాలలను, గురుకుల పాఠశాలలను రేవంత్ రెడ్డి పట్టించుకుంటలేరు.. కొంపల్లిలో రేవంత్ రెడ్డి అమ్మాయికి చెందిన నిర్మాణం అవుతున్న స్కూల్ బిల్డింగ్ ఇది. దానికి సంబంధించిన ల్యాండ్ డాక్యుమెంట్స్ ఉన్నాయి.. సర్వే నంబర్ 87. అనుముల నిమిషా రెడ్డి రిప్రజెంటెడ్ బై సూరం అనిల్ కుమార్ రెడ్డి అని పెట్టారు. ఎవరీ సూరం అనిల్ కుమార్ రెడ్డి.. రేవంత్ రెడ్డి మెస్సీతో ఫుట్ బాల్ మ్యాచ్ ఆడేందుకు వచ్చినప్పుడు మన వడిని కూడా ఎత్తుకొచ్చిండు కదా.. ఆయననే ఇందులో మొదటి ఫొటో సూరం అనిల్ కుమార్ రెడ్డి, రిప్రజంటేటివ్ ఆఫ్ నిమిషా రెడ్డి అని ఉన్నదన్నారు.ఇంతకీ రేవంత్ రెడ్డి కూతురుతో ఇన్ని వ్యాపారాలు చేస్తున్న ఎంజెల్ ఇన్వెస్టర్ దుంప శిరీష ఎవరు అని ప్రశ్నించారు. దుంప శిరీష మాక్సిపియన్ ఫార్మాలో రేవంత్ రెడ్డి అల్లుడితో ఉంటరు. మెడికోవర్ ఆస్పత్రిలో ఉంటరు.. నిమిషారెడ్డితో ఇందులో కూడా పార్ట్‌నర్‌గా ఉంటరని ప్రశ్నించారు.

ఆయుధాల చోరీ కేసులో సంచలన విషయాలు

మల్లేష్ ద్వారా వెలుగులోకి వచ్చిన నిజాలు

హైదరాబాద్, అక్టోబర్ 03 : సికింద్రాబాద్ మద్రాస్ రెజిమెంట్ ఆయుధాల చోరీ కేసులో మల్లేష్ ద్వారా సంచలన విషయాలు వెలుగు లోకి వచ్చాయి. 10రోజుల పోలీస్ కస్టడీలో కీలక సమాచారాన్ని సేకరించి అధికారులు నేరాంగీకార వాంగ్మూ లాన్ని నమోదు చేశారు. 2009లో ఆర్మీ జవా నుగా చేరిన ప్పటినుంచే ఆయుధాలు, మందు గుండు సామగ్రిపై మల్లేష్ శిక్షణ పొందాడు. మిలటరీ కంటోన్మెంట్లలోని ఆయుధాగారాలు బాధ్యతలు నిర్వహించడంతో ఆయుధాల గురించి పూర్తిగా అవగాహన ఉందని మల్లేష్ వివరించాడు. ఆయుధాల పట్ల అన్ని విషయా లను తెలుసుకుంటూ వాటి వాడకం పట్ల అప్పటినుంచే అవగాహన పెంచుకున్నాడు. అప్పులు తీర్చేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలోనే ఆయుధాలు చోరీ చేయాలని నిర్ణ యించుకున్నాడు. చోరీ చేసిన ఆయుధాలను అమ్మి డబ్బు సంపాదించుకోవాలని అనుకు న్నాడు. చోరీ చేసిన ఆయుధాలను సంఘ విద్రో హశక్తులకు అమ్మేందుకు పథకం రచించాడు. ఆర్థిక ఇబ్బందులను తొలగించుకునే ప్రయత్నం లోనే ఆయుధాల చోరీకి పాల్పడినట్టు అంగీకరించాడు. 2026 జూలైలో మద్రాస్ రెజిమెం ట్లో పలుమార్లు రెక్కీ నిర్వహించినట్టు మల్లేష్ నేరాన్ని అంగీకరించాడు. సహచరులు శేషు, వినోద్, ప్రవీణ్ లు మల్లేష్కు సహకరించడం తోనే ఆయుధాలను చోరీ చేసినట్టు అధికారులు గుర్తించారు. చోరీ పాల్పడిన నాటికి ముందు వారంరోజుల క్రితమే సీసీ కెమెరాలను నిర్వీర్యం చేసినట్టు ఒప్పుకున్నాడు. సీసీ కెమె రాలపై ఫోమ్చల్లి దృశ్యాలు రికార్డు కాకుండాచేసినట్టు తెలిపాడు. విద్యుత్ దీపాలను సైతం ఆర్పివేసి మల్లేష్ తోపాటు సహచరులు భద్రత జవాన్ల దృష్టిని మళ్లించారు. సుమారు గంటన్నరపాటు చోరీ చేసిన ఆయుధాలను తరలించి నట్టు వెల్లడించాడు. తొలుత ఆయుధాలను బైక్పై ఆ తర్వాత కారులో ఆయుధాలను నాగ రికర్నూల్లోని తన ఇంటికి తరలించినట్టు అంగీకరించాడు. కొల్కత్తాకు చెందిన బీర్బల్ షాను ఫోన్ ద్వారా సంప్రదించాడు. బీర్బల్షా ద్వారా అవలెయ్ అలియాస్ ఓబీకి ఆయు ధాలు విక్రయించేందుకు డీల్ కుదుర్చుకు న్నాడు. ఏకే-47 (నాలుగు) రూ.5లక్షలకు, పిస్టళ్లు రూ. 3 లక్షలకు బేరం కుదుర్చుకున్నాడు. అగస్టు29న బీర్బల్ మల్లేష్కు ఫోన్ చేసినట్టు కాల్ డేటా ద్వారా అధికారులు ఆరా తీయగా, ఆయుధాల డెలివరీ ఆలస్యం కావడంతో బీర్బలా తనకు ఫోన్ చేసినట్టు మల్లేష్ బదులి చ్చాడు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా భారత్కు వచ్చేవారితోనూ, రోహింగ్యాలతో సన్నిహిత సంబంధాలున్నట్టు పోలీసుల విచారణలో వెల్ల డైంది. 2007లో అమ్రాబాద్, అచ్చంపేట పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇండ్ల దొంగతనాల కేసుల్లో మల్లేష్ నిందితుడిగా ఉన్నట్టు అధికా రులు

గుర్తించారు. బీర్బల్, అవల్దేవ్ కోసం ఆరు ప్రత్యేక బృందాలు తనిఖీలు నిర్వహిస్తు న్నాయి. వారిని అదుపులోకి తీసుకోవడంతో అక్రమ ఆయుధాల క్రయవిక్రయాలపై మరింత సమాచారం లభిస్తుందని అధికారులు భావిస్తు న్నారు. సహచరులు శేషు, వినోద్, ప్రవీణ్ ను అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సేకరించిన కీలక ఆధారాలను, మల్లేష్ నేరాంగీకార పత్రాన్ని కోర్టుకు సమర్పించారు.

తెలంగాణలో అపార్ట్‌మెంట్లకు ఫైర్ ఎన్ఓసీ..

ఎత్తు పరిమితి 18 నుంచి 24 మీటర్లకు పెంపు

నివాస అపార్ట్‌మెంట్‌లకు ఫైర్ ఎన్ఓసీ నిబంధన

అక్టోబర్ 7 నుంచి అమల్లోకి రానున్న రూల్స్

హైదరాబాద్, అక్టోబర్ 03 : తెలంగాణలో కొత్తగా నిర్మించే నివాస అపార్ట్‌మెంట్‌లకు సంబంధించి రాష్ట్ర అగ్నిమాపక శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. భవన నిర్మాణానికి ముందు తీసుకోవాల్సిన ప్రొవిజనల్ ఫైర్ నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ కోసం అవసరమైన కనీస ఎత్తు పరిమితిని 18 మీటర్ల నుంచి 24 మీటర్లకు పెంచింది. ఈ సవరించిన నిబంధన అక్టోబర్ 7వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. ఇప్పటివరకు ఉన్న నిబంధనల ప్రకారం, 18 మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ ఎత్తు ఉన్న నివాస భవనాలు నిర్మాణ అనుమతికి ముందే తప్పనిసరిగా ఫైర్ ఎన్ఓసీ పొందాల్సి ఉండేది. తాజా మార్పుతో 18 నుంచి 24 మీటర్ల మధ్య ఎత్తు ఉండే అపార్ట్‌మెంట్‌లకు (సుమారు 5 నుంచి 7 అంతస్తులు) కేవలం ఎత్తు కారణంగా ప్రొవిజనల్ ఎన్ఓసీ తీసుకోవాల్సిన అవసరం ఉండదు. అయితే, ఈ సడలింపు కేవలం నివాస భవనాలకు మాత్రమే వర్తిస్తుంది. పాఠశాలలు, ఆసుపత్రులు, హోటళ్లు, హాస్టళ్లు, వాణిజ్య సముదాయాలు, కార్యాలయాలు, పరిశ్రమలు వంటి ఇతర భవనాలకు ప్రస్తుతం ఉన్న అగ్నిమాపక భద్రతా నిబంధనలే కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు. బిల్డర్ల సంఘాలతో జరిపిన సంప్రదింపులు, అలాగే ఇటీవల అమల్లోకి వచ్చిన నేషనల్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ స్టాండర్డ్స్ 2026కు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, ఏప్రిల్ 30న నేషనల్ బిల్డింగ్ కోడ్ ఆఫ్ ఇండియా 2016 స్థానంలో నేషనల్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ స్టాండర్డ్స్ 2026ను అమల్లోకి తెచ్చింది. ఈ నూతన జాతీయ ప్రమాణాల్లో నివాస భవనాల అగ్నిమాపక భద్రతకు 24 మీటర్ల ఎత్తును ఒక ముఖ్యమైన కొలమానంగా నిర్దేశించారు. తక్కువ, మధ్యస్థాయి నివాస భవనాలపై నియంత్రణ భారాన్ని తగ్గించి, అనుమతుల ప్రక్రియను సులభతరం చేయడమే ఈ మార్పు ముఖ్య ఉద్దేశమని తెలంగాణ ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్ వివరించారు. అయితే, ఎన్ఓసీ పరిధిలోకి రానంత మాత్రాన భవనాలకు ప్రాథమిక అగ్నిమాపక భద్రతా ప్రమాణాల నుంచి మినహాయింపు ఉండదని అధికారులు తేల్చిచెప్పారు. నిర్మాణ సమయంలో ప్రమాదరహిత నిష్క్రమణ మార్గాలు, అత్యవసర లైటింగ్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఎలక్ట్రికల్ భద్రత వంటి ఏర్పాట్లను తనిఖీ చేసేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ అంశంపై కౌన్సిల్ ఫర్ ఫైర్ అండ్ లైఫ్ సేఫ్టీ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పి. అంచురి స్పందిస్తూ, కేవలం భవనం ఎత్తు మాత్రమే అగ్నిప్రమాద తీవ్రతను నిర్ణయించదని హెచ్చరించారు. నివాసితుల సాంద్రత, తరలింపు ఏర్పాట్లు, పొగను నియంత్రించే వ్యవస్థలు (స్మోక్ మేనేజ్‌మెంట్), ఫైర్ టెండర్లు భవనంలోకి ప్రవేశించడానికి ఉన్న మార్గాలు వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. 18 నుంచి 24 మీటర్ల ఎత్తు భవనాల్లో కూడా తప్పనిసరిగా సురక్షితమైన మెట్లు, ఎమర్జెన్సీ లైటింగ్, ఫైర్ అలారం వ్యవస్థలు, తగిన అగ్నిమాపక పరికరాలు ఉండాలని ఆయన నొక్కిచెప్పారు. అపార్ట్‌మెంట్లలో మెట్ల మార్గాలను, టెర్రస్‌లను మూసివేయడం, ఉమ్మడి ప్రదేశాల్లో సామాగ్రిని నిల్వ చేయడం, అనధికారిక విద్యుత్ మార్పులు, ఫైర్ టెండర్లకు అడ్డంగా వాహనాలు పార్క్ చేయడం వంటివి పెను ప్రమాదాలకు దారితీస్తాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ సమయంలో ఏర్పాటు చేసిన భద్రతా ప్రమాణాలను నివాసం ప్రారంభించాక కూడా నిరంతరం పాటించాలని వారు సూచిస్తున్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం, 2025లో తెలంగాణలో 8,860కి పైగా అగ్నిప్రమాదాలు జరిగాయి. వీటిలో 160 మందికి పైగా మరణించారు. ఈ నేపథ్యంలో భద్రతా ప్రమాణాల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం తగదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

క్వాంటం వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దుతా

- ఐటీని ప్రోత్సహిస్తే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు
- అంతటా మన తెలుగువారు నిపుణులుగా ఎదిగారు
- అమరావతి క్వాంటం వ్యాలీపై ప్రపంచవ్యాప్త చర్చ
- ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక వ్యాఖ్యలు
- విజయవాడలో పాన్ ఐఐటీ సమ్మిట్-2026 నిర్వహణ
- సమ్మిట్ కు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు
- సమ్మిట్ లో కీలక ఘట్టాలను ఆవిష్కరించిన సిఎం
- డీప్‌టెక్ స్టార్టప్‌లకై రూ.500 కోట్ల వెంచర్ ఫండ్
- శాశ్వత పాన్ ఐఐటీ కౌన్సిల్ ఏర్పాటుకు నిర్ణయం

అమరావతి, అక్టోబర్ 03 : ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు సాంకేతిక ప్రగతికి, పెట్టుబడులకు కేంద్రంగా నిలవనుందనడానికి విజయవాడలో జరిగిన పాన్ ఐఐటీ అమరావతి సమ్మిట్ 2026 నిలువుటద్దం పట్టింది. ఈ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి పలు కీలక ఘట్టాలు ఆవిష్కృతమయ్యాయి. డీప్‌టెక్నాలజీ అభివృద్ధికి ఊతమిచ్చేలా రూ.500 కోట్ల వెంచర్ ఫండ్ ఏర్పాటు చేస్తూ చారిత్రక 'అమరావతి డిక్లరేషన్' విడుదల చేయడంతో పాటు, "మేకిన్ అమరావతి" సంకల్పంతో రూపొందించిన ఐదు "క్యూ-శివ" క్వాంటం కంప్యూటర్లను సీఎం ఆవిష్కరించారు. క్యూబిట్ ఫోర్స్ సంస్థ, చండీఘడ్ యూనివర్సిటీ సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ క్యూ-శివ కంప్యూటర్లు మినీ టెస్టింగ్ క్వాంటం ల్యాబ్‌లుగా పనిచేస్తాయి. వీటితో పాటు 4 కెల్విన్ ప్రాసెసర్ 'సృష్టి'ని కూడా ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్యూబిట్ సంస్థ సీఈఓ వెంకటసుబ్రమణ్యం మాట్లాడుతూ.. ఈ కంప్యూటర్ల తయారీకి అవసరమైన కొన్ని కీలక కాంపోనెంట్లు ప్రపంచంలో ఒకటి రెండు చోట్ల మాత్రమే లభిస్తాయని, అలాంటివి మన మచిలీపట్నంలో దొరకడం విశేషమని తెలిపారు. తమ ప్రయత్నానికి సీఎం చంద్రబాబు అందించిన సహకారం మరువలేనిదని ఆయన పేర్కొన్నారు. అనంతరం క్యూబిట్ ప్రతినిధుల కృషిని అభినందించిన ముఖ్యమంత్రి, వారితో కలిసి సెల్ఫీ దిగి ఉత్సాహపరిచారు.ఈ సదస్సులో ఏపీ ప్రభుత్వం, పాన్ ఐఐటీ అలుమ్ని ప్రతినిధులు సంతకాలు చేసిన 'అమరావతి డిక్లరేషన్' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీని ప్రకారం, అమరావతిలో ఏపీ ప్రభుత్వం-పాన్ ఐఐటీ అలుమ్ని ఇండియా ఆధ్వర్యంలో ఒక శాశ్వత కౌన్సిల్ ఏర్పాటు కానుంది. డీప్‌టెక్ స్టార్టప్‌లు, ఆవిష్కరణలు, పెట్టుబడులను ప్రోత్సహించేందుకు రూ.500 కోట్ల పాన్ ఐఐటీ అమరావతి వెంచర్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ కౌన్సిల్ ద్వారా రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు, స్టార్టప్‌లను సమన్వయం చేస్తారు. రాష్ట్రంలోని విద్యా సంస్థల్లో 10 ఇండస్ట్రీ చైర్స్ ఏర్పాటు చేయడం, 100 మంది గ్లోబల్ ఐఐటీ మెంటర్లతో స్టార్టప్‌లకు మార్గనిర్దేశం చేయడం, 23 ఐఐటీల నుంచి టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ వంటివి ఈ డిక్లరేషన్‌లోని ముఖ్యాంశాలు. క్వాంటమ్-ఏఐ, సెమీకండక్టర్లు, స్పేస్-డిఫెన్స్ వంటి రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించి, 2030 నాటికి కనీసం 50 స్టార్టప్‌లను ఇంక్యుబేట్ చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "గతంలో ఐటీని ప్రోత్సహిస్తే ప్రపంచవ్యాప్తంగా మన తెలుగువారు నిపుణులుగా ఎదిగారు. ఇప్పుడిక సిలికాన్ వ్యాలీ గురించి కాదు, అమరావతిలోని క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం చర్చించుకుంటుంది" అని ధీమా వ్యక్తం చేశారు. గతంలో తాను విజన్ 2020 తీసుకువచ్చినప్పుడు కొందరు '420' అంటూ హేళన చేశారని, కానీ దాని ద్వారానే విద్యుత్, రహదారుల వంటి రంగాల్లో సంస్కరణలు వచ్చాయని గుర్తుచేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని, 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా ఎదగడాన్ని ఎవరూ ఆపలేరని అన్నారు. జాతి నిర్మాణంలో భాగమైన ఐఐటీయన్లు వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఐబీఎం-టీసీఎస్, ఎల్ అండ్ టీ సంయుక్తంగా ఏర్పాటు చేయనున్న క్వాంటం కంప్యూటర్ ఆపరేషన్స్ వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి అమరావతి నుంచే ప్రారంభమవుతాయని చంద్రబాబు ప్రకటించారు. భవిష్యత్తులో కేవలం వినియోగించుకోవడమే కాకుండా,

(మొదటిపేజీ తరువాయి)

ఆస్పత్రుల నిర్మాణాల్లో వేగం పెంచండి

ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆసుపత్రుల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఆసుపత్రుల్లో వైద్యులు, ఇతర సిబ్బంది అవసరాలను గుర్తించి నియామక ప్రక్రియను మొదలు పెట్టాలని, ఆసుపత్రుల నిర్మాణం పూర్తయ్యే నాటికి సిబ్బంది కొరత లేకుండా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం ఆదేశించారు. ఆసుపత్రుల్లో అవసరమైన అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేసి, ఆసుపత్రుల నిర్మాణం పూర్తయ్యేనాటికి అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లతో పాటు అధికారులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, ఆసుపత్రులను సందర్శించాల్సిందేనని స్పష్టం చేశారు. సంబంధిత జిల్లాకు సంబంధించి జిల్లా స్థాయిలో ప్రతీ వారం వీటిపై సమీక్ష నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాఠశాలల్లో అవసరమైన చోట మరమ్మతు పనులను చేపట్టాలని తెలిపారు. డిసెంబరులో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించ తలపెట్టిన తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 ఏర్పాట్లపైనా సమావేశంలో అధికారులతో చర్చించారు. సమ్మిట్ ఏర్పాట్లు, అతిథులు, పెట్టుబడుల విషయంలో పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. త్వరలోనే ఏర్పాట్లను పరిశీలిస్తానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, సీఎంవో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ శకం ముగిసింది

చేరుతున్నారని హరీశ్ రావు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చెబుతున్న 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టును ఆయన 'ఫ్యూచర్ లేని సిటీ'గా ఎద్దేవా చేశారు. ఇప్పటికే ఉన్న నివాస ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా, ఇలాంటి ప్రాజెక్టులు చేపట్టడం ఏంటని ఆయన మండిపడ్డారు.

ఉపాధి లక్ష్యమే ఉన్నత విద్య పరమార్ధం కావాలి

నైపుణ్యాలు అందించే దిశగా మారాలన్నారు. కోర్సు పూర్తయిన వెంటనే విద్యార్థి ఉద్యోగానికి అర్హత సాధించాలని, పట్టా చేతికి వచ్చే సమయానికే ఆ స్థాయి సన్నద్ధత ఉండాలని పునరుద్ఘాటించారు. విద్యార్థులు, పరిశోధకులు తమ ఆలోచనలను స్టార్టప్‌లుగా, నూతన ఉత్పత్తులుగా మలచడానికి వీలుగా ప్రతి విశ్వవిద్యాలయంలో ఇంక్యుబేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. కరికులమ్ రూపకల్పన, ల్యాబ్‌ల నిర్వహణ, ఇంటర్న్‌షిప్‌లు, లైవ్ ప్రాజెక్టులు, పరిశోధనల్లో పరిశ్రమలు భాగస్వామ్యమవ్వాలని విజ్ఞప్తి చేశారు. "ఒక చేతిలో డిగ్రీ.. మరో చేతిలో నైపుణ్యం" ఉండటమే మన నూతన ప్రామాణికం కావాలన్నారు. టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో 65 ప్రభుత్వ ఐటీఐలను రోబోటిక్స్, ఆటోమేషన్, ఇండస్ట్రీ 4.0 వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన కేంద్రాలుగా (ఏటీసీ) తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ద్వారా సరికొత్త విద్యా, నైపుణ్య వ్యవస్థను నిర్మిస్తున్నామని తెలిపారు.'తెలంగాణ రైజింగ్ ఏ2047' లక్ష్యంతో ఉన్నత విద్యను ప్రపంచస్థాయిలో తీర్చిదిద్దడం, పరిశోధనల్లో ప్రతిభను పెంచడం, ఆవిష్కరణల వ్యవస్థను బలోపేతం చేయడంపై ఈ సదస్సులో విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో సైయెంట్ వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ బి.వి.ఆర్. మోహన్ రెడ్డి, టీజీసీహెచ్ఈ ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి, జేఎన్‌టీయూహెచ్ విసి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, ఉస్మానియా వర్సిటీ విసి ప్రొఫెసర్ ఎం. కుమార్, ప్రొఫెసర్ పురుషోత్తంలతో పాటు వివిధ వర్సిటీల ఉపకులపతులు, 60కి పైగా ఉన్నత విద్యాసంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. విశ్వవిద్యాలయాలు, పరిశ్రమల మధ్య కుదిరే నూతన భాగస్వామ్యాలు, ఉమ్మడి పరిశోధనలు, స్టార్టప్‌లు, విద్యార్థులకు లభించే ఉపాధి అవకాశాల ప్రాతిపదికన మాత్రమే ఈ 'రీచ్' సదస్సు విజయాన్ని అంచనా వేయగలమని నిపుణులు అభిప్రాయపడ్డారు. విద్యార్హతలకు, పారిశ్రామిక అవసరాలకు ఉన్న వ్యత్యాసాన్ని కేవలం చర్చించడమే కాకుండా పూర్తిగా తుడిచిపెట్టేందుకు పరిశ్రమలు, విద్యాసంస్థలు చేయి చేయి కలపాలని మంత్రి శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు.

దేశంలో జరిగినవన్నీ అక్రమ ఎన్నికలే

చేస్తున్నట్లు ఖర్గే స్పష్టం చేశారు. "ఈ రోజు దేశం మొత్తం అక్రమ ఎన్నికల ద్వారానే నడుస్తోంది. మోదీ అక్రమ ప్రధాని, అమిత్ షా అక్రమ మంత్రి అని, దేశంలో ఎన్నికైన ముఖ్యమంత్రులందరూ అక్రమంగా ఆ పదవుల్లో ఉన్నట్టేనని అన్నారు. వాటన్నింటినీ రద్దు చేసి, కేవలం బ్యాలెట్ పత్రాలతోనే మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి" అని చెప్పారు. ఈ అంశంపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీతో పాటు ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలతో కూడా చర్చించినట్లు ఖర్గే తెలిపారు. ఈ అక్రమాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించామని, అందులో భాగంగా అక్టోబర్ 6వ తేదీన ఢిల్లీలో విపక్ష ఎంపీలందరూ కలిసి ఎన్నికల సంఘం కార్యాలయానికి నిరసన ర్యాలీ నిర్వహిస్తారని వివరించారు. ఓటర్ల జాబితా నుంచి కొన్ని వర్గాల ప్రజల పేర్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీనిపై యువతలో చైతన్యం కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు.

యూపీలో కాంగ్రెస్‌కు 50 సీట్లు కూడా ఎక్కువే

ఈ విషయాన్ని ఇటీవల ప్రకటించారు. 403 అసెంబ్లీ స్థానాల్లో సగం సీట్లపై తమకు హక్కు ఉందని ఆయన పేర్కొన్నారు. సీట్ల పంపకంపై చర్చలు అక్టోబర్‌లో జరిగే అవకాశం ఉంది. సీట్ల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోతే పొత్తు ఉద్దేశమే దెబ్బతింటుందని పటేల్ అన్నారు. తుది నిర్ణయం ఎస్పీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ తీసుకుంటారని చెప్పారు. కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ మాత్రం తమ పార్టీ నాయకత్వం తీసుకునే నిర్ణయానికే కట్టుబడి ఉంటామని తెలిపారు. ఎస్పీ, కాంగ్రెస్ 2024 లోక్‌సభ ఎన్నికల్లో యూపీలో కలిసి పోటీ చేశాయి. ఆ ఎన్నికల్లో ఎస్పీ 37, కాంగ్రెస్ 6 లోక్‌సభ స్థానాలు గెలిచాయి.

ఏపీలో బాయిలర్ పేలుడు

కుటుంబాల్ని ఆదుకుం టామని ప్రకటించింది. ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు తగిన ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించార. ఈ ఘటనపై విచారణకు ఆదేశించారు. ఇక, ఈ ఘటనపై కేసు నమోదు చేసు కున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు. బాయిలర్ పేలుడు ఘటనకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

22-ఏ సమస్యల పరిష్కారంలో మరో కీలక అడుగు

తెలిపారు.వ్యవసాయ భూములుగా ఉన్న పట్టా భూములు, అనంతరం నివాస వినియోగంలోకి వచ్చినప్పటికీ నాలా ప్రక్రియ పూర్తికాక రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన భూముల సమస్యకు పరిష్కారం చూపుతూ శనివారం నాడు మెమో జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు మెమో నెంబర్ 48062/ఖుజా/గూ1/2026 ద్వారా జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నాలా ప్రక్రియ పూర్తికాకపోవడం వల్ల రెవెన్యూ రికార్డుల్లో వ్యవసాయ భూమిగానే ఉండి, 22 ఎ, లో ఉన్న నివాస పట్టా భూముల విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఆయా దరఖాస్తులను రెవెన్యూ రికార్డులు, భూమి హక్కులు, క్షేత్రస్థాయి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి నిబంధనల ప్రకారం నాలా రుసుము మరియు ఇతర ప్రభుత్వ రుసుములను వసూలు చేసి, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు వెల్లడించారు.ప్రజలు తమ భూముల రిజిస్ట్రేషన్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా పారదర్శకంగా, కాలపరిమితిలో ప్రక్రియ పూర్తి చేయాలని అర్హత ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, ప్రభుత్వానికి అమలు పురోగతిపై నివేదిక సమర్పించాలని కలెక్టర్లను ఆదేశించినట్లు తెలిపారు.ఏళ్ల తరబడి తమ సొంత ప్లాట్లను విక్రయించుకోలేక, రుణాలు పొందలేక ఇబ్బందులు పడుతున్న సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు ఈ నిర్ణయం వల్ల ఉపశమనం లభిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. శనివారం నాడు రెవెన్యూ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి గారు మాట్లాడుతూ 22ఎ సమస్యల పరిష్కారం కోసం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలయ్యే విధంగా నిరంతరం మానిటరింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాకోణంలో ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని అమలు చేయాల్సిన కనీస బాధ్యత అధికారులపై ఉందని ఆ బాధ్యతను అధికారులు సరైన విధంగా నిర్వర్తిస్తే సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని అన్నారు. ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను అధికారులు చిత్తశుద్ధితో బాధ్యతాయుతంగా అమలు చేయాలని ఆదేశించారు. గత నెల 16వ తేదీన శాసనసభ వేదికగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 22-ఎ సమస్యల పరిష్కారానికి ఇచ్చిన హామీలకు అనుగుణంగా సహచర మంత్రులతో చర్చించి22ఎ తో ముడిపడి ఉన్న 10 నుంచి 12 సమస్యలను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. శాసనసభ లో ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన 24 గంటల్లోనే 22-ఎ సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశాం.ఆ తర్వాత జి.ఓ 118 మరియు జి.ఓ 76లకు అనుగుణంగా స్పష్టమైన మెమోలను జారీ చేశాం. 22-ఎ జాబితాలో ఉన్నప్పటికీ జిహెచ్ఎంసీ, హెచ్ఎండిఎ, డిటిసిపి, మున్సిపల్ అనుమతులు కలిగిన ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇస్తూ ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చాం. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న అర్బన్ ల్యాండ్ సీలింగ్ దరఖాస్తుల పరిష్కారానికి స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేశాం. ఆ క్రమంలోనే తాజాగా నాలా ప్రక్రియ పూర్తికాని పట్టా భూముల సమస్యకు పరిష్కారం చూపుతూ మెమో జారీ చేశామని వెల్లడించారు.

ముమ్ముందు ఆర్థిక సవాళ్లు తప్పదు

అంతా బాగుందనుకుంటే ప్రమాదమే
ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి
ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి
ప్రపంచ దేశాల మధ్య విభేదాలు తప్పవు
ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

న్యూఢిల్లీ, అక్టోబర్ 03 : ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. ప్రపంచ దేశాల మధ్య విభేదాలు, వాణిజ్య ఆంక్షలు, సరఫరా సమస్యలు, సాంకేతిక మార్పులు, వాతావరణ మార్పులు ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయని చెప్పారు. ఈ పరిస్థితుల్లో ఆర్థిక ముప్పుల విషయంలో ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కోవిడ్ తర్వాత ప్రపంచం ఎన్నో ఆర్థిక, ఇతర సంక్షోభాలను ఎదుర్కొందని మల్హోత్రా తెలిపారు. అయినా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వాటిని తట్టుకుని నిలబడిందన్నారు. భారత్‌లోనూ చాలాకాలంగా ఆర్థిక పరిస్థితులు స్థిరంగా ఉన్నాయని చెప్పారు. అయితే ఇదే స్థిరత్వం మరో సమస్యకు దారి తీయొచ్చని ఆయన హెచ్చరించారు. చాలా కాలం ఎలాంటి పెద్ద సంక్షోభం రాకపోతే గతంలో ఎదురైన సమస్యలను ప్రజలు, సంస్థలు మర్చిపోతారని అన్నారు. దీంతో ఎక్కువ రిస్క్ తీసుకోవడం, భారీగా అప్పులు చేయడం పెరిగే అవకాశం ఉందని చెప్పారు. బ్యాంకింగ్, ఆర్థిక రంగాల్లో సమస్యలు ఒక్కసారిగా బయటపడే అవకాశం ఉందని మల్హోత్రా తెలిపారు. అయితే వాటిని పూర్తిగా పరిష్కరించడానికి మాత్రం చాలా సమయం పడుతుందని చెప్పారు. అందుకే పరిస్థితులు బాగున్న సమయంలోనే జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను గతంలో నడిపించిన విధానాల్లో ఇప్పుడు మార్పులు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. దేశాల మధ్య రాజకీయ, ఆర్థిక విభేదాలు పెరుగుతు న్నా యని చెప్పారు. వాణిజ్య ఆంక్షలు, సరఫరా అంతరాయాలు కూడా తరచూ ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ మార్పులన్నీ ఒకదానితో ఒకటి కలిసి ప్రభావం చూపుతున్నాయని మల్హోత్రా అన్నారు. అందువల్ల కేంద్ర బ్యాంకులు కేవలం ద్రవ్యోల్బణం, ఆర్థిక స్థిరత్వంపైనే దృష్టి పెట్టకుండా ప్రపంచ పరిణామాలను కూడా గమనించాలని సూచించారు.

కామన్ పాస్‌తో సులభ ప్రయాణం

ప్రయాణికుల సౌకర్యమే లక్ష్యం..
మెట్రో--ఆర్టీసీ అనుసంధానానికి శ్రీకారం
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి
మెట్రో, ఆర్టీసీలో ప్రయాణించిన భట్టి, పొన్నం
బస్సులోనూ ప్రయాణికులతో భట్టి ముచ్చట
ప్రజా రవాణాను బలోపేతం చేస్తాం: పొన్నం

హైదరాబాద్, అక్టోబర్ 03 :హైదరాబాద్ నగర ప్రజా రవాణా వ్యవస్థను మరింత సౌకర్యవంతంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. మెట్రో రైలు, టీజీఎస్‌ఆర్టీసీ బస్సు సేవలను అనుసంధానం చేస్తూ ప్రవేశపెట్టిన ఆర్టీసీ--మెట్రో కామన్ పాస్ ద్వారా ప్రయాణికులకు ఒకే పాస్‌తో మరింత సులభంగా గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం కల్పించింది. ఈ సౌకర్యం అమలు తీరును స్వయంగా పరిశీలించేందుకు ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క మెట్రో రైలు, ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. బేగంపేట మెట్రో స్టేషన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అజారుద్దీన్, ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు గణేష్, నవీన్ యాదవ్, అధికారులు కామన్ పాస్‌తో మెట్రోలో ప్రయాణించారు.ఉప ముఖ్యమంత్రి పలువురు ప్రయాణికులతో నేరుగా మాట్లాడి కామన్ పాస్ వినియోగం ఎలా ఉంది? మెట్రో నుంచి బస్సుకు మారే సమయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? ప్రయాణం సులభమైందా? వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. కామన్ పాస్ తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని పలువురు ప్రయాణికులు భట్టికి తెలిపారు. మెట్రోలో ప్రయాణించిన అనంతరం గమ్యస్థానానికి చేరుకునేందుకు ఆర్టీసీ బస్సు సేవలు అందుబాటులో ఉండటం వల్ల సమయం ఆదా అవుతోందని చెప్పారు. ప్రత్యేకంగా మరో టికెట్ తీసుకోవాల్సిన అవసరం లేకపోవడం సౌకర్యంగా ఉందన్నారు. మెట్రో నుంచి దిగిన తర్వాత ఏ బస్సు ఎక్కాలి, ఏ మార్గంలో వెళ్లాలి అనే విషయంలో గతంలో ఎదురయ్యే అయోమయం కూడా తగ్గిందని ప్రయాణికులు వివరించారు. ప్రజా రవాణా వ్యవస్థలో మెట్రో--ఆర్టీసీ సేవలను అనుసంధానం చేయడం వల్ల రోజువారీ ప్రయాణికులకు ప్రయోజనం కలుగుతోందని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి భట్టి విక్రమార్క సహచర మంత్రులతో కలిసి టీజీఎస్‌ఆర్టీసీ బస్సులో సెక్రటేరియట్ వరకు ప్రయాణించారు. బస్సులోనూ ప్రయాణికులతో ముచ్చటిస్తూ కామన్ పాస్ వినియోగం, ప్రయాణ సౌకర్యం, మెట్రో--బస్సు అనుసంధానంపై వారి అభిప్రాయాలను తెలుసుకు న్నారు. ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్ విధానం ప్రయా ణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఒకే పాస్‌తో మెట్రో, ఆర్టీసీ బస్సులను సమన్వయంతో వినియోగించుకునే అవకాశం ఉం డటంతో ప్రయాణికులకు గమ్యస్థానానికి చేరుకునే సమయంలో ఎదురయ్యే ఇబ్బందులు, అయో మయం తగ్గుతాయని తెలిపారు. మెట్రోలో ప్రయా ణిస్తున్న మహిళలు, ఇతర ప్రయాణికులతో మాట్లాడగా కామన్ పాస్ విధానం సౌకర్యవం తం గా ఉందని వారు చెప్పారని భట్టి పేర్కొన్నారు. మెట్రో నుంచి దిగిన తర్వాత తమ ఇల్లు, కార్యాల యం లేదా ఇతర గమ్యస్థానాలకు చేరుకునేందుకు ఆర్టీసీ బస్సు సేవలు అందుబాటులో ఉండటం వల్ల ప్రయాణం మరింత సులభతరం అవుతుందని అన్నారు. ప్రజా రవాణాలోని వివిధ మార్గాలను ఒక దానితో ఒకటి అనుసంధానం చేసి ప్రయాణికులకు 'సీమ్‌లెస్' ప్రయాణ అనుభూతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని భట్టి తెలిపారు. ప్రస్తుతం మెట్రో--ఆర్టీసీ సేవలను అనుసంధానం చేశామని, భవిష్యత్తులో ఆటోలు, ఊబర్ వంటి ఇతర రవాణా సేవలను కూడా అనుసంధానం చేసే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోందని చెప్పారు. ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని కామన్ పాస్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిన ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు భట్టి కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లో ప్రజా రవాణా వ్యవస్థనుమరింత సౌకర్యవంతంగా, సమర్థవంతంగా మార్చే లక్ష్యంతో ఆర్టీసీ--మెట్రో కామన్ పాస్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఒకే పాస్‌తో ఆర్టీసీ, మెట్రో సేవలను వినియోగిం చుకునే అవకాశం ఉండటంతో ప్రయాణికులకు సమయం, శ్రమతో పాటు ఖర్చు కూడా ఆదా అవు తుందన్నారు. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు ప్రజా రవాణాను బలోపేతం చేయడం ముఖ్యమైన పరిష్కారమని పేర్కొన్నారు. ప్రజలను వ్యక్తిగత వాహనాల నుంచి ప్రజా రవాణా వైపు ఆక ర్షించాలంటే ఆర్టీసీ, మెట్రో సేవలను సమన్వ యంతో,సౌకర్యవంతంగా అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల ప్రయాణ భారాన్ని తగ్గించేం దుకు డైలీ పాస్, మంత్లీ పాస్‌తో పాటు కామన్ పాస్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ప్రయాణికుల నుంచి వచ్చే ఫీడ్‌బ్యాక్‌ను పరిగణనలోకి తీసుకుని కామన్ పాస్ సేవలను మరింత మెరుగుపరుస్తామని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

బీసీ రిజర్వేషన్లపై మాట్లాడే హక్కు వైసీపీకి లేదు

- **వైసీపీపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఫైర్**

అమరావతి,అక్టోబర్03:వైసీపీపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై మా ట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని ఆయన ధ్వజమెత్తారు. శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే గోవిందరావుతో కలిసి 'పల్లె పండుగ 3.0' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... బీసీలకు రాజ్యాధికారం దక్కకూడదనే ఉద్దేశంతోనే గతంలో వైసీపీ ప్రభుత్వం రిజర్వేషన్లను అడ్డుకుందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కోటాపై గతంలో కోర్టు తీర్పు ఇస్తే, దానిపై అప్పటి జగన్ ప్రభుత్వం ఎందుకు పోరాడలేదని ఆయన ప్రశ్నించారు. బీసీలకు వైసీపీ తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలు కోసం సుప్రీంకోర్టులో పోరాటం చేస్తోందని తెలిపారు. గతంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిందే తెలుగుదేశం పార్టీ అని గుర్తుచేశారు. బీసీలు ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే టీడీపీ లక్ష్యమని స్పష్టం చేశారు. టీడీపీకి బీసీలే వెన్నెముక అని, తమది బీసీల పార్టీ అని అన్నారు. జగన్ అండ్ కో ఆటలు ఇకపై చెల్లవని హెచ్చరించారు.

హుజూర్‌నగర్ నుంచే పోటీ చేస్తా

తుంగతుర్తి నియోజకవర్గానికి మారను
మారుతున్నాననే వదంతులు నమ్మొద్దు
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ

హైదరాబాద్, అక్టోబర్ 03 : తెలంగాణ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తన రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. వచ్చే ఎన్నికల్లో తాను హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానని ఆయన స్పష్టం చేశారు. డీలిమిటేషన్ తర్వాత తుంగతుర్తికి మారవచ్చంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. ప్రస్తుతం ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈరోజు హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి... తన నియోజకవర్గం మార్పుపై వస్తున్న వదంతులను ఎవరూ నమ్మవద్దని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తన స్వగ్రామం తాటిపాములలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, అంతమాత్రాన అక్కడి నుంచి పోటీ చేస్తాననడం అవాస్తవమని తెలిపారు. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులపై కూడా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రాజెక్టులోని మూడు బ్యారేజీల పునరుద్ధరణలో డిజైన్‌కు సంబంధించిన లోపాలుంటే, ఆ ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. అయితే, నిర్మాణ ఏజెన్సీల పరిధిలోకి వచ్చే సమస్యలు ఏవైనా ఉంటే, వాటిని ఆయా సంస్థలే సొంత ఖర్చుతో సరిచేయాల్సి ఉంటుందని ఆయన వివరించారు.

రాష్ట్ర బీసీ కమిషన్ సమావేశం

హైదరాబాద్,అక్టోబర్ 03: రాష్ట్ర బీసీ కమిషన్ సమావేశం శనివారం మధ్యాహ్నం 1:30 గం॥లకు ఖైరతాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో ఛైర్మన్ జి. నిరంజన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, డా. బాలలక్ష్మి రంగు మరియు కమిషన్ మెంబర్ సెక్రెటరీ బి. బాల మాయ దేవి, ఐ.ఎ.ఎస్., పాల్గొన్నారు. సమావేశానికి ముందు బీసీ కమిషన్, సిసిఎలఎ కార్యదర్శి టి.వెంకట్‌తో తొలగించిన కులాల పేరుపై జారీ చేయబడ్డ 2123 కుల సర్టిఫికేట్ల విషయమై వివరణ కోరడం జరిగింది. 2 నెలల లోపు వీటిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకొని, 3 నెలల లోపు జారీ చేసిన కుల ధృవీకరణ పత్రాలు రద్దు చేయాలని ఆదేశించడం జరిగింది. వెంటనే ఈ కులాలకు కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయకుండా ఆపుదల చేయాలని ఆదేశించడం జరిగింది. పంబాల కులాల సర్టిఫికేట్ల విషయమై ఆ సర్టిఫికేట్లు జారీ చేసిన ప్రదేశాలకు సంబంధించిన 6 గురు తహశీల్దార్‌లతో కూడా కమిషన్ సమావేశం జరిపి పంబాల కులస్తుల వివరాలను రికార్డు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఫర్హీన్ షేక్ - హాత్‌నూర మండల్, సంగారెడ్డి జిల్లా, సి.హెచ్.రాజా నరేందర్ గౌడ్ - బాన్సు వాడ మండలం, కామారెడ్డి జిల్లా, టి.రజని కుమారి - రామాయంపేట్ మండలం, మెదక్ జిల్లా, టి.విజయలక్ష్మి - పర్కాల్ మండలం, హనుమకొండ జిల్లా, ఎం.డి.మన్సూర్ అలీ సిద్దిఖి - మనోపాడ్ మండలం, జోగులాంబ గద్వాల్ జిల్లా, కె.సవాయ్ సింగ్ - బిర్కూర్ మండలం, కామారెడ్డి జిల్లా వారు పాల్గొన్నారు రాష్ట్రంలో బీసీ రక్షణ చట్టాన్ని అమలు చేయాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని బీసీ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. నిజామాబాద్ జిల్లాలో విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీస్ ద్వారా కొన్ని కులాల వారిని బహిష్కరణ చేయడాన్ని కమిషన్ తీవ్రంగా పరిగణించింది. ఈ నెల 7వ తేదిన కమిషన్ నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీసులో ఆ జిల్లాలో ఇటువంటి వేధింపులకు గురవుతున్న వారితో సమావేశం కావాలని నిర్ణయించింది. ఆ తర్వాత జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ మరియు ఇతర పోలీస్ అధికారులు మరియు బీసీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన అధికారులతో సమావేశమై ఈ జాడ్యాన్ని అరికట్టే విషయమై చర్చించాలని నిర్ణయించింది. ఇటీవల లొద్ద కులస్థుల సామాజిక, విద్య, ఆర్థిక స్థితిగతులను ప్రత్యక్షంగా పరిశీలించడానికి కామారెడ్డి, సంగారెడ్డి మరియు మెదక్ జిల్లాలలో జరిపిన పర్యటనను కమిషన్ సమీక్షించింది. సదరు కులస్థుల స్థితిగతుల అధ్యయనానికై సెస్ సంస్థ ద్వారా ప్రత్యేక సర్వే చేయించాలని కమిషన్ నిర్ణయించింది. ఒక విద్యార్థినికి సంబంధించిన అడ్మిషన్ విషయంలో ఆ విద్యార్థి తెలంగాణకు చెందిన విద్యార్థి అయినా, పుట్టి పెరిగింది ఇక్కడే అయినా, 10వ తరగతి వరకు ఇక్కడే చదివినా, ఆ తర్వాత ఇంటర్మీడియట్ బయట ప్రాంతాలలో చదివినందున ఆ విద్యార్థి స్థానిక విద్యార్థి కాదు అని సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పును చర్చించిన కమిషన్ ఈ విషయమై తెలంగాణ విభజన సమయంలో జారీ చేయబడ్డ ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో సవరణ తీసుకురావాలనే అవసరం ఉందని పేర్కొంటూ తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మాణం చేయడం జరిగింది.

విద్యార్థిని అభినందించిన సంక్షేమ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

హైదరాబాద్, అక్టోబర్ 03 : సంకల్పం.. క్రమశిక్షణ.. పట్టుదల ఉంటే ఎంతటి ఎత్తయిన లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని తెలంగాణ గిరిజన గురుకుల విద్యార్థి ఇస్లావత్ బన్నీ నిరూపించారు. హిమాచల్‌ప్రదేశ్‌లోని 6,027 మీటర్ల (19,774 అడుగుల) ఎత్తైన మౌంట్ తరంగ్-2 శిఖరాన్ని అధిరోహించి చారిత్రక ఘనత సాధించారు. తెలంగాణగిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల), కామారెడ్డిలో బీకాం చివరి సంవత్సరం చదువుతున్న బన్నీ ఈ నెల 22న అధిరోహించారు. సెప్టెంబరు 30న తిరిగి తిరిగి సురక్షితంగా వచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో శనివారం సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ..బన్నీని శాలువాతో సత్కరించి అభినందించారు. విద్యార్థి సాధించిన ఘనతను మంత్రి ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "బన్నీ సాధించిన విజయం ఒక్క విద్యార్థి విజయమే కాదు.. తెలంగాణలోని ప్రతి గురుకుల విద్యార్థికి స్ఫూర్తినిచ్చే ఘనత. చదువుతో పాటు క్రీడలు, సాహస క్రీడలు, ఇతర రంగాల్లోనూ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవాలి. లక్ష్యం ఎంత ఎత్తులో ఉన్నా దాన్ని చేరుకోవాలనే పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధన ఉంటే విజయాన్ని సాధించవచ్చు" అని అన్నారు. "ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పుడు వెనక్కి తగ్గకుండా ముందుకు సాగడమే నిజమైన క్రీడాస్ఫూర్తి. గెలుపు మాత్రమే కాదు.. సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే మనస్తత్వాన్ని కూడా క్రీడలు, సాహస కార్యక్రమాలు పెంపొందిస్తాయి. బన్నీ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది గురుకుల విద్యార్థులు క్రీడలు, సాహస రంగాల్లో ముందుకు రావాలి" అని మంత్రి ఆకాంక్షించారు. గిరిజన విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం, గురుకుల సంస్థలు అవసరమైన ప్రోత్సాహాన్ని అందిస్తాయని మంత్రి తెలిపారు.

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

సంపాదకీయం

కాలుష్యానికి కారణమెవరు!?

ఢిల్లీ పేరు చెప్పగానే నేటి కాలంలో టక్కున గుర్తుకు వచ్చేది కాలుష్యం. కొన్ని ఏళ్లుగా ఢిల్లీని శాసిస్తున్నది ఈ కాలుష్య మహమ్మారి. రాత్రి పగలు అనే తేడా లేకుండా ఎప్పుడు చుసిన కాలుచయం విరజిమ్ము తూనే ఉంది. మరి ఈ కాలుష్యం ఇంతలా పెరిగిపోవడానికి కారణమెవరు?. ఎందుకు ఇంతలా రోజురోజుకి పెరుగుతుంది? అంటే దీనికి ఎక్కడా సమాధానం లేకుండా పోయింది. చేతులుకాలాక ఆకులు పట్టుకు న్నట్లు.. ఇప్పుడు చర్యలు చేపడితే ఎం లాభం? నిజంగా దీనికి నిజమైన సమాధానం చెప్పలేక అధికారులు చేతులెత్తేస్తున్నారు. ప్రతి ఏటా ఢిల్లీ ప్రభుత్వం కాలుష్యాన్ని నియంత్రించే చర్యలు కొన్ని ప్రకటిస్తుంది. శీతాకాలంలో పాలకులకు ఇది ఒక క్రమం తప్పలేని ఎజెండా. సోమవారం కూడా మళ్ళీ అదే జరిగింది. పలురకాల నిర్మాణాలమీద నిషేధం విధించారు, కార్యాలయ వేళల్లో మార్పు చేర్పులు ప్రకటించారు, ఆఫీసులకు వచ్చిపనిచేసే సిబ్బందిలో సగంమందిని ఇంటినుంచి పనిచేయాలం టున్నారు, నగరం బయట రిజిస్టరయిన వాహనాల నగర ప్రవేశాన్ని అడ్డుకుంటున్నారు, పార్కింగ్ చార్జీలు కూడా పెంచారు. ఈ జాబితాలో ఏవి ఎప్పటినుంచి అమల్లోకి రాబోతున్నాయన్నది అటుం చితే, శీతాకాలం ప్రవేశం వరకూ ఇష్టారాజ్యంగా సాగినవన్నీ, ఇప్పుడు అత్యంత ప్రమాదకరమైనవిగా తోచడం, పరిణమించడం విశేషం. ఇప్పటిచలి తాత్కాలికమేనని, అల్పపీడన ప్రభావం తగ్గితే పరిస్థితిలో కాస్తంత మార్పు రావచ్చని అంటున్నప్ప టికీ, కాస్తంత అటూఇటూగా ఈ సంక్షోభం ఏటా ఎదుర్కోక తప్పనిదే. నిర్మాణాలు, కూల్చివేతలమీద పూర్తిస్థాయి నిషేధాన్ని అటుంచితే, ఇప్పటికే అమలులో ఉన్న 'నో ఫ్యూయల్--నో పీయూసీ' విధానాన్ని మరింత కఠినంగా అమలు చేస్తారట. ఆటోమేటిక్ నంబర్‌ప్లేట్ రికగ్నేషన్ కెమెరాలు ఉన్న ఐదువందల పెట్రోల్ బంకుల్లో పాతవాహనాలమీద విరుచుకుపడతారట. రెండున్నర లక్షలవాహ నాలకు ఫిట్‌నెస్ పరీక్షలు చేయబోతున్నట్టు, ఉన్న ఐదువేల ఎలక్ట్రిక్ బస్సులకు మరో నూటయాభై బస్సులను చేర్చి ప్రజారవాణాను మెరుగుపరచనున్నట్టు ప్రభుత్వం చెబుతోంది. పార్కింగ్ ఫీజులను భారీగా పెంచితే, ప్రజలు విధిగా ప్రజారవాణావైపు పరుగు లు తీస్తారని అది బలంగా నమ్ముతున్నట్టు కనిపిస్తోం ది. ప్రజలు నిజంగానే పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు మీదే ఆధారపడితే, ఢిల్లీలో ఉన్న ఆ వ్యవస్థ ఏమాత్రం సరిపోదు. పద్నాలుగువేల బస్సులు అవసరమైన చోట సగం మాత్రమే ఉన్నాయి, నగరంలోని మొత్తం ప్రయాణికుల్లో ఐదుశాతం జనాభాను మాత్రమే మెట్రో తీసుకుపోతోంది. ఇక, వెచ్చదనంకోసం ప్రజలు చెత్తనీ, బొగ్గూకట్టెలూ కాల్చకుండా నిరోధించ డానికి తాత్కాలికంగా విద్యుత్ హీటింగ్ స్పాట్‌లు ఏర్పాటు చేస్తే ప్రజలంతా అక్కడికే వెళ్ళి చలికాచుకుంటారని కూడా ప్రభుత్వం నమ్మకం. కాలుష్యకాలం కమ్ము కొచ్చినప్పుడు, బాణాసంచా వినియోగం కూడా ఒక పెద్దసమస్యగా, వివాదంగా మారడం ఏటా ఉన్నదే. టపాసుల వాడకంమీద ఆంక్షలు విధించాలంటూ దాఖలైన పిటిషన్‌మీద సుప్రీంకోర్టు బుధవారం తన అభిప్రాయాన్ని ప్రకటి స్తూ, పూర్తి నిషేధానికి తాను అనుకూలం కాదని, అలాగని, రోజంతా కాల్చడానికి ఒప్పుకోనని వ్యాఖ్యా నించింది. కొన్ని రకాల టపాసుల తయారీకి కూడా ఇకపై వీలు కలగబోతోంది. దీపావళినాడు బాణాసం చా కాల్చే విషయంలో సుప్రీంకోర్టు వైఖరిలో ఇటీవల పెనుమార్పు వచ్చిన విషయం తెలిసిందే. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఏలుబడిలో ఉన్నంతకాలం ఢిల్లీలో టపాసులమీద నిషేధం అమలైంది. మొదట్లో బేరియం లవణాలు లేని టపాసుల తయారీకి అనుమతించినప్పటికీ, ఆ మినహాయింపు కూడా దుర్వినియోగం కావడంతో పూర్తి నిషేధం అమలైం ది. పాలకుల, న్యాయస్థానాల చొరవవల్ల, పెరిగిన కాలుష్యభయం వల్ల ఢిల్లీ వాసుల్లో కూడా టపాసుల మీద మోజు తగ్గింది. విపక్షంలో ఉండగా, ఈ నిషేధాన్ని తప్పుబడుతూ వచ్చిన బీజేపీ ఢిల్లీలో తాను అధికారంలోకి రాగానే టపాసులపై సర్వోన్నత న్యా యస్థానంతోనే సరే కానివ్వండని అనిపించు కుంది. పొరుగురాష్ట్రాల్లో పంటవ్యర్థాలను తగలబెట్టడం కూడా ఢిల్లీ కాలుష్యానికి ఒక బలమైన కారణం కనుక, పరిస్థితిలో మార్పు వస్తున్నా ఈ మారు కూడా ఆ ప్రభావాన్ని కాదనలేం. ఇప్పుడు ఢిల్లీ ప్రభు త్వం ప్రకటించిన ప్రణాళికలో అనేకం గతకాలంలో నూ అమలు జరిగినవే. గద్దెమీద ఎవరున్నా ఈ తక్షణ ఉపశమన చర్యలనే మహాద్భుతమైనవిగా అభివర్ణించుకోవడం సహజం. గ్యాస్ చాంబర్‌లాగా తయారైన ఢిల్లీలో వాయురూపంలో ఉన్న విషాన్ని దిగమింగుతున్న సామా న్యులకు ఏటా వచ్చే ఈ ఆపదనుంచి విముక్తి ఎప్పుడో తెలియడం లేదు. అంటే ఈ ప్రశ్నకు సమాధానం దొరకని పరిస్థితి. ఇప్పటికైనా ఓ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటూ కొన్ని కఠినమైన నిర్ణయాలు అమలు చేస్తూ ఢిల్లీలో పేరుకుపోయిన కాలుష్య మహమ్మారిని పారద్రోలవచ్చు. ఆ దిశగా అధికారులు పాలకులు ఆచరణలో పెట్టి ఢిల్లీని కాపాడాలని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. లేదంటే మ్మున్ముందు మరింత ప్రాణాంతకంగా మరోచ్చునని సూచిస్తున్నారు.

విద్యార్థుల ఆందోళనలు ఉద్రిక్తం

- దేశవ్యాప్తంగా విస్తరించిన నిరసనలు -
- బడ్జెట్ కోతలపై హైస్కూల్ విద్యార్థుల ఆగ్రహం
- దేశవ్యాప్తంగా విస్తరించిన నిరసనలు
- బడ్జెట్ కోతలపై హైస్కూల్ విద్యార్థుల ఆగ్రహం

న్యూఢిల్లీ, అక్టోబర్ 03 : పాఠశాలల దుస్థితిపై ఫ్రాన్స్‌లో హైస్కూల్ విద్యార్థులు చేస్తున్న ఆందోళనలు ఉద్రిక్తంగా మారాయి. గత రెండు రోజుల్లో పోలీసులు బలప్రయోగం చేశారు. మూడు వేలకు మందికి పైగా విద్యార్థులు, అదుపులోకి తీసుకున్నారు. గురువారం ఒక్కరోజే 1,949 మంది నిర్బంధానికి గురయ్యారు. శుక్రవారం నాటికి సుమారు 400 పాఠశాలలు మూతపడ్డాయి. విద్యార్థులపై మాక్రాన్ ప్రభుత్వం విరుచుకుపడింది. బాష్పవాయువు గోళాలు, లాఠీచార్జీలతో అణిచేస్తుంది. దీంతో ఆగ్రహించిన విద్యార్థులు పారిస్ నగరంలో పలు వాహనాలకు నిప్పు పెట్టారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో మంత్రులు పర్యటనలు రద్దు చేసుకున్నారు. సెప్టెంబర్ మధ్యలో పారిస్ శివారు లిసేల్లో (15-18 ఏళ్ల విద్యార్థులు చదివే ఉన్నత మాధ్యమిక పాఠశాలలు) చిన్నగా మొదలైన నిరసనలు, సామాజిక మాధ్యమాల ద్వారా దేశమంతటా వ్యాపించాయి. దేశంలోని 3,700 లిసేల్లో 1,027 ప్రభావితమయ్యాయని విద్యా మంత్రిత్వ శాఖ తెలిపింది. 30 విశ్వవిద్యాలయ క్యాంపస్‌లలోనూ దిగ్బంధంచారు. అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ప్రభుత్వం ప్రతిపాదించిన బడ్జెట్ కోతలపై ప్రభుత్వ ఉద్యోగులు వ్యతిరేకిస్తూ వారు ఉద్యమంలో భాగమయ్యారు. ఉపాధ్యాయులను నియమించాలని, నూతన స్కూల్ భవనాలు నిర్మించాలని, మౌళిక సదుపాయాలు కల్పించాలని, బడ్జెట్‌లో నిధులు పెంచాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే, ఉపాధ్యాయులు, సిబ్బంది తమ జీతాలు పెంచాలని ఆందోళనలు చేస్తున్నారు. అయితే. విద్యార్థులను వామపక్షాలు రెచ్చగొడుతున్నాయని మంత్రి లారెంజ్ నూనెజ్ విమర్శించారు. ఎల్ఎఫ్ఐ పార్టీ అధ్యక్షులు మంత్రి వ్యాఖ్యలను ఖండించారు. ప్రభుత్వం రాజకీయాలు మాని విద్యార్థుల సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. పొరుగున ఉన్న బెల్జియంలోనూ విద్యార్థుల నిరసనలు వెల్లువెత్తడం గమనార్హం.

'బండ'' బాదుడు

హైదరాబాద్, అక్టోబర్ 03 : ఇప్పట్లో ఎన్నికలేమీ లేవు. ఉంటే ఆచితూచి అడుగేసేదేమో! అదను చూసి దెబ్బకొట్టింది. పదో, ఇరవయ్యో కాదు, వాణిజ్య సిలిండర్‌పై ఏకంగా రూ.69 పెంచి చిరు వ్యాపారులను మోడీ సర్కార్ బండ బాదుడు బాదింది. పండగ సీజన్ వేళ ఈ పెంపు వినియోగదారుల జేబులకూ చిల్లే. ఇంట్లో వంట చేసుకోవాలన్నా పప్పు, నూనె, ఉప్పు, చక్కెర, కూరగాయల, వంట గ్యాస్ ధరలు సామాన్యుడి బడ్జెట్‌ను తలకిందులు చేస్తున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలైతే దిగిరా నంటున్నాయి. ఆదాయం పెరగకున్నా ఖర్చులు మాత్రం రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో ఉపశమనం కలిగే చర్యలు చేపట్టాల్సిన కేంద్రం మరోసారి గ్యాస్ భారం మోపడం అన్యాయం. మొన్నటివరకు రూ.2,996 ఉన్న సిలిండర్ ధర అక్టోబర్ ఒకటి నుంచి రూ.3,065కు చేరింది. ఈ పెంపు సామాన్యుల కంచంలోని ఆహారంపై తీవ్ర ప్రభావం చూపనుంది. టీ కొట్టులో చాయ్ రూ.15. టిఫిన్ తినాలంటే కనీసం రూ.40. కాస్త పేరున్న హోటల్‌లో అడుగు పెడితే ఇవే ధరలు రూ.25-80 దాటుతాయి. స్టార్ హోటల్స్‌లో నైతే వేరే చెప్పక్కర్లేదు. పెంపు నేపథ్యంలో ఇవే ధరలు మరింత ప్రియం కానున్నాయి. వాణిజ్యగ్యాస్‌ను పెద్ద కంపెనీలు మాత్రమే కాకుండా టీ దుకాణాలు, టిఫిన్ సెంటర్లు, చిన్న హోటళ్లు, బేకరీలు, క్యాంటీన్లు, క్యాటరింగ్ సంస్థలు కూడా ఉపయోగి స్తున్నాయి. సిలిండర్ ధర పెరిగితే ఆ భారాన్ని వ్యాపారులు పూర్తిగా భరించ డానికి సిద్ధపడరు. టిఫిన్, టీ, భోజనం ధరలను పెంచడం ద్వారా వినియోగదారుడిపైనే వేస్తారు.మోడీ మొదటి దఫా అధికారంలోకి వచ్చిన 2014లో పందొమ్మిది కిలోల వాణిజ్య సిలిండర్ ధర సుమారు రూ.1,541 ఉండగా, ఇప్పుడది దాదాపు రెట్టింపైంది. ఒక్కో పెంపు చిన్నదిగా కనిపించినా కాలక్రమేణా ఈ భారం తడిసి మోపెడైంది. ఇది చిన్న వ్యాపారాల నిర్వహణ ఖర్చులను, చివరికి సామాన్య కుటుంబాల ఖర్చులను పెంచుతోంది. దీనికి అంతర్జాతీయ మార్కెట్ ధరలు, దిగుమతి వ్యయం, రవాణా ఖర్చులు, సరఫరా సమస్యల

కారణంగానే ధరలు పెరుగుతున్నాయని కేంద్రం చెబుతోంది. పశ్చిమాసియా ఉద్రిక్తతలు, హార్ముజ్ జలసంధి సంక్షోభం అంతర్జాతీయ ఎల్‌పీజీ ధరలను ప్రభావితం చేస్తున్నది నిజమే. కానీ ధరలు పెరిగినప్పుడు ఆ భారాన్ని ప్రజలపై వేయడం ఎంతవరకు సమంజసం? ధరలు తగ్గినప్పుడు అదే వేగంతో ప్రయోజనం ప్రజలకు ఎందుకు చేరడం లేదు? ఒక సిలిండర్ ధరలో దిగుమతి వ్యయం, పన్నులు, రవాణా, మార్జిన్ల వాటా ఎంతన్నది ఎవరికీ తెలియదు. అంతర్జాతీయ ధరలను ప్రభుత్వం నియంత్రించ లేకపోయినా, ఆ భారాన్ని ప్రజలపై ఎంతవరకు మోపాలన్నది మాత్రం ప్రభుత్వ విధాన నిర్ణయమే. దాన్ని విస్మరించిన ఫలితమే కదా ఈ భారం. ధరల పెరుగుదలకు అంతర్జాతీయ పరిస్థితులు మాత్రమే కారణం కాదు. దేశంలో ఇంధన దిగుమతులు ఎలా నిర్వ హించాలి, ఏ దేశాలపై ఎంత ఆధారపడాలి, పన్నులు, ధరల విధానాన్ని ఎలా అమలు చేయాలన్నది కూడా కేంద్రం తీసుకునే విధాన నిర్ణయాలపైనే ఆధారపడి ఉంటుంది.చౌకైన వనరులు అందుబాటులో ఉన్నప్పటికీ ఖరీదైన ప్రత్యామ్నా యాలపై ఆధారపడాల్సి వస్తే ఆ అదనపు వ్యయం చివరికి ప్రజలపైనే పడుతుంది. అందుకే ప్రతి ధర పెంపును అంత ర్జాతీయ మార్కెట్ ముడిపెట్టి తమ బాధ్యత నుంచి తప్పించుకోవడం సరికాదు. ఇంధన దిగుమతుల విషయంలో కేంద్రం అనుసరిస్తున్న మార్గంపైనా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యం లో భారత ఎల్‌పీజీ దిగుమతుల్లో అమెరికా వాటా 2025 సెప్టెంబర్-2026 ఫిబ్రవరి మధ్య 7.9 శాతం ఉండగా, 2026 మార్చి-ఆగస్టు మధ్య 53 శాతానికి పెరిగింది. అమెరికా నుంచి దిగుమతులు పెరగడం ధరలు, సరఫరా, భవిష్యత్ ఇంధన భద్రతపై ప్రభావం చూపే అంశంగా మారుతోంది. ఒకే దేశంపై ఎక్కువగా ఆధారపడకుండా దిగుమతులను విభిన్నీకరించాల్సిన అవసరం ఉంది. భారత్ గతంలో రష్యా నుంచి డిస్కౌంట్ ధరలకు ముడి చమురు కొనుగోలు చేసి గణనీయంగా ఆదా చేసింది. రష్యా నుంచి కొనుగోళ్లు తగ్గి ఖరీదైన ప్రత్యామ్నాయాలపై ఆధారపడాల్సి వస్తే ఆ అదనపు ఖర్చు కూడా రవాణా, సరుకులు, ఆహార ధరల రూపంలో ప్రజలపైనే పడుతుంది. అమెరికాతో దౌత్య సంబంధాలు ఒక అంశం అయితే, దేశ ఇంధన భద్రత, ప్రజల కొనుగోలు శక్తి మరో అంశం. ఇంధన విధానానికి ప్రమాణం ఏ అగ్రరాజ్యాన్ని సంతృప్తిపర చడం కాకుండా, భారత్‌కు చౌకగా, భద్రంగా, నిరంతరంగా ఇంధనం లభించడమే కావాలి. అందుకే రష్యా, ఇరాన్, గల్ఫ్ దేశాలు సహా ఎక్కడి నుంచి ప్రయోజనకరంగా ఇంధనం లభిస్తే అక్కడి నుంచి కొనుగోలు చేసే స్వతంత్ర విధానం అవసరం. వ్యూహాత్మక ఎల్‌పీజీ నిల్వలను పెంచాలి. దేశీయ ఉత్పత్తి, నిల్వ సామర్థ్యాలను విస్తరించాలి. అంతర్జాతీయ ధరలు తగ్గినప్పుడు దాని ప్రయోజనం ప్రజలకు చేరేలా పారదర్శక ధరల విధానం అమలు చేయాలి. కేంద్రం అలా చేయకపోవడం వల్లే పెంచిన ధరల భారాన్ని ప్రతిసారీ సామాన్యులు మోయాల్సి వస్తోంది.

బల్లి పడిన నీరు తాగిన 12 మంది కార్మికులు.. కాసేపటికే వింత ప్రవర్తన..

హైదరాబాద్,అక్టోబర్03: ఆ ఫ్యాక్టరీలో రోజూ కార్మికులంతా ఒకే నీటి ట్యాంక్ నుంచి తాగునీటిని వినియోగించేవారు. అయితే అదే ట్యాంక్‌లో బల్లి పడి మృతి చెందిన విషయం ఎవరికీ తెలియకపో వడంతో యథావిధిగా కార్మికులు ఆ నీటినే తాగారు. కొద్దిసేపటికే ఒక్కొక్కరిగా అస్వస్థతకు గురికావడంతో ఫ్యాక్టరీలో ఒక్కసారిగా ఆందోళన నెలకొంది.

వాంతులు, తలనొప్పి, నీరసం వంటి లక్షణాలతో మొత్తం 12 మంది కార్మికులు ఆస్పత్రిలో చేరాల్సి వచ్చింది. వీరిలో ఇద్దరి పరిస్థితి తీవ్రంగా ఉన్నట్లు సమాచారం.ఏపీ--తెలంగాణ సరిహద్దులోని భద్రాద్రి ఐరన్ ఓర్ ఫ్యాక్టరీలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం. ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికుల తాగునీటి అవసరాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నీటి ట్యాంక్‌లోకి బల్లి పడిపోయి మృతి చెందినట్లు గుర్తించారు. అయితే ఈ విషయం కార్మికులకు తెలియకపోవడంతో ఎప్పటిలాగే శుక్రవారం కూడా అదే ట్యాంక్ నుంచి నీటిని తాగినట్లు తెలుస్తోంది.నీరు తాగిన కొంతసేపటికే కార్మికుల్లో ఒక్కొక్కరికి అనారోగ్య లక్షణాలు కనిపించడం ప్రారంభమైంది. కొందరికి వాంతులు, మరికొందరికి తలనొప్పి, తీవ్ర అస్వస్థత వంటి సమస్యలు ఎదురైనట్లు సమాచారం. పరిస్థితి తీవ్రంగా మారడంతో కొందరు కార్మికులు ఫ్యాక్టరీలోనే కుప్పకూలినట్లు తెలుస్తోంది. దీంతో అక్కడి సిబ్బంది వెంటనే అప్రమత్తమై బాధితులను చికిత్స కోసం జగ్గయ్యపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం మొత్తం 12 మంది కార్మికులు జగ్గయ్యపేట ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. బాధితుల్లో బీహార్‌కు చెందిన కార్మికులు కూడా ఉన్నట్లు సమాచారం. వారిలో ఇద్దరి ఆరోగ్య పరిస్థితి తీవ్రంగా ఉండటంతో వైద్యులు ప్రత్యేక శ్రద్ధతో చికి త్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. మిగిలిన కార్మికుల ఆరోగ్య పరిస్థితిని కూడా వైద్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.ముందుజాగ్రత్త చర్యగా మొత్తం 12 మంది కార్మికులను 24 గంటల పాటు వైద్యుల పరిశీలనలో ఉంచినట్లు సమాచారం. వారి ఆరోగ్య పరిస్థితిలో మార్పులను ఎప్పటిక ప్పుడు గమనిస్తూ అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతానికి బాధితులకు కనిపిస్తున్న లక్షణాల ఆధారంగా చికిత్స కొనసాగుతున్నప్పటికీ, అస్వస్థతకు ఖచ్చితమైన కారణాన్ని నిర్ధారిం చాల్సి ఉంది.కార్మికులు అస్వస్థతకు గురికావడానికి నీటి ట్యాంక్‌లో బల్లి పడటమే కారణమా? లేక నీటిలో మరేదైనా కలుషితం జరిగిందా? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. ఇందు కోసం నీటి నమూనాలను పరీక్షించాల్సి ఉంటుంది. పరీక్షల ఫలితాలు వచ్చిన తర్వాతే కార్మికుల అస్వస్థతకు కారణమైన అంశంపై స్పష్టమైన నిర్ధారణకు వచ్చే అవకాశం ఉంది.ఈ ఘటనతో ఫ్యాక్టరీలో తాగునీటి ట్యాంక్ నిర్వహణపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నీటి ట్యాంక్‌కు సరైన మూత ఉందా? అందులోకి బల్లి ఎలా పడింది? ట్యాంక్‌ను చివరిసారిగా ఎప్పుడు శుభ్రం చేశా రు? నీటిని క్రమం తప్పకుండా పరీక్షిస్తున్నారా? వంటి అంశాలపై అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది. కార్మికులకు అందించే తాగునీటి నాణ్యత విషయంలో నిర్లక్ష్యం జరిగిందా అనే కోణంలోనూ పరిశీలన అవసరమని స్థానికంగా చర్చ జరుగుతోంది.మరోవైపు, ఒకేసారి 12 మంది కార్మికులు అస్వస్థతకు గురికావడంతో ఘటనపై సంబంధిత అధికారులు కూడా వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. నీటి నమూనాల పరీక్షలు, వైద్యుల నివేదికలు, ఫ్యాక్టరీలోని తాగునీటి ట్యాంక్ పరిస్థితిపై పరిశీలన పూర్తయిన తర్వాత అసలు కారణం వెల్లడయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం బాధిత కార్మికులకు వైద్య చికిత్స కొనసాగుతోంది. ముఖ్యంగా తీవ్ర అస్వస్థతకు గురైన ఇద్దరి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు నిశితంగా పరిశీలిస్తున్నారు. 24 గంటల వైద్య పర్యవేక్షణ పూర్త య్యే వరకు వారి ఆరోగ్యంపై నిరంతర నిఘా కొనసాగనుంది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలువైద్య పరీక్షలు, నీటినమూనాల నివేదికలు వచ్చిన తర్వాతే స్పష్టమయ్యే అవకాశం ఉంది.

ఆసియా క్రీడల్లో భారత్ జోరు

- 21 స్వర్ణాలు సహా 85 పతకాలు
- 4వ స్థానంలో నిలిచిన భారత్
- చివరిరోజూ భారత్ పథకాల పంట
- హాకీలోనూ 'డబుల్ గోల్డ్' కైవశం
- పురుషుల స్వర్ణం కూడా కైవసం
- ఫైనల్‌లో మలేషియాపై విజయం
- ముగిసిన జపాన్ ఆసియా క్రీడలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 03 : రెండు రోజుల క్రితం పతకాల పట్టికలో భారత్ టాప్-10లో కూడా లేదు. తర్వాత పుంజుకొని టాప్-5లోకి దూసుకొచ్చింది. ఆరంభంలో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయినా.. చివరి రెండు రోజుల్లో భారత క్రీడాకారులు అద్భుతాలు చేశారు. వరుసగా స్వర్ణాలు సాధిస్తూ పతకాల వేటలో కొత్త ఊపు తీసుకొచ్చారు. హాకీ, క్రికెట్ నుంచి ఆర్చరీ, బాక్సింగ్, రెజ్లింగ్ వరకు సత్తా చాటారు. మొత్తంగా 21 స్వర్ణాలు సహా 85 పతకాలతో ఆసియా క్రీడల ప్రస్థానాన్ని 4వ స్థానంతో ముగించారు. కొన్ని విభాగాల్లో నిరాశ ఎదురైనా.. మరికొన్ని క్రీడల్లో సరికొత్త చరిత్ర సృష్టించారు.ఆసియా క్రీడల్లో భారత్ ప్రస్థానం ఒడుదొడుకులతో సాగింది. గురువారం నాటికి ఖాతాలో 10 స్వర్ణాలు మాత్రమే ఉన్నాయి. పతకాల పట్టికలో టాప్-10 కింద నిలిచింది. అయితే చివరి రెండు రోజుల్లో సీన్ మారిపోయింది. క్రికెట్, హాకీ జట్లు పసిడి పతకాలు సాధించాయి. ఆర్చరీ, బాక్సింగ్, రెజ్లింగ్‌లోనూ భారత క్రీడాకారులు మెరిశారు. దీంతో చివరి రెండు రోజుల్లోనే మరో 11 స్వర్ణాలు ఖాతాలో చేరాయి. భారత్ టాప్-5లోకి దూసుకొచ్చింది.ఈసారి భారత హాకీ జట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళల జట్టు 44 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ స్వర్ణం గెలుచుకుంది. పురుషుల జట్టు కూడా మలేసియాపై 5-1తో ఘన విజయం సాధించి టైటిల్‌ను నిలబెట్టుకుంది. ఒకే ఆసియా క్రీడల్లో పురుషులు, మహిళల జట్లు స్వర్ణాలు గెలవడం ఇదే తొలిసారి. ఈ

విజయాలతో రెండు జట్లూ 2028 లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించాయి. క్రికెట్‌లోనూ పురుషులు, మహిళలు స్వర్ణాలు గెలిచి భారత్ ఖాతాలో పసిడి పతకాలు జమ చేశారు. కబడ్డీలోనూ ఇరు జట్లు స్వర్ణ విజేతలుగా నిలిచాయి. ఆర్చరీలో భారత క్రీడాకారులు అద్భుత ప్రదర్శన చేశారు. ఈ విభాగంలో ఐదు స్వర్ణాలు సహా మొత్తం 9 పతకాలు సాధించారు. మహిళల వ్యక్తిగత రికర్వ్‌లో 17 ఏళ్ల కుమ్‌కుమ్ స్వర్ణం గెలిచి చరిత్ర సృష్టించింది. ఆసియా క్రీడల్లో ఈ విభాగంలో స్వర్ణం సాధించిన తొలి భారత మహిళగా నిలిచింది. మహిళల రికర్వ్ జట్టు కూడా తొలిసారి పసిడి పతకాన్ని అందుకుంది. నీరు ధండా షూటింగ్‌లో మహిళల ట్రాప్ విభాగంలో స్వర్ణం గెలిచి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. గోల్ఫ్‌లో ప్రణవి ఉర్స్ వ్యక్తిగత స్వర్ణంతో మెరిసింది.భారత్‌కు అత్యధిక పతకాలు అందించింది అథ్లెటిక్సే. ఈ విభాగంలో 24 పతకాలు వచ్చాయి. ఒక స్వర్ణం, 9 రజతాలు, 14 కాంస్యాలు దక్కాయి. షూటింగ్‌లో 15, ఆర్చరీలో 9 పతకాలు లభించాయి. బాక్సింగ్, రెజ్లింగ్‌లో చెరో ఆరు పతకాలు వచ్చాయి. రెజ్లింగ్‌లో అమన్ శెహ్రావత్, సుజీత్ కల్కల్ స్వర్ణాలు సాధించగా.. లవ్లీనా బోర్గోహెయిన్, పర్వీన్ హుడా, అంకుశ్ పంఘల్ బాక్సింగ్‌లో పసిడి పతకాలు గెలిచారు. గత ఆసియా క్రీడలతో పోలిస్తే ఈసారి భారత్ పతకాల సంఖ్య తగ్గింది. 2022 హాంగ్‌జౌ క్రీడల్లో 106 పతకాలు సాధించిన భారత్.. ఈసారి 85 పతకాలకే పరిమితమైంది. స్వర్ణాల సంఖ్య కూడా 28 నుంచి 21కి పడిపోయింది. ముఖ్యంగా షూటింగ్‌లో ఏడు స్వర్ణాల నుంచి మూడింటికి తగ్గాయి. అథ్లెటిక్స్‌లో గతంలో ఆరు స్వర్ణాలు సాధించగా.. ఈసారి ఒక్క పసిడి మాత్రమే దక్కింది. రోయింగ్, బ్యాడ్మింటన్‌లోనూ పతకాలు తగ్గాయి. టెన్నిస్, ఈక్వెస్ట్రియన్‌లో ఈసారి ఒక్క పతకం కూడా రాలేదు. పతకాల సంఖ్య తగ్గినా.. ఈసారి పలువురు భారత క్రీడాకారులు వ్యక్తిగతంగా చరిత్ర సృష్టించారు. మహిళల హాకీ జట్టు నాలుగు దశాబ్దాలకు పైగా ఎదురుచూసిన స్వర్ణాన్ని అందుకుంది. ఆర్చరీ, గోల్ఫ్, షూటింగ్, రెజ్లింగ్‌లో కొత్త రికార్డులు నమోదయ్యాయి. మొత్తంగా 20 క్రీడాంశాల్లో పతకాలు సాధించిన భారత్.. చివరి వరకు పోరాడి టాప్-5లో నిలిచింది. కొన్ని విభాగాల్లో వెనుకబడినా.. మరికొన్ని క్రీడల్లో సాధించిన అపూర్వ విజయాలు ఈ ఆసియా క్రీడలను భారత క్రీడాభిమానులకు ప్రత్యేకంగా గుర్తుండిపోయేలా చేశాయి.కాగా.. ఆసియా క్రీడల హాకీలో భారత పురుషుల జట్టు పసిడి విజేతగా అవతరించింది. శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మలేషియాను 5-1 గోల్స్ తేడాతో చిత్తు చేసి స్వర్ణ పతకాన్ని ముద్దాడింది. ఈ విజయంతో భారత జట్టు వరుసగా రెండోసారి ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలిచిన జట్టుగా నిలవడమే కాకుండా, లాస్ ఏంజిల్స్ వేదికగా 2028లో జరిగే ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించింది. ఆసియా క్రీడల చరిత్రలో భారత పురుషుల హాకీ జట్టుకు ఇది ఐదో స్వర్ణం కావడం విశేషం. జపాన్‌లోని గిఫు ప్రిఫెక్చురల్ గ్రీన్ స్టేడియంలో జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ పూర్తి ఆధిపత్యం చెలాయించింది. ఆట 11వ నిమిషంలోనే కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచి జట్టుకు ఆధిక్యాన్ని అందించాడు. అయితే, 14వ నిమిషంలో మలేషియా ఆటగాడు షెల్లో సిల్వేరియస్ ఫీల్డ్ గోల్ చేసి స్కోరును 1-1తో సమం చేశాడు. దీంతో మ్యాచ్ ఆసక్తికరంగా మారింది. కానీ, ఆ తర్వాత భారత ఆటగాళ్లు మలేషియాకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. 23వ నిమిషంలో జుగరాజ్ సింగ్ పెనాల్టీ కార్నర్‌తో, 42వ నిమిషంలో హార్దిక్ సింగ్ పెనాల్టీ స్ట్రోక్‌తో గోల్స్ సాధించి భారత్‌కు 3-1 ఆధిక్యాన్ని అందించారు. చివరి క్వార్టర్‌లో మరింత దూకుడు పెంచిన భారత్, 54వ నిమిషంలో శిలానంద్ లక్రా ఫీల్డ్ గోల్, 57వ నిమిషంలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ మరో పెనాల్టీ కార్నర్ గోల్‌తో 5-1 తేడాతో భారీ విజయాన్ని ఖరారు చేశారు. ఈ ఆసియా క్రీడలు భారత హాకీకి చిరస్మరణీయంగా నిలిచిపోతాయి. శుక్రవారం జరిగిన మహిళల ఫైనల్‌లో భారత జట్టు చైనాను 1-0 తేడాతో ఓడించి 44 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ స్వర్ణం సాధించిన విషయం తెలిసిందే. తాజాగా పురుషుల జట్టు కూడా స్వర్ణం గెలవడంతో, ఒకే ఆసియా క్రీడల్లో భారత పురుషుల, మహిళల హాకీ జట్లు రెండూ స్వర్ణ పతకాలు గెలవడం ఇదే తొలిసారి.ఈ టోర్నీ ఆద్యంతం భారత్ అద్భుత ప్రదర్శన కనబరిచింది. హోరాహోరీగా సాగిన సెమీ ఫైనల్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై ఆఖరి నిమిషంలో గోల్ చేసి 4-3 తేడాతో గెలిచి ఫైనల్‌కు దూసుకెళ్లింది. అంతకుముందు లీగ్ దశలో ఇండోనేషియా, శ్రీలంక, బంగ్లాదేశ్ వంటి జట్లపై భారీ గోల్స్ తేడాతో విజయాలు నమోదు చేసి తన సత్తా చాటింది. ఈ అద్భుత విజయంతో భారత హాకీ జట్టు ఆత్మవిశ్వాసంతో ఒలింపిక్స్‌కు సిద్ధమవుతోంది.

సామాజిక స్పృహ పెంపొందించి

ఉన్నత లక్ష్యాల వైపు నడిపించాలి..

- ఎస్పీ మహేష్ బి. గితే

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల :

విద్యార్థుల్లో సామాజిక స్పృహను పెంపొందించి, జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించేలా ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా టీఆర్ఎస్ఎంఏ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ఎస్పీ మహేష్ బి. గితే ముఖ్యఅతిథిగా హాజరై ఉపాధ్యాయులను అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ విద్యార్థులతో తల్లిదండ్రులతో పాటు ఎక్కువ సమయం గడిపేది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రవర్తన, ఆలోచనా విధానం, మనస్తత్వంలో వచ్చే మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, అవసరమైన సమయంలో సరైన మార్గనిర్దేశం చేయాలన్నారు. విద్యార్థులు తమ సమస్యలను తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులతోనూ పంచుకునేలా పాఠశాలల్లో సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.ఆధునిక సాంకేతిక యుగంలో సామాజిక మాధ్యమాలు సమాచార వినియోగానికి ఎంతగానో ఉపయోగపడుతున్నప్పటికీ, వాటి అధిక వినియోగం వల్ల విద్యార్థులపై ప్రతికూల ప్రభావం పడకుండా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా, విజ్ఞతతో వినియోగించేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.విద్యార్థులు ఆపదకర పరిస్థితులను ఎలా గుర్తించాలి, ఎలా స్పందించాలి, ఎవరిని సంప్రదించాలి అనే అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో షీ టీమ్ బృందం ఆధ్వర్యంలో గుడ్ టచ్–బ్యాడ్ టచ్, బాలల రక్షణ, సైబర్ భద్రత తదితర అంశాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నమని అన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రచారి, టీఆర్ఎస్ఎంఏ రాష్ట్ర నాయకులు శివరాత్రి యాదగిరి, రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్‌రావు, డీటీఓ శ్రీనివాస్, టీఆర్ఎస్ఎంఏ జిల్లా అధ్యక్షులు నాగుల శ్రీనివాస్‌గౌడ్, కరస్పాండెంట్లు, ఉత్తమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

సీఐ ఓ. వెంకటేష్

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల పరిధిలో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు చేపట్టిన దర్యాప్తులో నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించారు.

ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 2026 ఆగస్టు 26న గొల్లపల్లి గ్రామానికి చెందిన శ్రీరామోజి రాజేష్ అనే వ్యక్తి గంజాయి కొనుగోలు చేసి, తాను వినియోగించడంతో పాటు మిగిలిన గంజాయిని అలవాటు ఉన్న వారికి విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు కేసు నమోదు చేసి రాజేష్‌ను కోర్టులో హాజరుపరిచారు.

ఈ కేసులో గంజాయి సరఫరా చేసినట్లు పేర్కొంటున్న పిట్ల నర్సింలు అలియాస్ జిన్న, తండ్రి యాదయ్య, మద్దికుంట గ్రామం, ముస్తాబాద్ మండలం, అప్పటి నుంచి పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

నమ్మదగిన సమాచారం అందడంతో పోలీసులు నర్సింలును అతని ఇంటి వద్ద అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసుల విచారణలో హైదరాబాద్‌లో కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నానని, జల్సాలకు అలవాటు పడి గుర్తుతెలియని వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి ఇంటికి వచ్చిన సమయంలో అవసరమైన వారికి విక్రయించేవాడినని అతడు తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు.

ఈ క్రమంలో గొల్లపల్లి గ్రామానికి చెందిన శ్రీరామోజి రాజేష్‌కు కూడా గంజాయి విక్రయించినట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి వద్ద ఉన్న మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

అనంతరం పిట్ల నర్సింలును అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఓ. వెంకటేష్ తెలిపారు.

ఈ సందర్భంగా సీఐ ఓ. వెంకటేష్ మాట్లాడుతూ.. గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారని తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గత బీఆర్ఎస్ అభివృద్ధిని కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకుంటోంది

-కేటీఆర్‌పై అసత్య ఆరోపణలు హాస్యాస్పదం

-చల్మెడ లక్ష్మీనరసింహారావు



బలగం టీవీ,వేములవాడ:

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేములవాడలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని చెప్పడం, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఆధారాల్లేని ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. శనివారం వేములవాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ కేటీఆర్ బంధువులు 8 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని, అందులో 2,400 ఎకరాలను అప్పటి కలెక్టర్ స్వాధీనం చేసుకున్నారని సీఎం శాసనసభలో చెప్పారని ,దీనిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసినప్పటికీ సిరిసిల్ల సభలో సీఎం ఆ అంశంపై మాట్లాడలేదన్నారు. ఏ గ్రామంలో ఎవరెవరు ఎన్ని ఎకరాలు కబ్జా చేశారో వెల్లడించాలని, స్వాధీనం చేసుకున్న 2,400 ఎకరాల వివరాలను ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఆర్టీఐ కింద ఇప్పటికే దరఖాస్తు చేసినట్లు తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.30 కోట్లతో 33 ఎకరాల భూసేకరణ చేపట్టామని, ప్రస్తుతం అదే భూముల్లో ఆలయ విస్తరణ జరుగుతోందన్నారు. రూ.67 కోట్లతో గుడి చెరువు కట్ట పునర్నిర్మాణ పనులు చేపట్టి సుమారు రూ.50 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. రింగ్ బండ్ పూర్తికి మరో 28 ఎకరాల భూసేకరణ అవసరమని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆలయంపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే భూసేకరణ పూర్తి చేసి పనులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.గతంలో 30 అడుగులుగా ఉన్న బైపాస్ రోడ్డును 80 అడుగులకు విస్తరించి డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేసి డివైడర్ ఏర్పాటు చేశామని అన్నారు. రెండో బైపాస్ రోడ్డు పనులను నిలిపివేశారని ఆరోపించారు. గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రస్తుత ప్రభుత్వం తమవిగా చెప్పుకోవడం సరికాదన్నారు.ఈ సమావేశంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గొల్లపల్లి ప్రాథమిక పాఠశాలను సర్పంచ్ ఆకస్మిక తనిఖీ

విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, నిర్వహణపై పరిశీలన

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఆయన, విద్యార్థులతో కలిసి భోజన ఏర్పాట్లను గమనించారు.

మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు, పాఠశాలలో విద్యార్థుల హాజరు, ఆరోగ్యం, చదువుపై ఆసక్తి పెంచేలా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఈ నేపథ్యంలో విద్యార్థులకు అందుతున్న భోజనం విషయంలో ఆహారం నాణ్యత, పరిమాణం, పరిశుభ్రత, వంటశాల పరిసరాలు, భోజన పంపిణీ విధానం వంటి అంశాలను సర్పంచ్ పరిశీలించారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న భోజనం, పాఠశాలలోని సౌకర్యాలు తదితర విషయాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా సంబంధిత సిబ్బంది నిరంతరం శ్రద్ధ వహించాలని సూచించారు.

ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం ఉద్దేశ్యం ప్రతి విద్యార్థికి పౌష్టికాహారం అందించడం, పేద మరియు గ్రామీణ కుటుంబాలకు చెందిన పిల్లలకు పాఠశాల విద్యను మరింత అందుబాటులోకి తీసుకురావడం అని పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమం విషయంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా పాఠశాలల్లో మౌలిక వసతులు, పారిశుధ్యం, భోజన నాణ్యతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు.

అప్పులు చేసి పంటలు వేశాం.. నీళ్లిస్తే పంట గట్టెక్కుతుంది...

- ఎగువ మానేరు నిండుకుండలా ఉంది.. నీళ్లు ఇవ్వండి..

-గంభీరావుపేటలో బీజేపీ నాయకుల ధర్నా

బలగం టీవీ, గంభీరావుపేట

గంభీరావుపేట: ఎగువ మానేరు ప్రాజెక్టు నుంచి వెంటనే సాగునీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు, రైతులు గంభీరావుపేట మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కలెక్టర్ వచ్చేవరకు ధర్నా విరమించేది లేదు అని బీష్మించుకొని కూర్చున్నారు.

సమాచారం అందుకున్న సిఐ వెంకటేష్, ఎస్సై శ్రీకాంత్ , ఇరిగేషన్ ఏఈ లు నచ్చ చెప్పిన ధర్నాను విరమించలేదు. తాసిల్దార్ మారుతి రెడ్డి చేరుకొని సాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ

పంటలు కీలక దశకు చేరుకున్న సమయంలో నీటి కొరత ఏర్పడటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని వారు తెలిపారు.వర్షాకాలానికి ముందే నీటి విడుదలపై అధికారులు స్పష్టత ఇచ్చి ఉంటే రైతులు పంటలు సాగు చేసుకునేవారు కాదని, ప్రస్తుతం ఎకరాకు రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు దున్నకం, నాట్లు, ఇతర సాగు ఖర్చులు పెట్టామని పేర్కొన్నారు. పంట చేతికి వచ్చే దశలో నీరు అందకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందన్నారు.ఎగువ మానేరు ప్రాజెక్టులో నీరు నిండుకుండలా ఉందని, ప్రాజెక్టు నుంచి కిందికి ప్రవహిస్తున్న నీటినైనా సాగుకు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. మరో నెల రోజులపాటు వారానికి ఒకసారి లేదా అవసరానికి అనుగుణంగా నీటిని విడుదల చేస్తే పంటలను గట్టెక్కించవచ్చని తెలిపారు.రైతులు అప్పులు చేసి సాగు చేస్తున్నారని, పంటలు ఎండిపోతే వారి ఆర్థిక పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు రాకముందే ప్రభుత్వం స్పందించి తక్షణమే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.దాదాపు 30 ఏళ్లుగా ఎగువ మానేరు నీటిని రైతులు వినియోగించుకుంటున్నారని, గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రస్తుతం నీటి విడుదలపై ఆంక్షలు విధించడం సరికాదన్నారు. ప్రాజెక్టులో నీరు సమృద్ధిగా ఉన్న నేపథ్యంలో రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని వెంటనే నీటిని విడుదల చేయాలని కోరారు.రైతుల సమస్యను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని, ఆందోళనలకు దారితీసే పరిస్థితులు లేకుండా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో ఎగువ మానేరు ముట్టడించి తూములు తెరుస్తామని హెచ్చరించారు. ఇక్కడ బీజేపీ మండల అధ్యక్షుడు కోడి రమేష్,మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, పొన్నాల పల్లి

సర్పంచ్ పొన్నాల మహేష్, ఉపాధ్యక్షులు యలేందర్ దుర్గేష్ యాదవ్, దేవేందర్ యాదవ్, సర్వోత్తమ్, దేవేందర్ గౌడ్, తిరుపతి, రవీందర్ నాయక్, ఎల్లం,రాజు, శ్రీనివాస్ గౌడ్, ఆనిల్, మల్లేష్ గౌడ్, రాజేష్, రవీందర్, రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు, ఉచ్చులు పెడితే కఠిన చర్యలు..

-ఎల్లారెడ్డిపేట సి ఐ వెంకటేష్

బలగం టీవీ,గంభీరావుపేట:

అడవి పందులు, ఇతర జంతువుల నుంచి పంటలను కాపాడుకునేందుకు పొలాల చుట్టూ విద్యుత్ తీగలు ఏర్పాటు చేసి కరెంట్ సరఫరా చేయడం, ఉచ్చులు ఏర్పాటు చేయడం వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడవద్దని ఎల్లారెడ్డిపేట సిఐ వెంకటేష్ అన్నారు.గంభీరావుపేట పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సి ఐ వెంకటేష్ మాట్లాడుతూ పంటలను కాపాడుకునేందుకు పొలాల చుట్టూ విద్యుత్ తీగలకు కరెంట్ కనెక్షన్ ఇవ్వడం వల్ల ఎవరికీ తెలియకుండా అటువైపు వెళ్లిన వ్యక్తులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. పొలాల చుట్టూ మాత్రమే కాకుండా అడవి ప్రాంతాల్లోనూ అడవి జంతువుల వేట కోసం విద్యుత్ తీగలు, ఉచ్చులు ఏర్పాటు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారు వేటగాళ్లైనా, మరెవరైనా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగించే విధంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేసి మరణానికి కారణమైతే హత్యకు సమానమైన నేరంగా పరిగణించే కేసులు నమోదు చేసే అవకాశం ఉందని అన్నారు . ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే పీడీ యాక్ట్ కింద చర్యలు చేపడతామని హెచ్చరించారు.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ప్రమాదకర చర్యలకు ఎవరూ పాల్పడవద్దని, విద్యుత్ తీగలు, ఉచ్చులు ఏర్పాటు చేసినట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని పోలీసులు కోరారు.ఇక్కడ ఎస్ఐ శ్రీకాంత్ ఉన్నారు.

నారాయణ పాఠశాలలో ఘనంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్..

- విద్యార్థుల సృజనాత్మకత, ప్రతిభకు వేదికగా 'ఈ-చాంప్స్' ప్రదర్శన..

బలగం టీవీ, సిరిసిల్ల:

స్థానిక విద్యానగర్‌లోని నారాయణ పాఠశాలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ (SLC) కార్యక్రమాన్ని అక్టోబర్ 1 నుంచి 3వ తేదీ వరకు మూడు రోజుల పాటు 'ఈ-చాంప్స్' పేరుతో ఘనంగా నిర్వహించారు. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు రూపొందించిన వివిధ కాగితపు ఆకృతులు, సృజనాత్మక నమూనాలను ప్రదర్శించారు. ప్రదర్శనను తిలకించేందుకు వచ్చిన తల్లిదండ్రులు తమ పిల్లలను వివిధ అంశాలపై ప్రశ్నించగా, విద్యార్థులు ఎంతో ఆత్మవిశ్వాసంతో సమాధానాలు చెప్పడం అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థుల్లోని సృజనాత్మకత, విషయ పరిజ్ఞానం, వ్యక్తీకరణ నైపుణ్యాలను ఈ కార్యక్రమం చాటిచెప్పింది.

కార్యక్రమంలో కరీంనగర్ జోన్ AGM అన్నం చైతన్య రావు మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని, ప్రతిభను వెలికితీయడంలో SLC కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న నారాయణ యాజమాన్యాన్ని అభినందిస్తూ, కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల GM గోపాల్ రెడ్డి, DGM వెంకటరమణారెడ్డి, AGM అన్నం చైతన్య రావు, RI సత్యం రావు, E-CHAMPS R&D వనిత, కో-ఆర్డినేటర్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పాసికంటి రాజేశం, వైస్ ప్రిన్సిపల్ చైతన్యతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గొల్లపల్లిలో

ఘనంగా పోషక అభియాన్ కార్యక్రమం..

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట:

ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషక అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోషకాహార ప్రాధాన్యతను తెలియజేస్తూ వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోషకాహార బోనాన్ని ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పొన్నాల మణెమ్మ పాల్గొని పోషకాహారాలతో కూడిన కూరగాయల బోనాన్ని ఎత్తుకున్నారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, మహిళలు ప్రతిరోజూ సమతుల్యమైన పోషకాహారం తీసుకోవాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరించారు.

అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణ, పోషక విలువలపై అవగాహన కల్పించడం పోషక అభియాన్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఇంటి పరిసరాల్లో లభించే కూరగాయలు, ఆకుకూరలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలను ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, మహిళలు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎల్లారెడ్డిపేట పట్టణ అధ్యక్షుడిగా వంగ శ్రీకాంత్ రెడ్డి

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వంగ శ్రీ కాంత్ రెడ్డి శనివారం ఎన్నికయ్యారు, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్లో శనివారం పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుని ఎన్నిక జరిగింది, అధ్యక్ష పదవికి గుర్రపు రాములు కోనేటి పోచయ్య మద్దుల శ్రీపాల్ రెడ్డి, పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్ , వంగ శ్రీకాంత్ రెడ్డి , గంట వెంకటేష్ గౌడ్ లు పోటీ పడ్డారు, అనంతరం ఎన్నికలకు హాజరైన మెజార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రీకాంత్ రెడ్డిని ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు, ఓటింగ్ ద్వారా ఎన్నుకొన్న వంగ శ్రీకాంత్ రెడ్డి పేరును పట్టణ అధ్యక్షునిగా అధికారికంగా ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూడిది రాజేందర్ కు సిఫారసు చేశారు, ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి ఎస్సీ ఎస్టీ జిల్లాస్థాయి మానటరింగ్ కమిటి మెంబర్ బీపేట రాజకుమార్ , ఆత్మ కమిటీ సభ్యులు ఏర్పుల శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పుల్లయ్య గారి తిరుపతి గౌడ్ కుర్మ మల్లేష్ యాదవ్, వార్డు సభ్యులు అంతేర్ఖుల గోపాల్ ద్యాగం లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి , నంది కిషన్ , మెండే శ్రీనివాస్ యాదవ్ సోషల్ మీడియా ప్రతినిధి ఇలియాస్ బాబా తదితరులు పాల్గొన్నారు,

ఫ్లైదుబాయ్ విమాన రక్షణపై నెతన్యాహు ప్రశంసలు

సాహసంతో ప్రాణాలు కాపాడిన భారత పైలట్ స్మిత్ మచ్చార్!

బలగం టీవీ, హైదరాబాద్

ఫ్లైదుబాయ్ FZ1073 విమానం హైజాక్ యత్నం నుంచి వందలాది మంది ప్రయాణికులను ప్రాణాపాయం నుంచి కాపాడిన భారతీయ పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చార్‌పై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రశంసల వర్షం కురిపించారు. శనివారం కెప్టెన్ స్మిత్‌కు నేరుగా ఫోన్ చేసిన నెతన్యాహు, అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఆయన ప్రదర్శించిన ధైర్యసాహసాలు, చాకచక్యాన్ని కొనియాడారు. "మీరు ఎంతోమంది ప్రాణాలను కాపాడారు.. ప్రపంచ మానవీయ స్ఫూర్తిని నిలబెట్టారు" అని ప్రధాని కొనియాడారు.

ప్రార్థన చేసుకుంటానంటూ వెనుక నుంచి దాడి

ఫోన్ సంభాషణలో కెప్టెన్ స్మిత్ మచ్చార్ విమానంలో జరిగిన భయానక ఘటన వివరాలను వెల్లడించారు. దాడికి కొద్దినిమిషాల ముందు సహ-పైలట్ (కో-పైలట్) ప్రార్థన చేసుకుంటానని చెప్పడంతో, అతనికి మర్యాద ఇస్తూ తాను పక్కకు తిరిగినట్లు తెలిపారు. అయితే కొన్ని నిమిషాలకే తన తల వెనుక భాగంలో బలమైన దెబ్బ తగిలిందని, ఆ తర్వాత వరుసగా దాడులు జరిగాయని పేర్కొన్నారు. దాడి నుంచి కోలుకున్న కెప్టెన్ స్మిత్ ఎంతో సమయస్ఫూర్తితో వ్యవహరించి విమానాన్ని నియంత్రణలోకి తీసుకున్నారు.

సౌదీ అరేబియాలో అత్యవసర ల్యాండింగ్

దాడి తీవ్రతకు విమానం వేగంగా కిందకు దూసుకురావడంతో దాని రుడర్ (Rudder) భాగం కొంతవరకు తెగిపోయింది. ఇటువంటి ప్రమాదకర పరిస్థితుల్లో విమానం కూలిపోకుండా, సౌదీ అరేబియాలో సురక్షితంగా అత్యవసర ల్యాండింగ్ చేయడం పట్ల విమానయాన రంగానికి చెందిన నిపుణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. విమానంలో ప్రయాణిస్తున్న ఫ్లైదుబాయ్ సిబ్బంది కూడా విమానం సురక్షితంగా ల్యాండ్ అవ్వడానికి సహకరించారు.

ఈ విమానంలోని ప్రయాణికులలో ఎక్కువ మంది ఇజ్రాయెల్ పౌరులే కావడం గమనార్హం. అనంతరం కెప్టెన్, కో-పైలట్‌లను యూఏఈ (UAE)కి తరలించగా, ఇజ్రాయెల్ ప్రయాణికులందరినీ మరొక విమానంలో సురక్షితంగా స్వదేశానికి చేర్చారు.

బంగ్లాదేశ్‌లో దుర్గాదేవి విగ్రహాల ధ్వంసం

దుర్గాపూజకు ముందు ఏడు విగ్రహాల ధ్వంసం.. నిందితుల కోసం పోలీసుల దర్యాప్తు

బలగం టీవీ, హైదరాబాద్

బంగ్లాదేశ్‌లో దుర్గాపూజకు ముందు హిందూ ఆలయంలో తయారవుతున్న ఏడు విగ్రహాలను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. టాంగైల్ జిల్లాలోని మిర్జాపూర్ ఉపజిలా జముర్కి పశ్చిమపారా ప్రాంతంలోని ఆలయంలో బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం మధ్య ఈ ఘటన జరిగినట్లు స్థానిక మీడియా 'ది డైలీ స్టార్' తెలిపింది.

జముర్కి ఆర్య సమితి ఆధ్వర్యంలో ఈ ఆలయంలో సుమారు 85 ఏళ్లుగా దుర్గాపూజ నిర్వహిస్తున్నారు. ప్రధాన దుర్గాదేవి విగ్రహంతో పాటు మొత్తం ఏడు విగ్రహాల తయారీ దాదాపు పూర్తయింది. విగ్రహాలకు రంగులు వేయడం మాత్రమే మిగిలి ఉన్న సమయంలో వాటిని ధ్వంసం చేసినట్లు సమాచారం.

జముర్కి ఆర్య సమితి అధ్యక్షుడు ప్రకాశ్ బకాలి మాట్లాడుతూ.. గురువారం ఆలయానికి తిరిగి వచ్చినప్పుడు ఇతర సంఘ సభ్యులతో కలిసి విగ్రహాలు ధ్వంసమైనట్లు గుర్తించామని తెలిపారు. ఈ ఘటనకు పాల్పడిన వారు ఎవరనేది తెలియదని, పోలీసులకు ఫిర్యాదు చేశామని చెప్పారు. నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

టాంగైల్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ మహమ్మద్ షంసుల్ ఆలం సర్కార్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హిందూ సమాజ ప్రతినిధులకు హామీ ఇచ్చినట్లు స్థానిక మీడియా పేర్కొంది.

జిల్లా అదనపు పోలీసు సూపరింటెండెంట్ ఎండీ అద్నాన్ ముస్తఫిజ్ మాట్లాడుతూ.. కొన్ని విగ్రహాలు పాక్షికంగా ధ్వంసమైనట్లు గుర్తించామని, నిందితులను గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. అవసరమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

బంగ్లాదేశ్‌లో హిందువులు అతిపెద్ద మతపరమైన మైనారిటీగా ఉన్నారు. దేశ జనాభాలో వారు సుమారు 7.95 శాతం ఉన్నారు. రాజకీయ, సామాజిక ఉద్రిక్తతల సమయంలో హిందూ సమాజానికి చెందినవారిపై హింస, ఆలయాలు, విగ్రహాల



ఉక్రెయిన్‌పై రష్యా దాడి

కీవ్ 'నార్తర్న్ బ్రిడ్జ్' ధ్వంసం, ఆరుగురు మృతి!

బలగం టీవీ, కీవ్

ఉక్రెయిన్‌పై రష్యా జరిపిన తాజా వైమానిక దాడుల్లో కనీసం ఆరుగురు పౌరులు మరణించారు. రాజధాని కీవ్‌లోని కీలకమైన 'నార్తర్న్ బ్రిడ్జ్' (ఉత్తర వారధి) దెబ్బతిని ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోయింది. కీవ్‌లోని ద్నీపర్ నదిపై ఉన్న ఆరు కీలక రహదారి వారధులలో మూడింటిని లక్ష్యంగా చేసుకుని రష్యా దాడి చేయడంతో నగరంలో రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది.

వంతెనపై క్షిపణి దాడి.. సైనిక సరఫరా రోడ్లే లక్ష్యం!

కీవ్ మేయర్ విటాలీ క్లిచ్కో మాట్లాడుతూ.. రష్యా దాడి కారణంగా నార్తర్న్ బ్రిడ్జ్ ఉపరితల రహదారి, విద్యుత్ ట్రాలీబస్సు కేబుళ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. కాగా ఈ దాడి తమ చర్యేనని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ధృవీకరించింది. ఉక్రెయిన్ సైనిక బలగాలు, ఆయుధ రవాణా కోసం ఈ వంతెనను ఉపయోగిస్తున్నందునే దాడి చేసినట్లు ప్రకటించింది.

మాల్డోవా ఆందోళన

ఉక్రెయిన్‌పై జరుగుతున్న దాడుల ప్రభావం తమ దేశంపై కూడా పడుతోందని సరిహద్దు దేశమైన మాల్డోవా అధ్యక్షురాలు మాయా శాండు ఆందోళన వ్యక్తం చేశారు. రష్యా ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్లు తమ వైమానిక పరిధిలోకి వచ్చి పేలిపోయాయని, ఐరోపాలో పౌరుల ప్రాణాలకు రష్యా ప్రమాదం కలిగిస్తోందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఖార్కివ్, ఒడెస్సా సహా ఇతర ప్రాంతాల్లో జరిగిన డ్రోన్ దాడుల్లో నావికుడు సహా పలువురు ప్రాణాలు కోల్పోగా, ప్రతిగా ఉక్రెయిన్ ప్రయోగించిన డ్రోన్ దాడుల్లో రష్యా సరిహద్దు ప్రాంతాల్లో కొందరు పౌరులు మరణించారని అధికారులు వెల్లడించారు.

ట్రంప్-షీ జిన్‌పింగ్ భేటీలో అరుదైన ఆప్యాయత కనిపించినా.. అమెరికా-చైనా విభేదాలు తగ్గలేదు: స్టీవ్ డైన్స్

బలగం టీవీ, బీజింగ్

వాషింగ్టన్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య ఇటీవల జరిగిన శిఖరాగ్ర సమావేశం (Summit) ఎంతో ఆప్యాయంగా సాగినప్పటికీ, ఇరు దేశాల మధ్య తీవ్రమైన విభేదాలు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయని ట్రంప్ సన్నిహితుడు, రిపబ్లికన్ సెనేటర్ స్టీవ్ డైన్స్ స్పష్టం చేశారు.

హాంకాంగ్‌కు చెందిన 'సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్' పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో డైన్స్ మాట్లాడుతూ.. జిన్‌పింగ్ పర్యటనకు ముందే ఇరు దేశాల మధ్య పలు వివాదాస్పద అంశాలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి చర్చలు కొనసాగుతాయని తెలిపారు. "రెండు దేశాల మధ్య సీరియస్ విభేదాలు ఉన్నాయని ఇరు పక్షాలూ అంగీకరిస్తున్నాయి. అంతమాత్రాన చర్చల నుంచి వెనక్కి తగ్గడం సరికాదు, నిరంతరం చర్చలు కొనసాగించడమే ఏకైక మార్గం" అని ఆయన అభిప్రాయపడ్డారు.

ముఖ్యమైన వివాదాస్పద అంశాలు:

అరుదైన లోహాలు (Rare Earths): కీలకమైన అరుదైన ఖనిజాల ఉత్పత్తిలో చైనా ఆధిపత్యాన్ని ఆయుధంగా మలుచుకుంటోందని చైనాలోని అమెరికా రాయబారి డేవిడ్ పెర్డ్యూ ఆరోపించారు. స్మార్ట్‌ఫోన్ల నుండి యుద్ధ విమానాల తయారీ వరకు కీలకమైన ఈ ఖనిజాల సరఫరాను తగిన స్థాయికి పెంచేందుకు ఇరు దేశాలు కృషి చేయాలని వైట్‌హౌస్ పేర్కొంది. ప్రపంచంలో 70 శాతం మైనింగ్, 90 శాతం ప్రాసెసింగ్ చైనా చేతిలోనే ఉంది.

తైవాన్ వివాదం: తైవాన్‌కు అమెరికా ఆయుధాల విక్రయంపై నెలకొన్న అనిశ్చితిపై డైన్స్ స్పందిస్తూ, ఈ ప్రశ్నకు ట్రంప్ వద్ద మాత్రమే సమాధానం ఉందన్నారు. తైవాన్ స్వాతంత్ర్యాన్ని అమెరికా బహిరంగంగా వ్యతిరేకించాలని భేటీ సందర్భంగా జిన్‌పింగ్ ట్రంప్‌ను కోరారు. తైవాన్‌కు ప్రతిపాదించిన 14 బిలియన్ డాలర్ల ఆయుధ ఒప్పందాన్ని వైట్‌హౌస్ తాత్కాలికంగా పక్కనపెట్టింది.

భవిష్యత్ సమావేశాలు: వాషింగ్టన్ భేటీ అనంతరం, వచ్చే నెలలో షెన్‌జెన్‌లో జరగనున్న 'అపెక్' (APEC) సదస్సులో, డిసెంబర్‌లో మైయామీలో జరగనున్న 'జీ-20' (G20) సదస్సులో మళ్లీ భేటీ కావాలని ట్రంప్, షీ జిన్‌పింగ్ నిర్ణయించారు.

అక్కడ నడిచేది 'ఆర్మీ దయాదాక్షిణ్యాల' ప్రభుత్వమే!

ఐరాసలో పాకిస్తాన్‌కు భారత్ గట్టి కౌంటర్:

బలగం టీవీ, న్యూయార్క్

ఐక్యరాజ్యసమితి (ఐరాస) వేదికగా మరోసారి జమ్మూ కాశ్మీర్ అంశాన్ని లేవనెత్తిన పాకిస్థాన్‌కు భారత్ ఘాటుగా సమాధానమిచ్చింది. ఐరాస సాధారణ అసెంబ్లీ థర్డ్ కమిటీ సమావేశంలో పాకిస్థాన్ ప్రతినిధి చేసిన వ్యాఖ్యలపై భారత్ తన 'రైట్ ఆఫ్ రిప్లై' (సమాధానమిచ్చే హక్కు)ను ఉపయోగించి తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. పాకిస్థాన్‌లో ఉండే cosiddetta (పేరుకే ఉండే) పౌర ప్రభుత్వాలు అక్కడి మిలిటరీ ఆర్మీ దయాదాక్షిణ్యాలపై మాత్రమే నడుస్తాయని, అవి తమ పదవీకాలాన్ని కూడా పూర్తి చేయలేవని ఎద్దేవా చేసింది.

జమ్మూ కాశ్మీర్, లడఖ్ భారత్‌లో అంతర్భాగమే!

పాకిస్థాన్ వ్యాఖ్యలను భారత్ ఖండించడమే కాకుండా, జమ్మూ కాశ్మీర్, లడఖ్ కేంద్రపాలిత ప్రాంతాలు ఎప్పటికీ భారత్‌లో విడదీయరాని అంతర్భాగాలని స్పష్టం చేసింది. ఐరాసలోని భారత శాశ్వత మిషన్ ప్రథమ కార్యదర్శి భవికా మంగళానందన్ స్పందిస్తూ.. "పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇంకనూ జైలులోనే ఉన్నారు, ఆయన ఆరోగ్యం వేగంగా క్షీణిస్తోంది. అక్కడి అధికారంలో ఉన్న పూర్వ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయడానికే అనుమతి దక్కలేదు. స్వదేశీ అసంతృప్తిని పరిష్కరించుకోలేక, ముప్పై ఏళ్లుగా సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత్‌పై కుట్రలు చేస్తోంది" అని ధ్వజమెత్తారు.

క్రూరమైన ఆర్మీ పాలనను కప్పిపుచ్చుకునే యత్నం

పాకిస్థాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ (PoJK)లోని రౌలాకోట్ తో పాటు ఇతర ప్రాంతాలలో ఆహారం, విద్యుత్, కనీస మానవ హక్కుల కోసం పోరాడుతున్న ప్రజలపై పాక్ సైన్యం చేస్తున్న దాడులు, వందలాది పౌరుల హత్యలను కప్పిపుచ్చుకునేందుకే ఐరాసలో ఇటువంటి డ్రామాలు ఆడుతోందని విమర్శించారు. 2024 పాకిస్థాన్ సాధారణ ఎన్నికల్లో జరిగిన అక్రమాల ('ఫార్మ్ 47' ప్రభుత్వం) ప్రస్తావన తెస్తూ, అక్కడ స్వతంత్ర మీడియాపై పూర్తి నిషేధం ఉందనేది జగద్విదితమని పేర్కొన్నారు.

జమ్మూ కాశ్మీర్‌లో ప్రజాస్వామ్యం వేసింది..

పాకిస్థాన్ మానవ హక్కుల నాటకాలకు భిన్నంగా, జమ్మూ కాశ్మీర్‌లో 2024లో శాంతియుతంగా అసెంబ్లీ ఎన్నికలు జరిగాయని, ప్రజలు భారీగా ఓటింగ్ లో పాల్గొని కొత్త ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని మంగళానందన్ గుర్తుచేశారు. "జమ్మూ కాశ్మీర్‌లో జరిగే ఏకైక మానవ హక్కుల ఉల్లంఘన పాకిస్థాన్ ఆర్మీ, వారి ఉగ్రవాద ప్రాక్సీలు చేసేదే. పదే పదే అబద్ధాలు చెబితే అవి నిజాలు కావు. ఇతరుల భూభాగాలపై కన్ను వేయడం మానేసి, సొంత దేశ ఆర్థిక వ్యవస్థను, అంతర్గత సమస్యలను బాగుచేసుకుంటే పాకిస్థాన్ ప్రజలకు మేలు జరుగుతుంది" అని సంచలన వ్యాఖ్యలు చేశారు.

రష్యాతో సీజ్‌ఫైర్.. భారత్ ప్రతిపాదనే అత్యంత సమగ్రమైనది..

ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి వ్యాఖ్యలు!

బలగం టీవీ, కీవ్

రష్యాతో కాల్పుల విరమణ (సీజ్‌ఫైర్)కు సంబంధించి భారత్ అందించిన ప్రతిపాదన ఎంతో సమగ్రంగా ఉందని ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆంద్రీ సిబిహా (Andrii Sybiha) ప్రశంసించారు. తమకు అందిన నాలుగు దేశాల శాంతి ప్రతిపాదనలలో భారత ప్రణాళికే అత్యంత విస్తృతమైనదని (Broadest) వ్యాఖ్యానించారు. విద్యుత్ శక్తి/ఇంధన మౌలిక సదుపాయాలు (Energy Infrastructure) మరియు నల్లసముద్రం (Black Sea) ప్రాంతంలో దాడుల నిలిపివేత కాంబినేషన్‌తో సీజ్‌ఫైర్‌కు ఒప్పందం కుదిరితే పరిశీలించడానికి ఉక్రెయిన్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

నాలుగు దేశాల నుంచి ప్రతిపాదనలు

కీవ్‌లో విలేకరులతో మాట్లాడిన ఆంద్రీ సిబిహా.. రష్యాతో సీజ్‌ఫైర్ కోసం భారత్, అమెరికా, టర్కీ, ఈజిప్ట్ దేశాల నుంచి తమకు ప్రతిపాదనలు వచ్చినట్లు వెల్లడించారు. కేవలం యుద్ధ రంగానికే పరిమితం కాకుండా, రేవులు (పోర్టులు), ఇంధన మౌలిక సదుపాయాలపై దాడులు ఆపడంతో పాటు నల్లసముద్రంలో నౌకాయానానికి భద్రత కల్పించే సమగ్ర ఒప్పందానికి తమ మద్దతు ఉంటుందని చెప్పారు.

మోదీ వద్ద 'మంచి ఆలోచనలు' ఉన్నాయి: పుతిన్

ఉక్రెయిన్ సంక్షోభానికి ఉమ్మడి పరిష్కారాన్ని కనుగొనడంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ వద్ద 'చాలా మంచి ఆలోచనలు' ఉన్నాయని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కొనియాడిన మరుసటి రోజే ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం. రష్యాలోని వాల్డాయ్ డిస్కషన్ క్లబ్ వార్షిక సమావేశంలో పుతిన్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీతో జరిగే ప్రతి భేటీలోనూ ఆయన యుద్ధాన్ని ముగించే అంశాన్ని నిరంతరం ప్రస్తావిస్తుంటారని గుర్తుచేసుకున్నారు.

గత నెలలో జరిగిన బ్రిక్స్ (BRICS) సదస్సుకు ముందు కూడా మోదీ-పుతిన్ మధ్య యుద్ధం, శాంతి యత్నాలపై కీలక చర్చలు జరిగాయి. శాంతి స్థాపన కోసం భారత్ వహిస్తున్న దౌత్య పాత్రను స్వాగతిస్తున్నట్లు క్రెమ్లిన్ ప్రతినిధి డిమిట్రీ పెస్కోవ్ కూడా ఇటీవల స్పష్టం చేశారు. ఐదవ ఏట అడుగుపెట్టిన ఈ యుద్ధం కారణంగా వేలాది మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా, లక్షలాది మంది నిర్వాసితులయ్యారు.

షేక్ హసీనా అప్పగింతపై డెడ్‌లైన్ ఇవ్వలేం

బంగ్లాదేశ్‌లో భారత హైకమిషనర్ దినేష్ త్రివేది స్పష్టీకరణ!

బలగం టీవీ, ఢాకా

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను ఆ దేశానికి తిరిగి అప్పగించే అంశంపై ఏ విధమైన సమయపరిమితి (డెడ్‌లైన్) విధించలేమని బంగ్లాదేశ్‌లోని భారత హైకమిషనర్ దినేష్ త్రివేది స్పష్టం చేశారు. హసీనా అప్పగింతపై బంగ్లాదేశ్ ప్రభుత్వం పంపిన విజ్ఞప్తి చట్టపరమైన ప్రక్రియ పరిధిలో పరిశీలనలో ఉందని ఆయన తెలిపారు. శనివారం ఢాకాలో ఒక ప్రైవేట్ థింక్ ట్యాంక్ నిర్వహించిన 'బే ఆఫ్ బెంగాల్ కాన్వర్సేషన్ 2026' ప్యానెల్ చర్చలో హసీనా అప్పగింతపై అడిగిన ప్రశ్నలకు ఆయన ఈ మేరకు ఘాటుగా సమాధానమిచ్చారు.

అది చట్టపరమైన ప్రక్రియ.. సమయపరిమితి చెప్పలేం!

షేక్ హసీనా అప్పగింత అభ్యర్థనపై విలేకరులు ప్రశ్నించగా దినేష్ త్రివేది స్పందిస్తూ.. "భారత ప్రభుత్వం ఈ విషయంలో ఇప్పటికే స్పష్టమైన సమాధానం ఇచ్చింది. దానికికంటూ నిర్దిష్టమైన చట్టపరమైన, వ్యవస్థాగతమైన ప్రక్రియ ఉంటుంది. అందువల్ల ఈ ప్రక్రియకు సంబంధించి ఎవరూ ఖచ్చితమైన కాలపరిమితిని ఇవ్వలేరు" అని తెలిపారు.

అలాగే, 2024 ఆగస్టు 5న హసీనాను భారత వ్యోమనౌక లేదా ఆర్మీ విమానంలో భారత్‌కు తీసుకురాలేదని, బంగ్లాదేశ్ ఎయిర్ ఫోర్స్ విమానంలోనే ఆమె వచ్చారని స్పష్టం చేశారు. ఆ సమయంలో ఆమె ఇంకా బంగ్లాదేశ్ ప్రధానిగానే ఉన్నారని, పొరుగుదేశంగా నాటి క్లిష్ట పరిస్థితుల్లో విమాన ల్యాండింగ్‌కు అనుమతించడం భారత్ కనీస బాధ్యత అని గుర్తుచేశారు.

రెండు దేశాల సంబంధాలపై ప్రభావం

2024 ఆగస్టులో విద్యార్థుల నిరసనలతో హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత ముహమ్మద్ యూనస్ నేతృత్వంలో 18 నెలల పాటు తాత్కాలిక ప్రభుత్వం నడిచిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో హసీనాపై విచారణ జరిపి మరణశిక్ష విధించడంతో పాటు, ఆమె అప్పగింత కోసం బంగ్లాదేశ్ దౌత్యపరమైన లేఖను పంపింది.

ఫిబ్రవరి 12న జరిగిన ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన తారిఖ్ రెహమాన్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (BNP) ప్రభుత్వం కూడా హసీనా అప్పగింత డిమాండ్‌ను పునరుద్ఘాటించింది. ఈ వివాదం కారణంగా భారత్-బంగ్లాదేశ్ దౌత్య సంబంధాలలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. గత నెలలో జరిగిన బ్రిక్స్ (BRICS) సదస్సుకు భారత ఆహ్వానం ఉన్నప్పటికీ తారిఖ్ రెహమాన్ హాజరుకాలేదు. అయితే, ఈ విభేదాలను పక్కనబెట్టి రెహమాన్ భారత పర్యటనపై చర్చలు సానుకూలంగా పురోగతి సాధిస్తున్నాయని బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ సహాయ మంత్రి హుమాయున్ కబీర్ తెలిపారు.

ఫ్లైదుబాయ్ విమానంలో దాడి.. ఉగ్ర కుట్ర కోణంలో విచారణ

తీవ్రవాద ముద్ర ఉన్న ఒమన్ పౌరుడిగా సహ-పైలట్ గుర్తింపు!

బలగం టీవీ, న్యూయార్క్

దుబాయ్ నుండి టెల్ అవీవ్ వెళ్తున్న ఫ్లైదుబాయ్ (FZ1073) విమానంలో భారతీయ కెప్టెన్ స్మిత్ మచ్చార్‌పై దాడి చేసి, విమానాన్ని కూల్చివేసేందుకు యత్నించిన కో-పైలట్‌ను ఒమన్ పౌరుడైన 'హమామ్ అల్-హమ్మమీ'గా పలు నివేదికలు గుర్తించాయి. తీవ్రవాద భావజాలం ఉన్నందున గతంలో అతన్ని ఒమన్ జాతీయ విమానయాన సంస్థలో ఫ్లయింగ్ విధులకు దూరం పెట్టినట్లు ద వాల్ స్ట్రీట్ జర్నల్ (WSJ) వెల్లడించింది. మరోవైపు, ఈ ఘటన వెనుక ఉన్నది 'ఉగ్రవాద కుట్ర' అని యూఏఈ (UAE) అధికారికంగా ప్రకటించి సమగ్ర విచారణకు ఆదేశించింది.

కాక్‌పిట్‌లో గొడ్డలితో దాడి.. క్షణాల్లో 17 వేల అడుగులు కిందకు!

గాల్లో విమానం ప్రయాణిస్తున్న సమయంలో అల్-హమ్మమీ కాక్‌పిట్‌లోని అత్యవసర గొడ్డలి (Crash Axe)తో కెప్టెన్ స్మిత్ మచ్చార్‌పై తీవ్రంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. దాడి ధాటికి విమానం ఏకంగా 17,000 అడుగుల కంటే ఎక్కువ ఎత్తు నుంచి వేగంగా కిందకు దూసుకురావడంతో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి.

అయితే ప్రాణాంతక గాయాలతో కాక్‌పిట్ నేలపై పడిపోయిన కెప్టెన్ స్మిత్, అసాధారణ సమయస్ఫూర్తితో కాక్‌పిట్ తలుపును తెరిచారు. దీంతో ప్రయాణికులు లోపలికి ప్రవేశించి దాడికోరును బంధించారు. అనంతరం విమానంలో ప్రయాణిస్తున్న మరో ఇద్దరు రిజర్వ్ పైలట్లు విమానాన్ని అదుపులోకి తీసుకుని సౌదీ అరేబియాలోని తబుక్ నగరం (ప్రిన్స్ సుల్తాన్ బిన్ అబ్దుల్ అజీజ్ విమానాశ్రయం)లో సురక్షితంగా అత్యవసర ల్యాండింగ్ చేశారు. అక్కడి అధికారులు హమామ్ అల్-హమ్మమీని అదుపులోకి తీసుకున్నారు.

భారత పైలట్‌పై ప్రశంసల వర్షం

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కెప్టెన్ స్మిత్ మచ్చార్ కోలుకుంటున్నారని, ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని యూఏఈలోని భారత రాయబార కార్యాలయం తెలిపింది. దుబాయ్ కిరీట యువరాజు షేక్ హమ్దాన్ బిన్ మహమ్మద్ ఆసుపత్రికి వెళ్లి స్మిత్ మచ్చార్‌ను పరామర్శించారు. ఆయన చూపిన ధైర్యం, మానవతా దృక్పథాన్ని కొనియాడారు.

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మరియు ప్రతినిధులు స్పందిస్తూ, కెప్టెన్ స్మిత్ సమయస్ఫూర్తి వల్ల 'సెప్టెంబర్ 11 (9/11)' తరహా గొప్ప విపత్తు తృప్తిలో తప్పిందని, 174 మంది ప్రయాణికుల ప్రాణాలు నిలిచాయని ప్రశంసించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం..

- విద్యార్థుల్లో సామాజిక స్పృహ పెంపొందించి, ఉన్నత లక్ష్యాల వైపు నడిపించాలి..

- విద్యార్థుల మనస్తత్వాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ సరైన మార్గనిర్దేశం చేయాలి..

- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని TRSMA రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించారు.

విద్యార్థుల్లో సామాజిక స్పృహను పెంపొందించి, వారు జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించేలా ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే సూచించారు.

విద్యార్థులతో తల్లిదండ్రులతో పాటు ఎక్కువ సమయం గడిపేది ఉపాధ్యాయులేనని, కాబట్టి వారి ప్రవర్తన, ఆలోచనా విధానం, మనస్తత్వంలో వచ్చే మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన సమయంలో సరైన మార్గనిర్దేశం చేయాలని, పిల్లలు తమ సమస్యలను తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులతో కూడా పంచుకునే అవకాశం ఉన్నందున, పాఠశాలల్లో వారికి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.

ఆధునిక సాంకేతిక యుగంలో సామాజిక మాధ్యమాలు సమాచార వినియోగానికి ఎంతగానో ఉపయోగపడుతున్నప్పటికీ, వాటి అధిక వినియోగం వల్ల విద్యార్థులపై ప్రతికూల ప్రభావం పడకుండా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి, సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా, విజ్ఞతతో వినియోగించేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు.

విద్యార్థులు ఆపదకర పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు వాటిని ఎలా గుర్తించాలి, ఎలా స్పందించాలి, ఎవరిని సంప్రదించాలి అనే అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో షీ టీమ్ బృందం ఆధ్వర్యంలో గుడ్ టచ్–బ్యాడ్ టచ్, బాలల రక్షణ, సైబర్ భద్రత తదితర అంశాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రచారి, TRSMA రాష్ట్ర నాయకులు శివరాత్రి యాదగిరి, రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, డి.టి.ఓ. శ్రీనివాస్, TRSMA జిల్లా అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ గౌడ్, కరస్పాండెంట్లు, ఉత్తమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీజేపీ తంగళ్లపల్లి మండల మహిళా మోర్చా అధ్యక్షురాలిగా గుర్రం అనసూయ

బలగం టీవీ, తంగళ్లపల్లి:

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా చింతల్తాన గ్రామ సర్పంచ్ గుర్రం అనసూయ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె శనివారం రోజు బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా అనసూయను చిరు సన్మానంతో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. మండల మహిళా మోర్చా ఆధ్వర్యంలో పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు.

తంగళ్లపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..

బలగం టీవీ, తంగళ్లపల్లి:

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ మోర లక్ష్మీరాజం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మునిగేల రాజుతో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, నియోజకవర్గ సర్ కోఆర్డినేటర్ జలగం ప్రవీణ్ కుమార్, ఆర్ఐ సాయి కృష్ణ, జీపీఓ ఆంజనేయులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, రేషన్ షాప్ నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దాయాదిపై భారత్ ఘన విజయం..

క్రికెట్‌లో స్వర్ణం కైవసం చేసుకున్న భారత జట్టు!

బలగం టీవీ, నగేయా

ఆసియా క్రీడలు 2026 పురుషుల క్రికెట్ టోర్నమెంట్‌లో భారత జట్టు పసిడి పతకంతో సత్తా చాటింది. శనివారం జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ పోరులో దాయాది పాకిస్తాన్‌ను 19 పరుగుల తేడాతో చిత్తు చేసిన శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని టీమిండియా స్వర్ణ పతకాన్ని ముద్దాడింది. తొలిసారి ఆసియా క్రీడల్లో క్రికెట్ స్వర్ణాన్ని గెలుచుకుని భారత పురుషుల జట్టు చరిత్ర సృష్టించగా, పాకిస్థాన్ వెండి పతకంతో సరిపెట్టుకుంది.

అభిషేక్, తిలక్ విధ్వంసం.. భారత్ భారీ స్కోరు

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆరంభంలోనే వైభవ్ సూర్యవంశీ రూపంలో వికెట్ పడినా, మిగతా బ్యాటర్లు విరుచుకుపడ్డారు. ఓపెనర్ అభిషేక్ శర్మ (28 బంతుల్లో 3 ఫోర్లు, 7 సిక్సర్లతో 61), తెలుగు కుర్రాడు తిలక్ వర్మ (22 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 51 నాటౌట్) హాఫ్ సెంచరీలతో పాక్ బౌలర్లను చెండాడారు. చివర్లో శివమ్ దూబే (15 బంతుల్లో 27) వేగంగా ఆడటంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 211 పరుగుల కొండంత లక్ష్యాన్ని నిర్దేశించింది. పాక్ బౌలర్లలో అరఫత్ మిన్హాస్ 2 వికెట్లు పడగొట్టాడు.

నవాజ్ ఒంటరి పోరాటం.. ఆఖరి ఓవర్‌లో ఉత్కంఠ

212 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో పాకిస్థాన్‌ను భారత బౌలర్లు తీవ్రంగా ఒత్తిడిలోకి నెట్టారు. 39 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన పాక్‌ను హసన్ నవాజ్ (51 బంతుల్లో 96; 5 ఫోర్లు, 7 సిక్సర్లు) తన ఒంటరి పోరాటంతో భయపెట్టాడు. వైభవ్ సూర్యవంశీ లభించిన క్యాచ్ అవకాశాన్ని జారవిడవడంతో జీవనదానం పొందిన నవాజ్, సైమ్ అయూబ్ (29)తో కలిసి నాలుగో వికెట్‌కు 87 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు.

అయితే కీలక సమయంలో శివమ్ దూబే వీరి జోడీని విడదీసి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పాడు. చివరి ఓవర్‌లో పాక్ విజయానికి 33 పరుగులు కావాల్సిన సమయంలో శివమ్ దూబే యార్కర్లతో కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పాకిస్థాన్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 192 పరుగులకే పరిమితమైంది.

సంక్షిప్త స్కోర్లు:

భారత్: 20 ఓవర్లలో 211/6 (అభిషేక్ శర్మ 61, తిలక్ వర్మ 51*; అరఫత్ మిన్హాస్ 2/25)

పాకిస్థాన్: 20 ఓవర్లలో 192/6 (హసన్ నవాజ్ 96, సైమ్ అయూబ్ 29; అక్షర్ పటేల్ 2/29, వాషింగ్టన్ సుందర్ 2/29, శివమ్ దూబే 2/33)

ఫలితం: 19 పరుగుల తేడాతో భారత్ విజయం (స్వర్ణ పతకం)

మలేషియాను చిత్తు చేసి..

వరుసగా రెండో స్వర్ణంతో పురుషుల హాకీ జట్టు.. రికార్డు!

బలగం టీవీ, హైదరాబాద్

ఆసియా క్రీడలు 2026 పురుషుల హాకీ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకుంటూ పసిడి పతకాన్ని కైవసం చేసుకుంది. శనివారం జరిగిన ఏకపక్ష ఫైనల్ పోరులో భారత్ 5-1 గోల్స్ తేడాతో మలేషియాను చిత్తు చేసింది. ఈ చారిత్రాత్మక విజయంతో వరుసగా రెండోసారి ఆసియాడ్ ఛాంపియన్‌గా నిలవడమే కాకుండా, 2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత (బెర్తు) సాధించింది. ఒకే ఆసియాడ్‌లో భారత పురుషుల, మహిళల జట్లు రెండూ స్వర్ణాలు గెలుచుకోవడం ఇదే తొలిసారి కావడం విశేషం.

హర్మన్‌ప్రీత్ కెప్టెన్సీ రికార్డు.. మ్యాచ్ విశేషాలు:

ఆట ప్రారంభంలో మలేషియా కొంత పోటీ ఇచ్చేందుకు ప్రయత్నించినప్పటికీ, భారత ఆటగాళ్ళు క్రమంగా పూర్తి ఆధిపత్యం చెలాయించారు.

భారత గోల్స్: కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ పెనాల్టీ కార్నర్ల ద్వారా (11వ, 57వ నిమిషాల్లో) రెండు గోల్స్‌తో చెలరేగగా.. జుగ్‌రాజ్ సింగ్ (24వ ని.), హార్దిక్ సింగ్ (42వ ని.), షీలానంద్ లక్రా (54వ ని.) చెరో గోల్ చేసి భారత్‌ను తిరుగులేని స్థితిలో నిలిపారు.

మలేషియా గోల్: మలేషియా తరపున మ్యాచ్ 14వ నిమిషంలో సిల్వేరియస్ ఏకైక గోల్ సాధించాడు.

చారిత్రక రికార్డులు:

5వ స్వర్ణం: ఆసియా క్రీడల చరిత్రలో భారత పురుషుల హాకీ జట్టుకు ఇది ఓవరాల్‌గా 5వ పసిడి పతకం.

పాకిస్థాన్ సరసన భారత్: ఆసియాడ్‌లో వరుసగా రెండుసార్లు స్వర్ణం నెగ్గిన దేశంగా పాకిస్థాన్ తర్వాత భారత్ మాత్రమే ఈ ఘనత సాధించింది.

రెండు పసిడిలు అందించిన తొలి కెప్టెన్: ఆసియా క్రీడల్లో భారత జట్టుకు సారథ్యం వహిస్తూ వరుసగా రెండు స్వర్ణ పతకాలు అందించిన ఏకైక కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్ సింగ్ సరికొత్త రికార్డు సృష్టించాడు. అంతేకాకుండా ఈ టోర్నీలో మొత్తం 12 గోల్స్ చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

ఫీల్డింగ్, డెత్ బౌలింగ్‌పై దృష్టి పెట్టాలి

ఆరు నుంచి ఏడు క్యాచ్‌లు జారవిడిచాం.. ప్రపంచకప్‌కు ముందు ఇది మంచిది కాదు: గిల్

బలగం టీవీ, న్యూ చండీగఢ్

ఫీల్డింగ్, డెత్ ఓవర్ల బౌలింగ్‌లో మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందని భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అన్నారు. వెస్టిండీస్‌తో శనివారం జరిగిన మూడో వన్డేలో భారత్ ఐదు వికెట్ల తేడాతో ఓడిన అనంతరం గిల్ ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రపంచకప్‌కు ముందు ఫీల్డింగ్‌లో మరింత మెరుగుపడాల్సి ఉందని పేర్కొన్నారు.

మొహాలీ సమీపంలోని ముల్లన్‌పూర్‌లో జరిగిన మ్యాచ్‌లో భారత్ 48.2 ఓవర్లలో 351 పరుగులు చేయగా, వెస్టిండీస్ లక్ష్యాన్ని ఛేదించింది. వన్డేల్లో వెస్టిండీస్‌కు ఇదే అత్యధిక పరుగుల ఛేదన కావడం విశేషం. గత మ్యాచ్‌లో భారత్ 400కుపైగా పరుగులు సమర్పించుకున్నప్పటికీ విజయం సాధించి మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను కైవసం చేసుకుంది.

మ్యాచ్ అనంతరం గిల్ మాట్లాడుతూ.. ''మా ప్రదర్శనలో చాలా అంశాలు సంతృప్తికరంగా ఉన్నాయి. అయితే కొన్ని విషయాల్లో కచ్చితంగా మెరుగుపడాలి. ఫీల్డింగ్ మరింత మెరుగ్గా ఉండాలి. ఆరు నుంచి ఏడు క్యాచ్‌లు జారవిడిచాం. ప్రపంచకప్‌కు ముందు ఇది మంచి సంకేతం కాదు'' అని అన్నారు.

డెత్ ఓవర్ల బౌలింగ్‌పైనా స్పష్టత అవసరమని గిల్ పేర్కొన్నారు. ప్రత్యర్థి ఐదు లేదా ఆరు వికెట్లు కోల్పోయిన సమయంలో దాడి చేయాలా, రక్షణాత్మకంగా బౌలింగ్ చేయాలా అనే విషయంలో స్పష్టత లేకపోతోందన్నారు. డెత్ ఓవర్లను చాలా ముందుగానే ప్రారంభిస్తున్నామా, లేక మధ్య ఓవర్ల తరహాలోనే బౌలింగ్ చేస్తున్నామా అనే దానిపై స్పష్టత రావాల్సి ఉందని తెలిపారు.

ధోనీ సలహా ఉపయోగపడింది

వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్ 143 బంతుల్లో అజేయంగా 162 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. రెండో వన్డేలోనూ హోప్ సెంచరీ సాధించారు. తన ఆటతీరు మెరుగుపడటంలో భారత మాజీ కెప్టెన్ ఎం.ఎస్. ధోనీ సలహా ఎంతో ఉపయోగపడిందని హోప్ తెలిపారు.

ధోనీతో జరిగిన సంభాషణను గుర్తుచేసుకున్న హోప్.. ''మీరు అనుకునేదానికంటే ఆటలో మీకు ఎక్కువ సమయం ఉంటుందని ధోనీ చెప్పారు. ఫలితంపై ఎక్కువగా దృష్టి పెట్టకుండా, ప్రక్రియపై దృష్టి పెట్టాలని సూచించారు. ఆటను వీలైనంతగా విభజించుకుని, చివరి దశలో బౌండరీలు సాధించేందుకు మార్గాలను అన్వేషించాలని ఆయన చెప్పిన సలహా నాకు ఉపయోగపడింది'' అని పేర్కొన్నారు.

3వ వన్డేలో వెస్టిండీస్ సంచలన విజయం

హోప్ వీరోచిత సెంచరీ.. భారత్‌కు షాక్ ఇచ్చినా సిరీస్ మనదే!

బలగం టీవీ, న్యూ చండీగఢ్

మొహాలీ సమీపంలోని న్యూ చండీగఢ్ పీసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన ఆఖరి వన్డేలో వెస్టిండీస్ 5 వికెట్ల తేడాతో భారత్‌పై సంచలన విజయం సాధించింది. కేఎల్ రాహుల్ అద్భుత శతకంతో భారత్ 351 పరుగుల కొండంత లక్ష్యాన్ని నిర్దేశించినా.. విండీస్ కెప్టెన్ షై హోప్ వీరోచిత బ్యాటింగ్‌తో కరేబియన్ జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఆఖరి వన్డేలో భారత్ ఓడినప్పటికీ, తొలి రెండు మ్యాచ్‌లు గెలిచిన రోహిత్ సేన 2-1 తేడాతో వన్డే సిరీస్‌ను కైవసం చేసుకుంది.

రాహుల్ మెరుపులు.. భారత్ భారీ స్కోరు

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 351 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ రోహిత్ శర్మ (92) బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడగా, మిడిల్ ఆర్డర్‌లో కేఎల్ రాహుల్ (87 బంతుల్లో 129 నాటౌట్) విధ్వంసకర శతకంతో చెలరేగాడు. మైదానం నలుమూలలా బౌండరీల వర్షం కురిపించిన రాహుల్ మెరుపులతో భారత్ విండీస్ ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది.

హోప్ కెప్టెన్ ఇన్నింగ్స్.. విండీస్ చారిత్రాత్మక ఛేజింగ్

352 పరుగుల కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన వెస్టిండీస్ ఆరంభం నుంచే నెట్ రన్‌రేట్ తగ్గకుండా ఆడింది. కెప్టెన్-వికెట్ కీపర్ షై హోప్ (162 నాటౌట్) కెరీర్‌లో 21వ శతకంతో వీరవిహారం చేశాడు. అతనికి తోడుగా అమీర్ జంగో (67) వరుసగా మూడో అర్ధశతకంతో రాణించి రెండో వికెట్‌కు శతక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు.

ఆఖరి 10 ఓవర్లలో 81 పరుగులు కావాల్సిన దశలో కుల్దీప్ యాదవ్, అన్షుల్ కాంబోజ్ వికెట్లు తీసి ఒత్తిడి పెంచినప్పటికీ హోప్ నిలకడగా ఆడాడు. ఆఖరి ఓవర్లలో భారత్ స్లో ఓవర్ రేట్ కారణంతో సర్కిల్ వెలుపల ఒక ఫీల్డర్‌ను కోల్పోవడం వెస్టిండీస్‌కు కలిసి వచ్చింది. అన్షుల్ కాంబోజ్ వేసిన ఒకే ఓవర్లో హోప్ 22 పరుగులు రాబట్టడంతో మ్యాచ్ విండీస్ వైపు తిరిగింది. దాంతో విండీస్ మరో 10 బంతులు మిగిలుండగానే 48.2 ఓవర్లలో 5 వికెట్లకు 352 పరుగులు చేసి రికార్డు ఛేజింగ్ సాధించింది.

భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య మొదటి టీ20 మ్యాచ్ అక్టోబర్ 6న జరగనుంది.

సంక్షిప్త స్కోర్లు:

భారత్: 50 ఓవర్లలో 351/7 (కేఎల్ రాహుల్ 129 నాటౌట్, రోహిత్ శర్మ 92)

ధీరజ్‌పై నీరజ్ చౌహాన్ సంచలన విజయం..

బలగం టీవీ, నగేయా

ఆసియా క్రీడలు 2026 విలువిద్య (ఆర్చరీ) విభాగంలో భారత్ మరో చారిత్రాత్మక ఘనత సాధించింది. శనివారం జరిగిన పురుషుల రికర్వ్ ఇండివిజువల్ కాంస్య పతక పోరులో నీరజ్ చౌహాన్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. టాప్ సీడ్, స్వదేశీ ఆర్చర్ ధీరజ్ బొమ్మదేవరను 6-4 తేడాతో ఓడించి కాంస్య పతకాన్ని ముద్దాడాడు. ఒకానొక దశలో 2-4 తేడాతో వెనుకబడిన నీరజ్.. తీవ్ర ఒత్తిడిని జయించి వరుస సెట్లలో నెగ్గి చిరస్మరణీయ విజయాన్ని అందుకున్నాడు.

చరిత్ర సృష్టించిన నీరజ్ చౌహాన్:

ఆసియా క్రీడల చరిత్రలో పురుషుల ఇండివిజువల్ రికర్వ్ విభాగంలో పతకం సాధించిన రెండో భారత ఆర్చర్‌గా నీరజ్ చౌహాన్ రికార్డు సృష్టించాడు. గతంలో 2010 గ్వాంగ్‌జౌ ఆసియాడ్‌లో తరుణ్‌దీప్ రాయ్ రజత పతకం సాధించగా, మళ్లీ ఇన్నాళ్లకు నీరజ్ ఈ విభాగంలో పతకం గెలిచాడు.

రోమాంచక కాంస్య పోరు:

మొదటి సెట్‌ను నీరజ్ గెలుచుకోగా, ఆ తర్వాత ధీరజ్ వరుసగా మూడు 10 పాయింట్లు సాధించి 4-2తో ముందంజ వేశాడు.

నాల్గో సెట్‌లో నీరజ్ మూడు పర్ఫెక్ట్ 10లతో బౌన్స్ బ్యాక్ అయి స్కోరును 4-4తో సమం చేశాడు.

ఉత్కంఠభరితంగా సాగిన చివరి ఐదో సెట్‌లో నీరజ్ 10, 9, 10 పాయింట్లతో మొత్తం 29 సాధించగా.. ధీరజ్ (8, 10, 10) 28 పాయింట్లు మాత్రమే చేయడంతో నీరజ్ 6-4తో మ్యాచ్‌తో పాటు కాంస్యాన్ని సొంతం చేసుకున్నాడు.

ఆర్చరీలో భారత్ నంబర్ 1: ఈ కాంస్యంతో భారత్ తన ఆర్చరీ ప్రచారాన్ని అగ్రస్థానంలో ముగించింది. ఓవరాల్‌గా 5 స్వర్ణాలు, 2 రజతాలు, 2 కాంస్యాలతో మొత్తం 9 పతకాలు సాధించి ఆర్చరీ పతకాల పట్టికలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. కాగా, అంతకుముందు జరిగిన పురుషుల టీమ్ ఈవెంట్‌లో నీరజ్, ధీరజ్ ఇద్దరూ కలిసి రజత పతకం సాధించిన సంగతి తెలిసిందే.

భారత్‌పై బ్రెజిల్ 4-0తో విజయం

గట్టి పోటీ ఇచ్చినా తగ్గని ప్రత్యర్థి ఆధిపత్యం!

బలగం టీవీ, కోల్‌కతా

చారిత్రాత్మక ఫిఫా (FIFA) అంతర్జాతీయ ఫ్రెండ్లీ మ్యాచ్‌లో భారత ఫుట్‌బాల్ జట్టుపై పదునైన ఆటతీరుతో బ్రెజిల్ 4-0 తేడాతో విజయం సాధించింది. కోల్‌కతాలోని వివేకానంద యువ భారతి క్రీడాంగణంలో శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో 51,402 మంది ఉత్సాహభరిత ప్రేక్షకుల మధ్య భారత జట్టు తొలి 25 నిమిషాల పాటు బ్రెజిల్‌కు గట్టి పోటీ ఇచ్చింది. అయితే, ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్ అయిన బ్రెజిల్ జట్టు క్లాస్ ముందు భారత్ డిఫెన్స్ విలవిలలాడింది.

తొలి అర్ధభాగంలో బ్రెజిల్ ఆధిపత్యం

ఇటీవల పనామాతో జరిగిన మ్యాచ్‌లో 1-1తో డ్రా చేసుకున్న భారత్, హెడ్ కోచ్ ఖాలిద్ జమీల్ మార్గదర్శకత్వంలో అనిరుధ్ థాపా, సహల్ అబ్దుల్ సమద్‌లను బరిలోకి దించింది. మ్యాచ్ ఆరంభంలో రియల్ మాడ్రిడ్ స్టార్ వినీషియస్ జూనియర్, దాడికి దిగిన వేళ అనిరుధ్ థాపా అద్భుతంగా అడ్డుకున్నాడు. మన్వీర్ సింగ్, రయాన్ విలియమ్స్ కౌంటర్ ఎటాకింగ్‌తో భారత్‌కు మంచి అవకాశాలు కల్పించారు.

అయితే 28వ నిమిషంలో ఎస్టెవావో బాక్స్ వెలుపలి నుంచి కొట్టిన పవర్‌ఫుల్ షాట్‌ను భారత గోల్‌కీపర్ గుర్‌ప్రీత్ సింగ్ సంధు ఆపడంలో విఫలం కావడంతో బ్రెజిల్‌కు తొలి గోల్ లభించింది. ఆ తర్వాత 42వ నిమిషంలో పెడ్రో కొట్టిన షాట్‌ను గుర్‌ప్రీత్ సరిగ్గా అంచనా వేయకపోవడంతో బ్రెజిల్ 2-0 ఆధిక్యంతో ప్రథమార్ధాన్ని ముగించింది.

రెండో అర్ధభాగంలోనూ అదే జోరు

ద్వితీయార్ధంలో భారత్ గోల్‌కీపర్ గుర్‌ప్రీత్ స్థానంలో ఈస్ట్ బెంగాల్ ఆటగాడు ప్రభ్‌సుఖాన్ సింగ్ గిల్‌ను మైదానంలోకి దించింది. భారత్ నుంచి మన్వీర్ సింగ్, రయాన్ విలియమ్స్ గోల్ కోసం తీవ్రంగా శ్రమించినప్పటికీ, బ్రెజిల్ డిఫెన్స్ ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు.

58వ నిమిషంలో భారత డిఫెండర్ బిజోయ్ చేసిన పొరపాటును అనుకూలంగా మార్చుకున్న బ్రెజిల్ ప్లేయర్ శామ్యూల్ లినో అద్భుత గోల్ సాధించాడు. ఇక ఇంజ్యూరీ టైమ్‌లో (90+5వ నిమిషంలో) శామ్యూల్ లినో మరొక గోల్ సాధించి తన ఖాతాలో రెండు గోల్స్ వేసుకోవడమే కాకుండా, బ్రెజిల్‌కు 4-0తో తిరుగులేని విజయాన్ని అందించాడు. ఆఖరి వరకు ఓదార్పు గోల్ కోసం భారత్ ప్రయత్నించినా ఫలితం దక్కలేదు.

గోల్స్ విశేషాలు:

బ్రెజిల్: ఎస్టెవావో (28వ నిమిషం), పెడ్రో (42వ నిమిషం), శామ్యూల్ లినో (58వ, 90+5వ నిమిషాలు).



నేటి నుంచి ఆసియా మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్

బలగం టీవీ, బెంగళూరు

ఐటి రాజధాని బెంగళూరు నగరంలో రెండవ ఆసియా మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం (అక్టోబర్ 4) నుంచి అట్టహాసంగా ప్రారంభం కానున్నాయి. అక్టోబర్ 10 వరకు సాగే ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో ఆసియా ఖండవ్యాప్తంగా వివిధ దేశాల నుంచి 1,500 మందికి పైగా స్విమ్మింగ్ అథ్లెట్లు పాల్గొనడానికి సిద్ధమయ్యారు.

ఆసియా ఆక్వాటిక్స్ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ నిర్వహణ

ఆసియా ఆక్వాటిక్స్ (Asia Aquatics) నేతృత్వంలో స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (SFI) ఈ ఛాంపియన్‌షిప్‌కు అతిథ్యమిస్తుండగా, కర్ణాటక స్విమ్మింగ్ అసోసియేషన్ (KSA) స్థానిక నిర్వహణ భాగస్వామిగా వ్యవహరిస్తోంది. ఈ పోటీలలో భారత్‌తో పాటు శ్రీలంక, ఇరాన్, థాయిలాండ్, జపాన్, చైనా, ఒమాన్, మలేషియా, దక్షిణ కొరియా దేశాల నుంచి వేర్వేరు వయో విభాగాలకు చెందిన ఈతగాళ్లు పాల్గొంటున్నారు. కాగా, తొలి ఆసియా మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ 2016లో జపాన్ వేదికగా జరిగింది.

పెరుగుతున్న ఈత ప్రాచుర్యం: మోనాల్ చోక్సీ

ఈ ఛాంపియన్‌షిప్ గురించి స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (SFI) ప్రధాన కార్యదర్శి మోనాల్ చోక్సీ మాట్లాడుతూ.. "ఈ టోర్నీలో 1,000 మందికి పైగా భారతీయ స్విమ్మర్లు సహా మొత్తం 1,500 మంది పాల్గొనడం సంతోషకరం. ఇది ఆసియా వ్యాప్తంగా మాస్టర్స్ స్విమ్మింగ్ □□□□డకు ఉన్న పెరుగుతున్న ప్రాచుర్యానికి, క్రీడాకారుల ఆసక్తికి నిదర్శనం" అని పేర్కొన్నారు.

పసిడి పతకాల మోత

ఒక్క రోజే ఐదు స్వర్ణాలు.. భారత్ ఖాతాలో మరో నాలుగు పతకాలు

బలగం టీవీ, హైదరాబాద్

2026 ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు పతకాల వేట కొనసాగిస్తున్నారు. శుక్రవారం ఆరు స్వర్ణాలు సాధించిన భారత క్రీడాకారులు శనివారం కూడా ఐదు బంగారు పతకాలు కొల్లగొట్టారు. స్వర్ణాలతో పాటు రెండు రజతాలు, రెండు కాంస్య పతకాలు భారత్ ఖాతాలో చేచింది.

మహిళల వ్యక్తిగత రికర్వ్ ఆర్చరీలో కుంకుమ్ మెహోద్ స్వర్ణ పతకం సాధించింది. దక్షిణ కొరియాకు చెందిన ఓ యెజిన్‌తో జరిగిన ఫైనల్లో తీవ్ర ఒత్తిడిని అధిగమించిన కుంకుమ్ 5-5తో స్కోరు సమమైన అనంతరం షూటౌట్‌లో విజయం సాధించింది. దీంతో ఆసియా క్రీడల మహిళల వ్యక్తిగత రికర్వ్ విభాగంలో భారత్‌కు స్వర్ణ పతకం అందించిన తొలి ఆర్చరీ క్రీడాకారిణిగా నిలిచింది.గోల్ఫ్‌లో ప్రణవి ఉర్స్ చరిత్ర సృష్టించింది. ఆసియా క్రీడల్లో మహిళల వ్యక్తిగత గోల్ఫ్‌లో స్వర్ణం సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా నిలిచింది. 23 ఏళ్ల ప్రణవి నాలుగు రౌండ్లలో 15 అండర్ 265 స్కోరుతో ప్రత్యర్థుల కంటే ఒక స్ట్రోక్ ఆధిక్యంలో నిలిచి పసిడి పతకాన్ని కైవసం చేసుకుంది.

భారత పురుషుల క్రికెట్ జట్టు అంచనాలకు తగ్గట్టుగా రాణించి స్వర్ణ పతకం సాధించింది. ఫైనల్లో పాకిస్థాన్‌ను 19 పరుగుల తేడాతో ఓడించింది. పురుషుల హాకీ జట్టు కూడా స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. మలేసియాతో జరిగిన ఫైనల్లో భారత్ 5-1 తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో 2028 లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌కు కూడా భారత జట్టు అర్హత సాధించింది.

రెజ్లింగ్‌లో భారత్‌కు మూడు పతకాలు లభించాయి. పురుషుల 57 కిలోల ఫ్రీ స్టయిల్‌లో అమన్ సెహ్రావత్ స్వర్ణం సాధించాడు. ఫైనల్లో ఉత్తర కొరియాకు చెందిన ప్రపంచ ఛాంపియన్ హన్ చాంగ్ సంగ్‌ను 11-7 తేడాతో ఓడించాడు.

ఆసియా క్రీడల్లో నాలుగో స్థానంలో భారత్

ఆసియా క్రీడల్లో 14వ రోజు ముగిసే సమయానికి భారత్ 21 స్వర్ణాలు, 27 రజతాలు, 37 కాంస్య పతకాలతో మొత్తం 85 పతకాలు సాధించి నాలుగో స్థానంలో కొనసాగుతోంది. చైనా 169 స్వర్ణాలు, 89 రజతాలు, 83 కాంస్యాలతో మొత్తం 341 పతకాలతో అగ్రస్థానంలో ఉంది. జపాన్ 83 స్వర్ణాలు, 95 రజతాలు, 91 కాంస్యాలతో 269 పతకాలతో రెండో స్థానంలో, దక్షిణ కొరియా 39 స్వర్ణాలు, 43 రజతాలు, 68 కాంస్యాలతో 150 పతకాలతో మూడో స్థానంలో ఉన్నాయి. భారత్ తర్వాత ఉజ్బెకిస్థాన్ 21 స్వర్ణాలు, 25 రజతాలు, 24 కాంస్యాలతో 70 పతకాలతో ఐదో స్థానంలో ఉంది. ఇరాన్ 19 స్వర్ణాలు, 18 రజతాలు, 15 కాంస్యాలతో 52 పతకాలు సాధించి ఆరో స్థానంలో, థాయ్‌లాండ్ 18 స్వర్ణాలు, 13 రజతాలు, 21 కాంస్యాలతో 52 పతకాలతో ఏడో స్థానంలో ఉన్నాయి. కజకిస్థాన్ 12 స్వర్ణాలు, 24 రజతాలు, 48 కాంస్యాలతో 84 పతకాలతో ఎనిమిదో స్థానంలో, హాంకాంగ్ చైనా 11 స్వర్ణాలు, 19 రజతాలు, 24 కాంస్యాలతో 54 పతకాలతో తొమ్మిదో స్థానంలో, బహ్రెయిన్ 11 స్వర్ణాలు, 5 రజతాలు, 6 కాంస్యాలతో 22 పతకాలతో పదో స్థానంలో ఉన్నాయి. మలేసియా 9 స్వర్ణాలు, 7 రజతాలు, 16 కాంస్యాలతో 32 పతకాలు సాధించి 11వ స్థానంలో ఉంది. ఉత్తర కొరియా 7 స్వర్ణాలు, 13 రజతాలు, 9 కాంస్యాలతో 29 పతకాలతో 12వ స్థానంలో, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ 7 స్వర్ణాలు, 4 రజతాలు, ఒక కాంస్యంతో 12 పతకాలతో 13వ స్థానంలో ఉన్నాయి.చైనీస్ తైపీ 5 స్వర్ణాలు, 17 రజతాలు, 33 కాంస్యాలతో 55 పతకాలతో 14వ స్థానంలో, ఇండోనేషియా 5 స్వర్ణాలు, 11 రజతాలు, 23 కాంస్యాలతో 39 పతకాలతో 15వ స్థానంలో ఉన్నాయి. ఖతార్ 5 స్వర్ణాలు, 6 రజతాలు, 5 కాంస్యాలతో 16 పతకాలతో 16వ స్థానంలో, ఫిలిప్పీన్స్ 4 స్వర్ణాలు, 9 రజతాలు, 16 కాంస్యాలతో 29 పతకాలతో 17వ స్థానంలో ఉంది.

'రాకా'లో ఐశ్వర్య లక్ష్మి లేనట్లే?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'రాకా'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అల్లు అర్జున్ కెరీర్‌లోనే అత్యంత భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాను అంతర్జాతీయ స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకునేలా తెరకెక్కిస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది. దీంతో సినిమా కథ, నటీనటులు, సాంకేతిక నిపుణులకు సంబంధించిన ప్రతి అప్‌డేట్‌పై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా ఈ సినిమాలో అల్లు అర్జున్ సరసన పలువురు ప్రముఖ కథానాయికలు కనిపించనున్నారనే వార్తలు కొంతకాలంగా వినిపిస్తున్నాయి. దీపికా పదుకొణె, రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్ వంటి పేర్లు ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌తో ముడిపడి ప్రచారంలో ఉన్నాయి. ఈ క్రమంలో మరో హీరోయిన్ పేరు కూడా తెరపైకి వచ్చింది. మలయాళంతో పాటు తెలుగు, తమిళ సినిమాల్లోనూ గుర్తింపు తెచ్చుకున్న ఐశ్వర్య లక్ష్మి 'రాకా'లో నటించబోతున్నారంటూ ఇటీవల సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ఈ వార్త అభిమానుల్లోనూ ఆసక్తిని పెంచింది. అయితే తాజాగా ఈ ప్రచారంపై ఐశ్వర్య లక్ష్మి స్వయంగా స్పందించింది. తాను 'రాకా' సినిమాలో భాగం కాదని ఆమె స్పష్టం చేసింది. అంతేకాదు, తనను ఎవరైనా ఈ సినిమాలో చేర్చాలని సరదాగా స్పందించడం ఆసక్తికరంగా మారింది. దీంతో ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఐశ్వర్య లక్ష్మి 'రాకా' తారాగణంలో లేరని భావించవచ్చు. అయితే సినిమా విడుదలకు ఇంకా సమయం ఉండటంతో భవిష్యత్తులో తారాగణానికి సంబంధించి మరిన్ని అధికారిక ప్రకటనలు వచ్చే అవకాశం ఉంది. అల్లు అర్జున్, అట్లీ కలయికలో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. అట్లీ గతంలో భారీ కమర్షియల్ అంశాలతో సినిమాలను తెరకెక్కించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇప్పుడు అల్లు అర్జున్‌తో కలిసి చేస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను మరింత భారీ స్థాయిలో రూపొందిస్తున్నట్లు సమాచారం. సినిమాలో పలువురు ప్రముఖ నటీనటులు భాగం కానున్నారనే ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా కథకు అనుగుణంగా ఒకటి కంటే ఎక్కువ కీలక మహిళా పాత్రలు ఉండనున్నాయని, వాటి కోసం స్టార్ హీరోయిన్లను తీసుకుంటున్నారని టాక్ వినిపిస్తోంది. అయితే పూర్తి తారాగణంపై చిత్రబృందం అధికారికంగా ప్రకటించే వరకు ప్రచారంలో ఉన్న పేర్లను నిర్ధారించలేం. 'రాకా' సినిమాకు సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నారు. భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌ను సన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. కథ, నటీనటులు, సాంకేతిక విభాగం ఇలా ప్రతి విషయంలోనూ భారీగా ప్లాన్ చేస్తున్న ఈ సినిమా అల్లు అర్జున్ అభిమానుల్లోనే కాకుండా ఇతర భాషల ప్రేక్షకుల్లోనూ ఆసక్తిని పెంచుతోంది.

'ది ప్యారడైజ్' వసూళ్లే సాక్ష్యం..

నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ

సినిమా రివ్యూలకు, బాక్సాఫీస్ కలెక్షన్లకు ప్రత్యక్ష సంబంధం ఉండదని సీనియర్ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ స్పష్టం చేశారు. ఇటీవల విడుదలైన నాని పీరియడ్ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' విజయాన్నే ఇందుకు నిదర్శనంగా ఆయన పేర్కొన్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రానికి మిశ్రమ, నెగెటివ్ రివ్యూలు వచ్చినా వసూళ్లు నిలకడగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన తమ్మారెడ్డి, "ది ప్యారడైజ్ సినిమా ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే రూ.150 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఒక్క భారత మార్కెట్లోనే రూ.120 కోట్ల వరకు రాబట్టింది. సినిమాను అధిక ధరలకు కొనుగోలు చేసిన బయ్యర్లు ప్రస్తుతం నష్టాల నుంచి బయటపడుతున్నారు. నైజాం ఏరియా డిస్ట్రిబ్యూటర్లు లాభాల్లోకి అడుగుపెట్టారు" అని వివరించారు. "రివ్యూలకు, వసూళ్లకు సంబంధం లేదని నేను మొదటి నుంచి చెబుతున్నాను. ఒకవేళ నెగెటివ్ రివ్యూల ప్రభావం నిజంగా ఉంటే, సినిమా వసూళ్లు వెంటనే పడిపోవాలి. కానీ ఈ చిత్రం రూ.100 కోట్ల మార్కును దాటి ఇప్పటికీ నిలబడింది" అని తమ్మారెడ్డి వ్యాఖ్యానించారు. సినిమాపై ఉద్దేశపూర్వకంగా నెగెటివ్ ప్రచారాలు జరిగాయని తాను భావించడం లేదని, కానీ డబ్బులిచ్చి ఒక సినిమాను దెబ్బతీయడం మాత్రం మహా పాపమని ఆయన అన్నారు. ప్రేక్షకుల ఆదరణ ఉన్నప్పుడు విమర్శలు, పైరసీ వంటివి సినిమా విజయాన్ని ఆపలేవని ఆయన అభిప్రాయపడ్డారు.

రచితా రామ్ బుగ్గలు గిల్లిన అభిమాని

కన్నడ స్టార్ హీరోయిన్, 'డింపుల్ క్వీన్'గా పేరుగాంచిన రచితా రామ్‌కు తన పుట్టినరోజు వేడుకల్లో ఒక అభిమాని నుంచి ఊహించని, ఆసక్తికరమైన అనుభవం ఎదురైంది. సెల్ఫీ తీసుకున్న ఆనందంలో ఓ యువకుడు ఆమె బుగ్గలు గిల్లగా, రచిత ఏమాత్రం కోపగించు కోకుండా చిరునవ్వుతో స్పందించి తన అభిమానుల మనసు గెలుచుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే, ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా రచితా రామ్ తన పుట్టిన రోజును అభిమానుల మధ్య ఘనంగా జరుపు కున్నారు. అక్టోబర్ 3న అర్ధరాత్రి నుంచే బెంగళూరులోని ఆర్‌ఆర్ నగర్‌లో ఉన్న ఆమె నివాసం వద్దకు భారీ సంఖ్యలో అభిమానులు చేరుకున్నారు. ఆమె నటించిన పాత్రల భారీ కటౌట్లతో ఆ ప్రాంతమంతా పండగ వాతావరణం నెలకొంది. అభిమానుల ప్రేమకు స్పందించిన రచిత, వారితో కలిసి ఫొటోలు దిగు తూ సందడి చేశారు. ఈ క్రమంలోనే ఓ యు వకుడు సెల్ఫీ తీసుకున్న తర్వాత ఆప్యాయంగా ఆమె రెండు బుగ్గలను గిల్లాడు. ఈ అనూహ్య పరిణామానికి రచిత ఒక్క క్షణం ఆశ్చర్యపోయినా, వెంటనే తేరుకుని నవ్వేశారు. అభిమాని అత్యుత్సాహాన్ని ఆమె సానుకూలంగా తీసుకోవడం అందరినీ ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో భాగంగా, గాయకుడు సునీల్ ఆమె కోసం ప్రత్యేకంగా స్వరపరిచిన 'అచ్చు మెచ్చు రచ్చు' అనే పాటను ఆలపించడం మరో విశేషం. అభిమానుల ప్రేమకు భావోద్వేగానికి గురైన రచిత, మైక్ అందుకుని ప్రసంగించారు. "మీరు అరవాల్సిన పనిలేదు, మీకోసం నేను అరుస్తాను" అంటూ, సరైన మార్గంలో డబ్బు సంపాదించాలని, ఇతరులకు సహాయం చేయాలని అభిమానులకు సూచించారు.

'మొహబ్బత్' సినిమా టీజర్ ఆవిష్కరణ!

సంతోష్ రాజా, శ్రేయాస్ సేన్ ప్రధాన జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'మొహబ్బత్'. ఏబీఎస్ ప్రొడక్షన్స్ పతాకంపై మ్యాక్ దర్శకత్వంలో అఫ్రోజ్ షేక్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రాయలసీమ నేపథ్యంలో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా రూపుదిద్దుకుంటున్న ఈ మ్యూజికల్ ఎమోషనల్ లవ్‌స్టోరీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ ఆవిష్కరణోత్సవం శుక్రవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ ప్రత్యేక వేడుకకు ప్రముఖ హీరో నవదీప్ మరియు టాలెంటెడ్ డైరెక్టర్ కరుణకుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వీరితో పాటు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సలీమ్ షేక్, దర్శకుడు మ్యాక్, సినిమాటోగ్రఫర్ వైఎస్ కృష్ణ, రచయిత కలాం, నటులు అజయ్ ఘోష్, ఈశ్వర్ సాయి, మనోజ్, సాత్విక్, సంతోషి, దుర్గ తదితరులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేదికపై చిత్ర యూనిట్ సభ్యుల సమక్షంలో హీరో నవదీప్ సినిమా టీజర్‌ను ఆవిష్కరించి, చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. నవదీప్ మాట్లాడుతూ.. నిర్మాత అఫ్రోజ్ అమెరికాలో మంచి ఉద్యోగం చేస్తూనే, తన సొంత ఊరిలో ఒక స్కూల్‌ను నిర్మించడమే కాకుండా, ఇప్పుడు తన కలల సినిమాను ప్రొడ్యూస్ చేస్తున్నారు. వారు ఎంతో అంకితభావం ఉన్న నిర్మాతలుగా కనిపిస్తున్నారు. ఈ సినిమా ద్వారా దర్శకుడు ఎంతో మంది కొత్త టాలెంటెడ్ నటీనటులను ఇండస్ట్రీకి పరిచయం చేసి ప్రోత్సహించడం అభినందనీయం. చిత్రంలోని విజువల్స్ మరియు టీజర్ చాలా అద్భుతంగా ఉన్నాయి. ఈ సినిమా ఘన విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని అన్నారు. నటుడు అజయ్ ఘోష్ మాట్లాడుతూ.. అమెరికాలో సుమారు 25 సంవత్సరాలుగా ఉద్యోగం చేసిన అఫ్రోజ్ గారు, ఇన్నేళ్ల తర్వాత సినిమా తీయాలనే తన కలను నిజం చేసుకుంటున్నారు. సినిమా నిర్మాణం అనేది సామాన్యమైన విషయం కాదు, ఇదొక ఎంతో టఫ్ జాబ్. అలాంటి రంగంలో అడుగుపెట్టిన వీరు ఇండస్ట్రీలో మంచి నిర్మాతలుగా ఉన్నత స్థాయికి చేరాలని ఆశిస్తున్నాను. ఇది 'ప్రేమిస్తే' సినిమాను తలపించేలా సాగే ఓ డిఫరెంట్ అండ్ ఎమోషనల్ లవ్‌స్టోరీ. రాయలసీమ వాస్తవ సంఘటనల నేపథ్యంలో సాగే ఈ కథ ప్రతీ ఒక్కరిని ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా సునీల్ కశ్యప్ అందించిన సంగీతం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తుంది" అని పేర్కొన్నారు.

'ఎవ్వరినీ వదిలిపెట్టను'

'చుట్టమల్లే' మార్ఫింగ్ వీడియోపై ఎన్టీఆర్ ఫైర్

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్?ను దుర్వినియోగం చేస్తూ క్రియేట్ చేసిన 'చుట్టమల్లే ' సాంగ్ మార్ఫింగ్ వీడియోపై స్టార్ నటుడు జూనియర్ ఎన్టీఆర్ స్పందించారు. ఏఐని ఉపయోగించి ఇలాంటి పనులు చేయడాన్ని నీచమైన చర్యగా అభివర్ణించారు. ఇది అసహ్యకరమైన, రోత పుట్టించే సిగ్గుమాలిన చర్య అని మండిపడ్డారు. దీని వెనుక ఉన్న వాళ్లను ఎవరినీ వదిలిపెట్టబోనని హెచ్చరించారు. ఈ మేరకు ఎక్స్? వేదికగా ఓ పోస్టు పెట్టారు. 'స్త్రీలను తల్లులుగా, దేవతలుగా పూజించే గడ్డ ఇది. ఈ 'మాతృదేవో భవ' అనేది ఒక మాట మాత్రమే కాదు. ఇది మన సంస్కృతిలో భాగం. అలాంటి ఈ గడ్డపై పుట్టిన కొందరు వ్యక్తులు, ఒక స్త్రీని అత్యంత నీచమైన రీతిలో అవమానించడానికి ఏఐని ఉపయోగించేలా దిగజారిపోయారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఇంతటి నీచమైన దాన్ని సృష్టించేందుకు ఉపయోగించడం మాటల్లో చెప్పలేనంత సిగ్గుచేటు. చుట్టమల్లె వీడియోను మార్ఫింగ్ చేసిన ఘటన వెనుక ఉన్న వాళ్లను ఎవ్వరినీ నేను వదిలిపెట్టను. దీన్ని సృష్టించిన వారిపై, సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తున్న వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటాను. దయచేసి ఇలాంటి కంటెంట్‌ను చూడవద్దు, ఇతరులకు షేర్ చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు ఒకరికి జరిగింది. రేపు మీ తల్లి, సోదరి, భార్య లేదా కుమార్తె కావచ్చు. ఇది ఒక తీవ్రమైన సమస్య. ఏఐ దుర్వినియోగం చేయకుండా కఠినమైన నిబంధనలను తీసుకురావాలని నేను రాష్ట్ర, భారత ప్రభుత్వాన్ని కోరుతున్నాను' అని ఎన్టీఆర్ ఎక్స్?లో పోస్టు చేశారు. అయితే చుట్టమల్లే పాటను ఎవరో ఏఐ ఉపయోగించి మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. దీనిపైనే ఎన్టీఆర్ ఫైర్ అయ్యారు. ? కాగా, 2024లో వచ్చిన దేవర సినిమాలోని చుట్టమల్లే పాట సూపర్ హిట్టయ్యింది. ఇందులో ఎన్టీఆర్– జాన్వీ కపూర్ డాన్స్ ఆకట్టుకుంది. రామజోగయ్య శాస్త్రి ఈ పాటకు లిరిక్స్ అందించగా, శిల్పా రావు ఆలపించారు. అనిరుధ్ రవిచంద్రన్‌సంగీతంఅందించారు. ఈ పాటకు యూట్యూబ్?లో 100 మిలియన్ వ్యూస్ వచ్చాయి. కాగా, హీరోయిన్లు డీప్?ఫేక్ బారిన పడడం ఇదేం తొలిసారి కాదు. గతంలోనూ పలు ఇండస్ట్రీలకు చెందిన హీరోయిన్లకు ఇలాంచి ఛేదు అనుభవం ఎదురైంది. మార్ఫింగ్ వీడియోలతో సోషల్ మీడియాలో ట్రోలింగ్ ఎదుర్కొన్నారు. ఇటీవల 'అర్జున్ రెడ్డి' ఫేమ్ హీరోయిన్ శాలిని పాండే కూడా ఏఐ డీప్‌ఫేక్ బారిన పడ్డారు. ఆమెపై అభ్యంత రకరంగా వీడియోలు రూపొందించి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఈ వీడియోలపై శాలిని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు వీడియోలను ఎవరు షేర్ చేయొద్దని, డౌన్?లోడ్ చేయొద్దని కోరా రు. అంతకు ముందు మృణాల్ ఠాకూర్, కీర్తి సురేశ్, రష్మిక మంధన్నా, కత్రినా కైఫ్‌కు ఇలాంటి ఛేదు అనుభవం ఎదురైంది. ఇలాంటి వాటిపై పలువురు ఇప్పటికే చట్టపరమైన చర్యలు తీసుకున్నారు.

నేను చాలా అదృష్టవంతుడిని..

టాలీవుడ్ లవ్ బర్డ్స్ రష్మిక మందన్న, విజయ్ దేవరకొండలు తమ సుదీర్ఘ ప్రేమాయణానికి తెరదించి ఈ ఏడాది ఫిబ్రవరిలో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. ఉదయ్‌పూర్‌లో తెలుగు, కొడవ సాంప్రదాయాల ప్రకారం వీరి వివాహం ఘనంగా జరిగింది. పెళ్లి తర్వాత తొలిసారిగా ఈ జంట కలిసి నటిస్తోంది. అదే రణబాలి.. రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబర్ 16న వరల్డ్ వైడ్‌గా విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషనల్ కార్యక్రమాల్లో భాగంగా ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రష్మిక– విజయ్ దేవరకొండలు పాల్గొన్నారు. రణబాలి సినిమా కోసం ఎంతో కష్టపడి పనిచేశాం.. అప్పట్లో వరి అన్నం దొరకడమే కష్టంగా ఉండేది. ఆ ఫీల్ తీసుకురావడానికి కొన్ని షాట్స్ కోసం మంచినీరు మాత్రమే తీసుకుని మూడు రోజుల పాటు ఉన్నాం. ఇందుకోసం రోజుకు 6 లీటర్లు మంచినీరు తీసుకునే విధానం నుంచి షూటింగ్ చివరి నాటికి కేవలం ఐస్ క్యూబ్స్‌తో దాహం తీర్చుకున్నా. చివరికి తట్టుకోలేక నా స్టాఫ్‌ని కొబ్బరి నీరు తీసుకురమ్మని చెప్పేవాడిని అని విజయ్ దేవరకొండ ఈ సినిమా షూటింగ్ అనుభవాలను గుర్తుచేసుకున్నారు. ఇక మీ పెళ్లి జరిగిన తర్వాత ప్రతి నెలా వన్ మంత్ యానివర్సరీ సెలబ్రెట్ చేసుకుంటారా అని యాంకర్ అడగ్గా.. దీనికి రష్మిక స్పందిస్తూ విజయ్ అలాంటివి సెలబ్రేట్ చేసుకోరు. కానీ కొంతమంది మాత్రం ఇలాంటి ఇష్టపడతారు. ప్రతి పుట్టినరోజూ ముఖ్యమైనదే, మనం రోజు రోజుకు పెద్దవారిగా అయిపోతున్నాం. ఈ భూమ్మీద ఎంతకాలం ఉంటామో తెలియదు, అందువల్ల సెలబ్రేషన్స్ అనేది ముఖ్యం. చిన్నదైనా పెద్దదైనా సెలబ్రేట్ చేసుకోవాలి.. కనీసం కేక్ అయినా కట్ చేసుకోవాలి అని రష్మిక అభిప్రాయపడ్డారు. దీనికి విజయ్ స్పందిస్తూ.. రష్మిక నా జీవితంలోకి సంబరాలను తీసుకొచ్చింది. ఇప్పుడిప్పుడే హాలిడేస్ ఎంజాయ్ చేస్తున్నాం.. కానీ నా దృష్టిలో ప్రతిరోజూ లేచిన దగ్గరి నుంచి యుద్ధం చేయాల్సిందే అన్నారు. పలు భాషలలో మాట్లాడటం, పనిచేయడం గురించి రష్మికను యాంకర్ ప్రశ్నించగా.. చిన్నప్పుడు నేను తమిళ సినిమాలు చూస్తూ పెరిగాను. అందువల్ల తమిళ్ మాట్లాడం కొంచెం తెలుసు.. మేనేజ్ చేయగలను. కానీ తెలుగు పూర్తిగా కొత్త భాష, కొత్త ఇండస్ట్రీ, పెద్ద పెద్ద డైలాగ్స్ ఇస్తున్నారు. నా అసిస్టెంట్ తెలుగోడు.. ఆయనకి ఏమైనా చెప్పాలంటే నేను ఖచ్చితంగా తెలుగు నేర్చుకోవాలి. ఇండస్ట్రీలో అందరితో తెలుగులో మాట్లాడాలి. కొన్ని పదాలు, వాటి మీనింగ్ నేర్చుకుందామని ట్రై చేశా. ఒకరు తెలుగులో మాట్లాడుతున్నారంటే వాళ్లకి రిప్లయ్ అదే భాషలో ఇవ్వాలని రష్మిక పేర్కొన్నారు. తనకి తమిళ్, కన్నడ, కొడవ, తుళు, తెలుగు, హిందీ మాట్లాడుతుందని విజయ్ ప్రశంసించారు.